TIGHT BINDING

UNIVERSAL LIBRARY
OU_204024
UNIVERSAL LIBRARY

వేటూరు గ్రంథమండలి.

రామతీర్థస్వామి జీవితము.

బ్రహ్మజ్ఞానోద్బోధనలు.

Volume I.

మూడవకూర్పు 1000 ప్రతులు.

సంపాదకులు:

ముదిగంటి జగ్గన్నశాస్త్రి.

తణుకు. పశ్చిమగోదావరి.

1933

వెల 0-10-0.

కాకినాడ:

కాకినాడముద్రాక్షరశాలయందు

ముద్రింపబడినది.

రామతీర్థస్వామి జీవితము.

"మృత్యువు నాజీవితమును పడుగున నిరంతరము ముందు వెనుకలకు (పేక) నేయుచున్నను నేను నాశనము నొందజాలను; నే నెన్నడును పుట్టలేదు. కాని యశ్రాంత జలరాశిమీది కెరటములవలె నా భౌతికశరీరము లనంతములు" "శరీరము శిలయమై మట్టి మట్టిలో చేరును. నే ననంతగర్భమున యమరత్వ కేళిని సల్పుదును; అన్ని చెవులును నాచెవులు, అన్నికండ్లును నాకండ్లు, అన్ని చేతులును నాచేతులు, అన్ని మనస్సులును నామనస్సులు నేను మృత్యువును మ్రింగివేసితిని, భిన్నత్వమును పానము చేసితిని"

అని గానము చేసిన పరమహంస రామతీర్థస్వామి పంజాబుదేశమున గుజరనువాలా జిల్లాలో మురోలివాలా యను గ్రామమున 1873 సంవత్సర కార్తిక శుద్ధ పాడ్యమిరోజున భక్తశిఖామణియు, హిందీరామాయణామృతవృష్టిని కురిపించినవాడును నగు తులసీదాసు వంశమున నుదయించెను.

కొద్దిరోజులకే యితనితల్లి దివి కేగుటచే నీతడు తన యన్నయగు గోసైను గురుదాసు పోషవర్గమున పెరిగి పెద్దవాడయ్యెను, పువ్వు పుట్టుటతోడనే వాసన వేయుననునట్లు యీశిశుపుష్పము సుగంధపరిమళముతో వికసింప నారంభిం

చెను. జ్యోతిష్కు లందరును నీయపూర్వశ్రీసంపన్ను డగు బాలుడు తేజస్వంతు డగుననియు, శేముషీమంతు డగుననియు, జాతి నుద్ధరించగల మహాపురుషు డగుననియు జోస్యముల చెప్ప నారంభించిరి. చిన్నతనమునందే యితడు రామాయణ, భాగవత భారత పురాణగాధల నతిశ్రద్ధతో వినుచు, తనలో తాను ప్రశ్నించుకొనుచు, యితరులను ప్రశ్నించుచు, వారికితగు సమాధానములను తానే చెప్పుచు, మన యిప్పటి కూను విద్యార్థులవలె 'భరాటా, రమయానా' యను చదువుకాక, భారతవిజ్ఞానబీజములను దోహదము చేసికొనుచుండెను. కుశాగ్రబుద్ధి, చింతన స్వభావము; ఏకాంత నిమగ్నత యను గుణత్రయముచే నొప్పుచు నితడు విద్యయనిన నల్లేరుపై బండివలె చటచట బోవుచు ప్రతి తరగతిలోను యగ్రేసరుడై మొట్టమొదటివాడుగా పట్టభద్రుడై 20 వ యేట యం. ఏ., పరీక్షయందు గణితశాస్త్రపారంగతుడయ్యెను. ప్రిన్సిపలు బెల్లుదొరగారితని యద్భుత బుద్ధిబలమున కాశ్చర్యమును జెంది కలెక్టరుపరీక్షకు చదువుమని యితనిని ప్రోత్సహించెను. స్వారాజ్య సామ్రాజ్య సింహాసనముల నధిష్ఠించి విశ్వైశ్వర్యపరిపాలనమును చేయవలసిన సార్వభౌముడు కలెక్టరునౌకరీ నంగీకరించునట్లు తటస్థించును! రేయింబవళ్ళు కష్టపడి సంపాదించుకొనిన గణితశాస్త్రజ్ఞానము నితడితరులకు బోధింప నుత్సహించుచుండెడివాడు. రెండువత్సరములు

లాహోరు క్రిష్టియను కాలేజీలో యీశాస్త్రపండితుడుగా నుండి, కొంతకాలము మఱియొక కాలేజీలో నధ్యాపకుడుగా నుండి 1899 వ సంవత్సరమున నితఁ డరణ్యములకు తపస్సుకు పోయి మరుసటి సంవత్సరమున ప్రపంచబంధముల నన్నిటిని త్రెంచుకొని సన్యసించెను. 27 వత్సరముల చిఱుతప్రాయము; నెఱజవ్వనమున సుస్న సతీతిలకము; అఖండమేధాసంపత్తు; సన్యాసము; ఎట్టి విపరీతసంఘటనములు !

ఇతని జీవితమును గురించి మనకు విశేషాంశములంతగా తెలియవు. కాని జీవితమంతయు నితఁ డసిధారావ్రతచర్యను నడపెను. బాల్యమున విద్యనభ్యసించుకాలమునను కూడ నితఁడు తపఃకాలముగనే గడిపెను. తిండి లేక మలమల మాడుచు బళ్ళున తెలవారువరకును కూర్చునియే పెంకి గణిత శాస్త్ర ప్రశ్నకొరకు నోగడిపిన రాత్రు లనేకము లీమహాను హుని జీవితమున గలవు. వివాహమైనదిగాని యెప్పుడయ్యెనో యెంతకాల మాతడు గృహస్థజీవితము ననుభవించెనో కానరాదు. కాని యతని భార్య గుణవతియు, భర్తృపరాయణియునై యతని కెల్లపుడును సహాయ్యల నొసగుచు శిష్యురాలై యతని యాధ్యాత్మికాభివృద్ధి కెంతయు తోడ్పడి భారత గృహిణీధర్మమును నెరవేర్చి, భర్త సన్యసించినతరువాత నతనినే స్మరించుకొనుచు సన్యాసినియై జీవితమును సఫలముచేసికొనెను ఇదియే కదా భారత సతీత్వము !

రామతీర్థస్వామి 27 వ యేట సన్యసించి మరియైదు వత్సరములు మాత్రము భౌతికశరీరమును ధరించి తరువాత యొకనాడు హఠాత్తుగా 1906 వ వత్సరమున గంగానదీ పుణ్యస్రోతస్సులలో నిరంతర జలసమాధి నేర్పరచుకొనెను. ఇట్లు జరుగుటకు కొన్ని నిమిషములకు పూర్వ మత డిట్లు మృత్యుదేవత నాహ్వానించెను.

"ఓ మృత్యుదేవతా ! రమ్ము ! నాశరీరమును తీసికొని పొమ్ము. నాకేమియును జంకు లేదు ! నాకేమియును కొదువ లేదు నేను ధరించుటకు నాకనేక శరీరములు కలవు. ఆదిత్య రజిత తంతులను, సుధాకర కాంతులను నేను ధరించి నివసించగలను. పర్వత ఝరీరూపమును దాల్చి నేను దివ్యగానము చేయు దేవతవలె తిరుగాడగలను. నేను రాజసరితో వీచు వాయువును; సుగంధముతో మత్తెక్కినమలయమారుతమును. ఈ నా యన్నిరూపములును మార్పు నొందుచు దిమ్మరు రూపములు. నే నా పర్వతాగ్రములనుండి వచ్చి మృతినొందినవారిని లేవనెత్తితిని; నిద్రిపోయినవారిని లేపితిని; కొందరి ముఖాంబుజ సౌందర్యమును విశదీకరించితిని; కొద్ది మంది బాష్పపూరితనయనముల ననునయించితిని. గులాబిని గుడ్లగూబను కూడ నేను చూచితిని. వాటితో నానందించితిని. నేను దీనిని స్పృశించితిని; దానిని స్పృశించితిని. నేను నాశిరోవేష్టనమును ధరించి వెళ్ళిపోవుచున్నాను. నే నిచ్చ

టకు పోయెదను; నే నచ్చటకు పోయెదను. నన్నెవరును కనుగొనలేరు. నాతో నే నేమియు నుంచుకొనను."

ఈవిధముగా 33 వత్సరములు నిండకముందే, ముక్కు పచ్చ లారకమునుపే 20 వ శతాబ్దపు భారతభాగ్యరాశియు, యుగపురుషుడును, బ్రహ్మతత్త్వవేత్తయునగు పరమహంస రామతీర్థస్వామియొక్క భౌతికశరీర మకాల కాలధర్మము నొందెను

కాని మహాత్ములు త్రికాలాతీతులు. వారు తమశరీర ములతో జీవించునది కొలదికాలమే యైనను వారికెన్నటికిని చావనునదియే యుండదు ఈ 33 వత్సరములలోను కూడ రామతీర్థస్వామి తన భౌతికశరీరములో నెంతకాలము జీవించె నో చెప్పజాలము. కొంతమంది యమెరికను స్నేహితులు, రామతీర్థస్వామి యీశరీరములో నెప్పుడును జీవించనే జీవిం చడు. అత డెప్పుడును దేవత్వములోనే నివసించును. ఎప్పు డును యుత్కృష్టమైన యాధ్యాత్మికచింతనములనే చేయుచు, వాటిలోనే రాత్రింబవళ్లు నివసించుచు, శరీరమనునది యొక టికలదను భావమునే మరచియుండు స్వామిజీ వంటివారు భౌ తికశరీరములో చాలకాలముండజాలరని జ్యోతిషము చెప్పిరి. అతడు నిజముగా తనశరీరమునే మరచిపోయెను. లేదా మిను కుమినుకుమను కించిచ్ఛరీరజ్ఞానము కలిగి యుండెను. జీసను శరీర మతని దేవత్వజీవితమున కొక రథమువంటిదని రాము

తీర్థస్వామి చెప్పెను. అట్లే యితని శరీరమును తన బ్రహ్మాత్మ జీవితమున కొక సాధనముగా నుపయోగించెను.

ఈ పరమహంసయొక్క భౌతికచ్ఛాయ లిట్లు యాచిర కాలములోనే ముగిసిపోయినను యితని మానసిక, యాధ్యాత్మిక జీవితములు. బ్రహ్మానందరసాస్వాదనోల్లాసములు, విశ్వమానవప్రేమ, చేతనాచేతన వస్తుసముదాయములతోడి ప్రేమసంభాషణలు, అద్వైతబ్రహ్మాత్మైక్యమువలని యభిన్నభావము, యత్యంచిత దేశభక్తి, మహాత్యాగిత, విశ్వైకసంఘస్థాపనదక్షత మొదలగు సద్గుణసంపత్తులు కాలాంతమువరకు నట్లే నిలిచి యుండును. వీని నశ్వరములనిట్లు కాలాంతముతో నైక్యముచేసిన యీ పరమహంసదీక్షము మానవలోక దృష్టిని తన వైపున కెల్లప్పుడును త్రిప్పుకొనక యుండజాలదు.

బాల్యమునుండియు నేకాంతసేవయు, చింతనశక్తియు నితడలవర్చుకొనుచుండెనని సూచింపబడెను. రాత్రిసమయమున నితడనేకరాత్రులు యోగాభ్యాసమున నిమగ్నుడయియుండెను. అనేకరాత్రులు నశ్రుబాష్పములతో నితని ప్రక్కబట్టలన్నియు తడసిపోవుచుండెను. చిన్నతనమున సనాతన ధర్మసభలలో భక్తిని గురించిగాని కృష్ణలీలలను గురించి కాని యుపన్యసించునపుడితని నేత్రములు భక్తిరసావేశమున యశ్రుధారాపూరితములగుచుండెను. ఈస్థితిలో నితడనేకసారులు నల్లనివాడను, పద్మనయనంబుల వాడను, శిఖిపింఛమా

శివాడును, వేణీసుధామృతవృష్టిని వెదజల్లెడువాడును, కాళిం దీఫణిఫణాగ్రతాండవమూర్తియు నగు కృష్ణవిగ్రహమును ప్రత్యక్షముగా దర్శించుచుంటి నని చెప్పుచుండెడివాడు. ఇది తన యాధ్యాత్మికాభివృద్ధిలో మనస్సుయొక్క యేకాగ్రతావస్థ యని యాతడు తరువాత వ్యక్తపరచెను. జనసంకులమైన లాహోరుపట్టణ మందలి గాత్మశ్రేణి కళాసంగమునందు సాగుటచే నతడు సమయమును కొండలయందును హిమవత్పర్వతములకును, తత్ప్రాంతారణ్యములకును బోవుచు నుపనిషద్ధర్మములను, బ్రహ్మవిద్యారహస్యములను పఠించుచు ధారణచేయుచుండెను. ఇట్లు తన స్వాభావికమైన యభిలాషయగు బ్రహ్మపు యోగాభ్యాసములలో తన యాత్మను తెలిసికొనెను; భయమంతయు పోయెను, యానందధామమైన యేకత్వస్థితినిపొందెను; విచారభ్రమలు తొలగిపోయెను. పరమాత్ముడే తానని తనకు తానెవనికి కలుగునో యట్టి వాని కీవిశ్వమంతయు శరీరమువలె సేవచేయుననుసిద్ధాంతమున కాతడు రాగిలెను. ఈమహోజ్జ్వల పట్టణములకంటెను రాజసౌధములకంటెను గౌరీశిఖరములగు హిమవన్నగాగ్రములందును, సాంద్రారణ్యములందును ప్రకృతిరాజ్యము నేలుచుండెడివాడు మనుష్యులు చొరరాని ప్రదేశములందతడు రొంటరిగా నిశీథమందు పిట్టవలె సంచరించెడివాడు. మంచుకొండలు విరిగి మీదపడుచుండ కాలూనుటకు వీలులేనిపర్వతశిఖరముల కతడవలీలగా నెగబ్రాకి కైలాసము, మానస

సరోవరము, బ్రహ్మకపాలము మొదలగు ప్రకృతివీధులను తన వశము చేసికొనెను. ఒకచోట నితని కైదుపెద్దపులులుత్రోవ కడ్డము వచ్చెను. వారొకరినొకరు తేటిపాఱచూచుకొనిరి; పెద్దపులులు పలాయనమయ్యెను.

ఇక మానవలోకమున నితనిరాజ్య మవిచ్ఛిన్నముగా సాగెనని వేరుగ చెప్పనక్కరలేదు. ఇకముందును సాగ నున్నది; విద్యుల్లతలవంటి యీతనిమందహాసము లితరులకు మిరుమిట్లు గొలుపుచు వారిలో నుత్సాహశక్తిని ప్రజ్వలింప జేసెడివి. ఇతడెప్పుడును బ్రహ్మానంద భరితుడై పృథ్వీపతుల రాజ్యవైభవముల నధఃకరించుచుండుటచే రామపాదుషాయని పిలువబడెడివాడు. “ నేను రామపాదుషాను మీహృదయములే నాసింహాసనములు. నేను వేదములను బోధించినపుడు ను కురుక్షేత్రములో విద్యగఱపునపుడును, మెక్కా, జెరూసెలములలో నుద్ఘోషించినపుడు నన్ను మీరు సరిగా గ్రహించజాలకపోయిరి. నేను తిరిగ నాకంఠము నెత్తి పాడుచున్నాను. నీవు బ్రహ్మపదార్థమవు; నీకు కాన్పించు విశ్వమంతయు నీవు; దీని కెవ్వరును, యేశక్తియు నెట్టి యాటంకమును కలిగించజాలదు. రాజులుకాని, దేవతలుకాని, దయ్యములుకాని దీనిముందర నిలువజాలవు. సత్యపథ మమోఘము. భ్రమ జెందకుము; నాతలయే నీతలకావలెనన్న దీనినొక్కసారి త్రుంచి చూడుము; ఒకతలకు వేయితలలు బయలుదేరును.” అని రామతీర్థస్వామి యొకసారి చాటెను.

ఇతడు వేదాంతులలో వేదాంతి; పండితులలో పండితుడు. కవులలో కవిసార్వభౌముడు. ఇతడు పరమపదించువరకును విసుగులేకుండ రేయింబవలు లనేకశాస్త్రములను గ్రంథములను చదువుచు ప్రాచ్యపాశ్చాత్యవేదాంతములను సంపూర్ణముగా మథించెను; శంకర, కపిల, కణాద, గౌతమ, పతంజలి, జైమిని, వ్యాస, క్రిష్ణ, కేంటు, హీజెలు, గెదీ, ఫిష్టి, స్పినోజా, కోమ్టి, స్పెన్సరు, డార్విను, హెకెల్, టిండాలు, హక్స్లి, స్టార్, జోర్డను, జేమ్సుల వేదాంతగ్రంథముల నవగతము చేసికొనెను; పర్షియను, యింగ్లీషు, హిందీ, ఉరుదు, సంస్కృతభాష లితనికి కరతలామలకములు; ఇత డమెరికాదేశములో సంచారము చేసిన రెండు సంవత్సరములలోను వందలకొలది యుపన్యాసము లిచ్చుటకుతోడు యమెరికా సాహిత్యమునంతను పూర్తిచేసెనని చెప్పినపు డితని యసమానప్రజ్ఞ పాఠకులకే విశదము కాగలదు. ఈకవి ప్రకృతితో లీనమై ప్రకృతిసౌందర్యముల ననుభవించి గానము చేసెను. ఇతనికి సెలయేళ్ళు స్నేహితులు. పర్వతసానువులు పట్టుపాన్పులు. వృక్షచ్ఛాయలక్రింద నీతడు ప్రకృతి రహస్యములను పక్షుల కుహుకుహూరవములద్వారా వినుచుండెను. ప్రకృతిగాన మీతనికి వినబడుచుండెడిది. సముద్రకెరటముల నృత్యములలోను, యరణ్యముల ఝుంఝూమారుతములలోను, నిశ్శబ్దసీమలశాంతిలోను, పర్వతరాజములందును, నితడు సౌభా

గ్యమును కనుగొనుచుండెను. ప్రకృతియొక్క యాత్మతో లీనమగుటయే నిజమైన వర్తనమని యితని యభిప్రాయము. ఈస్థితిలో మానవునొక్కనిని యొంటరిగా విడిచిపెట్టుచు; మానవుని యాధ్యాత్మికాభివృద్ధియు నీతియు నిట్టిహానియుం దకుం తితముగా దోహదము చేయుబడును. ఇక్కడనే మానవుడు తయారగును గాని పాఠశాలఫ్యాక్టరీలలోను, పాండిత్యము లోను కాజాలడు! ఇచ్చటనుండి తననిజాత్మను తెలిసికొను నేని మానవు డచంచలమై యభేద్యమైన పర్వతము నధిష్ఠించినవాడగును. "నాకంటె యన్యమైన పర్వతమేదియు నాకప కారమును చేయజాలదు. ఆత్మజ్ఞానమే మతము. ఆత్మజ్ఞానమే యీవిశ్వమునంతను త్రిప్పుమహాశక్తి. ఆత్మజ్ఞానమే చేతనాచేతనములకు ప్రాణాధారము. అతిసామాన్య మానవునికూడ దివ్యతేజస్కునిజేసి మానవసాధ్యమగు యనూనజయసంపదలను చేకూర్చగలుగున దీశక్తియే. అనుభవబ్రహ్మవిద్యాలయమున పూజలొనర్చునాడే నిర్మలాంతఃకరణములను, ప్రసన్న వదనములను, సంతుష్టాంతరంగములను కలిగియుందురు. నా బ్రహ్మవిద్య యొక కేవల మెట్టసిద్ధాంతముగాని ధర్మపన్నము గాని కాదు; జీవితపాలసముద్రమును మథనముచేసి మహాజ్ఞానములు సంపాదించిన యవినాశియగు యనుభవఫలమైన నవనీత మీబ్రహ్మవిద్య; అమరత్వప్రసాదిని యీబ్రహ్మవిద్య!" అని యితడు చెప్పెను. ఈయోగిపుంగవుడు తనదివ్యజ్యోతిని

ప్రపంచమంతటకును గొంపోనెంచి యింగ్లండు, అమెరికా, జపాను, ఈజిప్టు మొదలగు దేశములలో భారతవిజ్ఞాన శంఖమును పూరించి పాశ్చాత్యదేశములను మైకమునుండి మేల్కొలిపెను. గంగానదీప్రవాహమువలె నితని జ్ఞానప్రవాహము స్పృశించిన దేశములన్నియు పవిత్రములగుచుండెను. ఇతడమెరికా వీధులలో తిరుగుచుండ నీ 'హిమాలయయోగి' యెవరా యని యడుగనివా రెవరును లేరు. ఇత డమెరికా దేశములో దిగవలెనని జపానులో యోడనెక్కెను. ఓడ రేవుకు జేరెను. ఎవరికివా రతితొందరతో గందరగోళపడుచు తమ సామానులను దింపుకొనుచుండ రామతీర్థ నిశ్చలముగా యూరక యానందించుచుండెను. ఒక యమెరికను దేశస్థుడీసంగతినిచూచి యాశ్చర్యపడి యితని నిట్లు ప్రశ్నచేసెను. నీసామానెక్కడ ?

రాముడు తానెంతసామానుమోసికొని పోగలడో యంతసామానును మాత్రమే యుంచుకొనును.

నీవద్ద నేమైన సొమ్ముకలదా ?

లేదు. రాము డెప్పుడును ధనము నుంచుకొనడు.

నీ విక్కడనే దిగనెంచుచుంటివా ?

అవును.

నీకు సహాయమును చేయుటకు కొంతమంది స్నేహితులుండవలెను.

అవును, నాకొక డున్నాడు.

ఎవరు ?

రాము డతని భుజమును తన చేతితో స్పృశించి 'నీవే' యనెను. ఈ 'నీవు' ఆయమెరికనుని నూదంటురాయివలె పట్టు కొని యత డానిముసమునుండియు రామతీర్థస్వామికి నమస్కారములను చేయుచు యమెరికాలో నున్నంతకాలమును యతనిని వీడజాలకపోయెను. ఆయమెరిక నొకసారి యిట్లు చెప్పెను. "ఇతడు హిమాలయములనుండి వచ్చిన యొక జ్ఞాన జ్యోతి. ఇతనిని నిప్పు దహించజాలదు; ఖడ్గము ఖండించజా లదు; ఇతని నేత్రము లెప్పుడును యానందాశ్రువులచే దీపించు చుండును; ఇతని సందర్శనమే నూతనజీవితము నొసంగగలదు" మరియొకడు ప్రశ్నించగా రామతీర్థస్వామి యిట్లు జవాబు చెప్పెను. "నేను నాలోపలనున్న పురుషునితో నానందించు చుందును. నే నాకలిగొనినపు డాహారమును, దప్పిగొనినపుడు దాహమును నా కెవరో యిచ్చుచున్నట్లు నేను కనుగొంటిని. నా కింతకన్న వేరేదియు నవసరము లేదు. నా కెప్పుడును యెట్టికష్టమును కలుగ లేదు" రామతీర్థస్వామి ఒక్క యమె రికాదేశములో చేసిన యద్భుతములను తెలిసికొనుట కమెరి కాదేశమును చూచినవానికే శక్యమగును అత డమెరికాలో యెవరిని నరకుగొనక యడవినుండి తనకట్టెలను తానే తెచ్చి కొనుచు నిరాడంబరజీవితమును గడిపెను. రాకుమారులును,

ప్రభువులును, సార్వభౌములును యితనిని చూచుట కితని కుటీరమునకే పోయెడివారు. అమెరికాలో యితడు రోజు కొకటిరెండు యుపన్యాసముల నిచ్చుచు వారిని బ్రహ్మానందమున నోలలాడించి భారతదేశ నిజతత్త్వమును వారల కెరుకపరచెను. సేన్ఫ్రాన్సిస్కోలో నొకనా డితడు మహావేగముగా బోవుచుండగా 'భూమి నీదైనట్లు దానిమీదనుంచి నిర్లక్ష్యముగా నడచిపోవుచున్నాడకేమి,' అని యొక రడిగిరి. 'అవును భూమి నాదేను' అనియతడు బదులు చెప్పెను. ఇత డమెరికాలో నున్నపు డమెరికనుదేశస్థుడనియు, జపానులో నున్నపుడు జపానీయుడనియు, ఈజిప్టు, యింగ్లండులలో నున్నపు డాదేశ వాసియనియు వారుగర్వపడుచుండెడివారు. ఈదేశములలోని పత్రికలన్నియు తెల్లవారుసరికి రామతీర్థస్వామి పేరుతో నిండిపోయెడివి. మసీదులలోను క్రిస్టియను దేవాలయములలోను నత డనేక యుపన్యాసములనిచ్చెను. అతడు తన దిగ్విజయయాత్రను ముగించి భారతదేశమునకు వచ్చునపుడు త్రోవలో స్టీమరుమీదనుంచి తననుగురించి చేసిన స్తోత్రపాఠముల కట్టను సముద్రములో పారవేసెను. అతడు భారతదేశమున దిగుటతోడనే మధురలోని స్నేహితు లందరును యతనినొక నూతనసంఘమును నూతనమతమును స్థాపించుమనికోరిరి. అతడు దాని కెంతమాత్రమును యొప్పుకొనక భారతదేశములో పనిచేయుచున్న సంఘములన్నియు

నాసంఘములే. నేను వాటిద్వారానే పనిచేసెదనని చెప్పి సంతోషమును పట్టజాలక, కన్నులమూసికొని యానందబాష్పములు జలజలరాలుచుండ విశ్వమునంతను ప్రేమాలింగన మొనర్చువానివలె బాహులతలను రెంటిని జాపి "నా యిష్ట దేవతయగు భారతభూమిలో జనించి యామె యన్నమును తినుటచే యామె నీటిని త్రాగుటచే యామె గాలినిపీల్చుటచే పెరిగిన శరీరములు, అవయవములు, కండరములు, నరములు, రక్తనాళములు, మనోబుద్ధ్యాదులు కలిగిన క్రైస్తవ, హిందూ, పార్సీ, ఆర్యసమాజ, సిక్కు, మహమ్మదీయులందరును నాసోదరులు; కాదు ! నాఆత్మయే ! నేను వారివాడనే యని చెప్పుదు ! నే నందరను యాలింగనమొనర్చెదను. నే నెవరిని మినహాయించజాలను. నేను ప్రేమను. ప్రేమ జ్యోతివలె సర్వమును ప్రకాశింపజేయును. సర్వమును జ్యోతిర్మయము చేయును. నిశ్చయముగా నేను ప్రేమప్రవాహమును తప్ప మరొకటికాదు. నే నందరను సమముగా ప్రేమించుచున్నాను."

ఈమహాపురుషుని వేదాంత మద్భుతమైన యనుభవ వేదాంతమని యతనియొక్క ప్రతిపలుకును, చేష్టయు చెప్పకనే చెప్పుచున్నవి. ఆతడు తన వేదాంతతత్త్వమును 'టూకీ'గా యిట్లు చెప్పెను.

చలచల ముందుకుపోవు పరిశ్రమ ప్రవాహముగాని పుచ్చి పురుగులోడు పందులగుంట సోమరితనముగాదు. క్రీడవలె కర్మకలాపము ననుభవించుటగాని, గాడిదమోతవలె వెట్టిమూట నీడ్చుట గాదు; సంతుష్టమనస్సుగాని సంశయకీటకాస్పదము గాదు; నిర్మాణదక్షతగాని నాశనదేవతగాదు; సౌభాగ్యసంస్కారముగాని ఛాందసాచారము గాదు; యథార్థభావావేశముగాని నేతిబీరకాయ కబుర్లు కాదు; వాస్తవములనెడు కవిత్వముగాని పుక్కిడిపురాణముగాదు; కార్యములనెడు తర్కముగాని పురాతన గ్రంథప్రమాణముగాదు; ఆత్మజ్ఞానానుభవముగాని శ్లోకములను కంఠస్థము చేయుటగాదు--ఇది యే యనుభవవేదాంతమని యతడు చెప్పెను. విద్యుల్లతలవలె మహాత్ములప్పుడప్పు డవసరమునుబట్టి యుద్భవించి విజ్ఞానబీజములను వెదచల్లి యంతర్థానమగుచుందురు. వాటిని కాపాడుకొని, పెంచి, తగుదోహదముచేసి ఫలములు ననుభవించవలసిన బాధ్యత మనది గాని వారిది గానేరదు. భారతవిజ్ఞానాకాశమున వెలుగొందు నక్షత్రరాశిలో రామతీర్థస్వామి 20 వ శతాబ్దమునకు చెందిన యసామాన్యనక్షత్రము. ఈ తేజస్సును పూర్తిగా తెలిసికొని దాని నితరులకు బోధింపనెంచుట సముద్రమును తెప్పతో దాటుటకు యత్నించుటవంటిది. ఈ కాంతి ననుగమించువారు ధన్యాత్ములు!

కావలెను ! కావలెను !!

సంస్కర్తలు,

ఇతరులను సంస్కరించు మోహులు కారు,
ఆత్మసంస్కారాన్వేషణ తత్పరులు !
విశ్వవిద్యాలయబిరుదములను
గెలుపొందినవారు కారు.
అహంకార మమకారవిజేతలు !
వయస్సు : బ్రహ్మానందయౌవనము
జీతము : బ్రహ్మత్వము
త్వరగా దరఖాస్తులనంపుడు
భైక్షుకప్రార్థనాప్రపత్తితో కాదు.
అధికారవినిశ్చయముతో
విశ్వైకనియంతకు.
మీ నిజాత్మకు.

ఓం ! ఓం ! ఓం ! ఓం !

భారతదేశ సమస్య.

విద్యార్థులకు రాముని సందేశము.

ఐకమత్యము! ఐకమత్యము! ప్రతివారును యైకమత్యమునే కోరుచున్నారు. దేశములోనున్న వివిధశక్తులన్నియు నొకటితోనొకటి తలపడుచున్నవి. ఫలితము శూన్యమగుచున్నది. లక్షోపలక్షలైన ‘బుర్రలు’ చేతులు దేశము నెక్కడకు గొంపోనున్నవో యెవరికెరుక! వేలకొలది జాతులు, మతములు తమ కిష్టమైనమార్గముననే యీ జాతీయనావను నడుప నుంకించుచున్నవి. సరియైన-నడక కనుగుట లేదు! మీమీ తెడ్లను యథాస్థానముననే యుంచుకొనుడు. మీస్థానముల నలంకరింపుడు; చిందరవందర నొందకుడు; ఏకముఖముగా మాత్రము తెడ్లను వేసి నావను నడిపించుడు. సామరస్యమే, భిన్నత్వములో యేకత్వమే యభివృద్ధిని చేకూర్చగలవు. ఇట్లు మీమీస్థానములలో కూర్చొని పాడుకొనుచు ముందుకుపొండు! మీ జాతీయధర్మము దీనినే శాసించుచున్నది. శరీరమంతయు స్వస్థముగానున్నపుడే శరీరావయవములును స్వస్థతనొందును. ఇట్టిధర్మసన్నముల నెన్నియేని చెప్పవచ్చును. కాని మన భారతదేశములో చిరకాలమునుండి సామరస్యము,

వైకమత్యము యేల శూన్యమైపోయెను. దీనికి రెండు ప్రధానకారణము లున్నవి.

(1) అనుభవజ్ఞానశూన్యత.

(2) ప్రజాభివృద్ధి.

(1) అనుభవజ్ఞానశూన్యత:—

ఆల్బెరూని యనునతడు గొప్ప మహమ్మదీయ పండితుడు. వేదాంతి. అతడు సంస్కృతమును మనవేదములను పఠించెను. మహమ్మదీయుల పరిపాలనకు పూర్వమే యతడు మనదేశమంతటను సంచారముచేసి చాలవిషయములను గ్రంథస్థముచేసెను. హిందూ వేదాంతకవిత్వఖగోళశాస్త్రిములపట్ల యతని కత్యధికగౌరవము కలదు. అతడు కలుసుకొనిన కొంతమంది పండితుల పాండిత్యము నెంతయు మెచ్చుకొనెను. కాని ప్రజాసామాన్యముయొక్కయు స్త్రీలయొక్కయు స్థితి మాత్రము చాలదుర్భరముగానుండెను. వారు శారీరకముగాను మానసికముగాను, నైతికముగాను, యాధ్యాత్మికముగాను కూడ యధఃపతితులై దిక్కులేనివారై సర్వవిధముల నధోగతికి తేబడిరి. సాంఘిక, రాజకీయ మతసంబంధమైన విద్వేషములతో దేశమంతయు నిర్వీర్యమై, వికలమనోబుద్ధులు కలవారై ప్రజలు మహమ్మదుగజినీ దండయాత్రలముందర శిక్షణలేని 'భేడిమూక'వలె వికావికలై ధూళిధూసరమువలె నెగిరిపోజొచ్చిరని యతడు వర్ణించెను. తరువాత బేబరుకూడ (1526).

ప్రజలు కళాకౌశలము లేనివారనియు, హస్తనైపుణ్యము లేని వారనియు, పారిశ్రామికజ్ఞానము లేనివారనియు శిల్పము, ఆరామములు, కాలువలు చివరకు తుపాకిమందునుకూడ నెరుగనివారనియు, వారిలో కలయిక లేదనియు నిరసించెను. మనుష్యులలోనుండు దృష్టిలోపములకై యిందులో మనము కొంత కొట్టివేసినను యీస్థితి కడు శోచనీయము! మన యనుభవ జ్ఞానశూన్యతయే భారతదేశ యధఃపతనమునకు ముఖ్యకారణము.

శారీరకష్టమును నిరసించుట, యసహజమైన శాఖోప శాఖలుగ జాతి, కులభేదములను పెంచుకొనుట, విదేశయాత్రను నిషేధించుట, శిశువివాహము, స్త్రీలను బలవంతముగా నజ్ఞానాంధకారమున బడద్రోయుట- వీటన్నిటికిని యనుభవ జ్ఞానశూన్యతయే కారణము. ఈసాంఘిక దౌర్భాగ్యము, ఈసాంఘికమాంద్యము పోవుటెట్లు? దీనినెదుర్కొనుట విష సర్పముతో చెరలాటమువంటిది. ఆచారములను త్రోసిరాజనుట యతికష్టము. దానితోసంఘమంతయు మీాద పడుదురు. సంఘమును వీరు దూషించుట వీరిని సంఘము దూషించుట తప్పనిసరియగును. దీనిద్వారా మరల ద్వేషములు, కలహములు, దురభిప్రాయములు చెలరేగును. అట్లని మనమోక్షమునే చూచుకొనుచు మన మూరకయుండవలసినదేనా? అది మాత్ర మెట్లుసాధ్యమగును? అపవిత్రమైనసంఘములో నీవో

క్కడవుమాత్రము పవిత్రుడవు కాగలవా? మునిగిపోవుచున్న సంఘము నిన్ను తేలనిచ్చునా? నీవును దానితో మునగవలయును. లేదా తేలవలయును. శరీరమునుండి విడిపోయిన చేతికి బలమేమి చేకూరును?

కాని భారతదేశమున నిట్టివేదాంతశూన్యమైన భావమే చిరకాలమునుండి ప్రబలుచు సంఘమంతకంతకు క్షీణించిపోవుచున్నది. యౌవనవిద్యార్థులారా! మీరింకను పైకిరానున్నారు. భారతభావిస్థితియంతయు మీచేతులలోనే యున్నది; దానికి మీరే బాధ్యులు. పిరికిపందలు కేవల బహుసంఖ్యాకుల మాహాత్మ్యములచే పరిపాలింపబడుదురు. నిజమైన చేతనాత్మచే నొక్కవ్యక్తి తానే ప్రజాభ్యుదయములను వారిభావములను పరిపాలనచేయుచుండును. నీకు విశ్వవిద్యాలయములు బి. యే. ఎమ్. యే. పట్టముల నీయవచ్చును. కాని నీవు పిరికిపందవు కానున్నావో లేక ధీరుడవు కానున్నావో నీవే నిశ్చయించుకొనవలెను. బానిసాధముడవు కానున్నావో లేక జీవితసింహాసనము నధిష్ఠించు రాకుమారుడవు కానున్నావో యది నీయధీనమునందే యున్నది. ధీరత్వముతో గూడిన పవిత్రజీవితమే చరిత్రకు వన్నెదెచ్చును. దేనిమీద ప్రయోగింతుమో దానికి చలనము నిచ్చునదే శక్తియని న్యూటను చెప్పియున్నాడు. చిరకాలమునుండి మనదేశమున దురాచారపిశాచముపై నాధారపడి యనేకద్వేషవిద్వేషము

లు చెలరేగి దానిని పాడుచేయుచున్నవి; చలనము లేకుండ చేయుచున్నవి. శీల, సంస్కారములనుసంపాదించినయోయువా వనులారా! మీరే యిట్టియనవసరములైన దుష్టశక్తుల నూడ బెరికి దేశములో జీవశక్తి నుద్దీపింపజేయవలెను; ఈపురాణ మాంద్య పిచాచమును (inertia) దగ్ధముచేసి దేశము నెట్లు త్రిప్పవలెనో యట్లు త్రిప్పి నూతనచలమును గలుగజేయుడు! భూతకాలమును వర్తమానముతో నన్వయింపజేయుడు. పవిత్రమైన మీ వర్తమానమును భావిసంతతి కందజేయుడు. మనమెన్నడును మన ప్రాచీనసంప్రదాయములను కోల్పోజాలము. అట్లు కోల్పోయినజాతి బాహ్యమునుండి నాశనము నొందును.

అప్రాచీన మెక్కడైనను దేశానర్థమే. అట్టిదేశము లోపలనుండి కుళ్ళనారంభించును. నీసత్యజీవితమువలన సంఘములో కలహములు తటస్థించునా! అట్లు నీవు తలచెదవా? నీవొక్కడవైనను చెక్కుచెదరక ధైర్యముగా నీస్థానమున యుండుము. ఇదియే పౌరుషము. ఎప్పటికైనను ప్రవాహము నీవైపునకే వచ్చును. వారు భూతకాలమునుజూచి మురియుదురుగాక! సత్యపథమును వీడకుండువేని భవిష్యత్తంతయు నీదే యగును! పవిత్రతను, ధర్మమును పెంపొందించని యైకమత్యము జాతిని రక్షించగలదా? ప్రజల నంధకారములో నుంచుటవలన నైకమత్యము చేకూరునా? మాత్సర్యములకు,

ప్రమాదములకు గురియగు పరమదాస్యమా జాతీయసామరస్యము నొసంగునది? నావికులందరును కలసి నావనొకేవైపుకు సత్యమువైపుకు కాదు-దానికి వ్యతిరేకముగా నడుపుచున్నారనుకొనుడు. అది యాదరణీయమేనా ? అట్టిజాతీయనావ వెంటనే యధోగతిపాలుకాక తప్పదు. సత్య, పవిత్రతలలోనే యైకమత్యము సాధ్యమగును. జాతియైక్యముకుగోరు మహాశయులారా! మొదట జాతిలోనున్న యనేక యమానుషదౌష్ట్యమును పారద్రోలుడు! సత్యముకొరకు, యభివృద్ధికొరకు, మానవకళ్యాణముకొరకు వీటికొరకు చేయు యత్నములలో నొకప్పుడు ప్రజలును, యొకప్పుడు పనిచేయు ప్రచారకులును బాధల ననుభవింపవలసినయెడల నదంతయు దేశ మాధ్యాత్మికముగా జీవించియున్నట్లు రుజువుచేయుటే యగును.

ఆదర్శమైన నడవడికలో బాధ ననుభవించుటే యుండదు. ఆబాధలో సంతోషముండును; ఆకష్టములో సౌఖ్యముండును! అదంతయు ప్రేమజ్యోతుల నంతటను వెదచల్లు శాంతియేయగును. అయినను జ్యోతిస్సందర్శనమే మహాబాధగా చూడబడు సంఘములో బాధలేనిశాంతి, ప్రబోధమును కలుగజేయనిజ్యోతి ఈరెండును కలసి యెట్లుండగలవు? అనేక కష్టపరంపరలుండినను యుండునుగాక! జాతీయోద్ధరణ కవియు నవసరమే. చిన్నయూహలున్న గొప్పమనుష్యులుకారు

దేశమున కాధారము; గొప్పయూహాలున్న చిన్నమనుష్యులే దానికి పట్టుకొమ్మలు; ఆయువుపట్టులు. శాంతి? ఎట్టిశాంతి ? పశునిద్రలో శాంతికలదు. శ్మశానములో శాంతికలదు. మన కట్టిప్రేతశాంతి యవసరములేదు! మనకు సచేతనమైన శాంతియేకావలెను. ప్రజ లంధకారములోబడి మ్రగ్గుచుండ నీ జ్యోతిని భద్రముగా రక్షించుకొనుటకన్న నీకదిలేకపోవుటే వెయ్యిరెట్లు మంచిది. తనచేతగల జ్ఞానసహాయము నవసరమైన వారికొసంగనివాడు తనధర్మమును విడనాడిన మహాపరాధి; పాపి.

(2) ప్రజాభివృద్ధి:—ప్రజాభివృద్ధిని మనము పెంచు తోటలలోని చెట్లయభివృద్ధితో పోల్చవచ్చును. ఇచ్చట తోటమాలి పనికిరానిచెత్తనంతను తీసివేయును, చెట్లు దట్టముగుచో వాటిని స్థలాంతరమున పాతిపెట్టుచు, గుబురువగైరాలను కత్తిరించుచుండును. దీనివలన చెట్లలో వైరుధ్యమేమియులేక సక్రమమైన యభివృద్ధి కలుగుచుండును. అడవులలోని చెట్ల యభివృద్ధియిట్లుండదు. అచటెప్పుడును వాటిలో విరోధభావ మేర్పడి బలవంతమై చెట్లు పెరుగుచు యడవియెంతయు కీకారణ్యమై చెట్లతో క్రిక్కిరిసియుండును. చిట్టచివర కేదవానలమో యడవినంతను తగులబెట్టుచుండును. తోటలలో నిట్టిది సంభవించదు. కాని తోటమాలి ప్రమత్తుడై తనపనిని నిర్లక్ష్యముచేయుచో సర్వమును తారు

మారగును. అడవిచెట్లగతియే వీటికిని సంభవించును. ప్రజాభివృద్ధికూడ ఈతోటలలోని చెట్లవంటిదే. ఒకసంఘములో ప్రజాభివృద్ధి మితిమీరి పెరిగిపోవుచుండగా కావలసినసంఖ్యకు మీరిన దానికేదో స్థలాంతరము కల్పింపబడకపోయినచో పోరు తప్పదు

శాంతియంతయు నశించును. మానవాభివృద్ధి క్రమము నశించి యడవిచెట్ల సాదృశ్యమువచ్చుటచే నైతికశాసనముల న్నియు నశించి భగవద్విధులు భగ్నమగును. ఇట్టిసమయము లందే జాతు లధఃపతితములై నీతిబాహ్యములగును. యవన రోమకాది యితరపట్టణముల యధోగతి కీయమితప్రజాభివృద్ధియే యాంతరంగిక కారణము. భారతదేశమునకుగూడ నిట్టి విషమగతిపట్టి చాలకాలమైనను మన మింకను యూరక మూలరోగమును నిర్లక్ష్యము చేయుచున్నారము. ప్రపంచములో నేదేశమును ఇంతదరిద్రముతో నిండియుండి యింత ప్రజాబాహుళ్యమును కలిగియుండలేదు. సామాన్య భారత కుటుంబములను చూడుడు! సంవత్సరాదాయ మతిస్వల్పము. ప్రతియేట కుటుంబము వృద్ధియగుచుండును. పైగ డొక్క మాడుచుండగ ప్రతియేట శుభాశుభ, శ్రాద్ధాదికములు మొదలగు యర్థరహిత తంతులకు తలకుమించిన ఖర్చు. ఈ స్థితియే ప్రస్తుత భారతదేశస్థితి. ఒకటి రెండు పశువులకే సరిపోవు తిండియున్న పశువులదొడ్డిలో లెక్కలేకుండ పశువుల

నుంచిన యడవి కొట్టుకొని చచ్చును. ఇట్టి యుద్ధకారణమును విడిచిపెట్టి శాంతి శాంతి యనుబోధలు చేయుట నిష్ప్రయోజనము. నా దేశస్థులు స్వభావసిద్ధముగా శాంతిపరులు. సౌమ్యులు. ఏమిలాభము! కడుపు కాలిపోవుచుండ ఈర్ష్యలు స్వార్థములు యెట్లు నశించ గలవు? ఈ ప్రజాభివృద్ధి సమస్యను త్వరలో పరిష్కరించనియెడల జాతియైక్యతను పరస్పరయన్యోన్యతను గురించి చేయుబోధనలన్నియు బూటకములగును. దీనిని మనము పరిష్కరించుటో లేక చచ్చుటో తేలవలెను. దేశమంతటను యింతదరిద్రప్రజ పెరుగుచుండ దయాప్రేమరసము లభివృద్ధి కావలెననుట యాశ కెదురీదుటవంటిది. ఒకవస్తువు యొక్క ప్రతిప్రత్యేక యణువు నొకదానికొకటి తగినంత దూరములోనుండి తముచుట్టు తాము తిరుగుట కవరోధము లేక యున్నపుడే వస్తువున కాకలరూపు (ఆంతరంగిక స్వాస్థ్యము) చేకూరుననని పదార్థ విజ్ఞాన శాస్త్రవేత్తలు చెప్పుదురు. భారతదేశములోని ప్రజలిట్టి స్థితిలో నున్నారా? ఇతరులతో సంఘర్షణ యక్కర లేకుండ నాడు తమసమాజ స్వేచ్ఛను కలిగియున్నారా? ఒకడు తిండితినుచో పదిమందిపస్తుండవలసిన దేశస్వాస్థ్యమును వెంటనేచేకూర్చుటత్యవసరముకాదా? లేనిచో యడవిలోని చెట్లగతియే మనకును సంభవించుట తప్పదు. దానినే వసిష్ఠమహర్షి భూభారము మితిమీరినపుడు కఱవు, యుద్ధము, భూకంపము, దేశసంకటములు మొదలగు విధ్వంసక

సన్నాహములను ప్రకృతియే సృష్టించుకొనునని చెప్పియు న్నాడు. ఇవి లేకుండ నీయనర్థము లెట్లునశించగలవు. వీటికే మైన మార్గములు కలవా? అనేకములున్నవి.

(1) విదేశయాత్రి కూడదను పిశాచము నూడబెరు కుము. అది స్వర్గమున కడ్డువచ్చునని తలంచుట యంధకార ము. ఎంతమంది యీదేశమున నివసించుట కిష్టపడరో యం తమందియు హాయిగ విదేశములకు బోవచ్చును. పొండు! బయలుదేరి దేశాంతరములకు వెళ్లుడు. ఇక్కడే కూపస్థమం డూకములవలె కూర్చొనినచో లాభ మేమున్నది? అయ్యో! సౌందర్యరాశియైన భారతభూమి కలకత్తా చీకటికొట్టువలె తయారగుచుండుటను మీరు చూచుట లేదా?

(2) ఆర్యులీదేశము నాక్రమించినపుడు వారి కె క్కుడు సంతానముండుట యాశీర్వాదముగ నుండెడిది. ఇప్పు డారోజులు పోయినవి. ఆస్థితి తారుమారైనది. జనసంఖ్య మితిలేక పెరుగుచుండుటయే దేశానర్థక మగుచున్నది. సం తానాభివృద్ధి లేనిచో చనిపోయిన తరువాత స్వర్గము చేకూ రదను పిచ్చివాడున్నచో కొంచెము కళ్లుతెరచి చూడుమ నుడు! ఆతడు చనిపోకమునుపే యిక్కడే తనయిల్లు తిండి లేనిపిల్లలు మలమలమాడుచుండ మహానరకముగా తయార గుచుండుటను చూడుమనుడు! భగవద్గీత రెండవ యధ్యా యము 42-45 శ్లొ॥ లలో యర్జునునికి కలిగిన యీసంకటము

నుద్దేశించియే శ్రీకృష్ణుడు నిరసించి యున్నాడు. ఆశ్లోకములను చదివి వాటి స్వతంత్రితత్వమును గ్రహింపుడు! మనలనుబాధించుచున్న యీక్రింది దురాచార పిశాచమును నాశనము కావించవలసియున్నది! వివాహమాడుట, సంతానవృద్ధిని గావించుట యజ్ఞానాంధకారమున మునిగి నివసించుట; దాస్యములో చనిపోవుట! మనయజ్ఞానమునకు మనము మహమ్మదీయ పాలకులను, బ్రిటిషు ప్రభుత్వమును హిందూదేశములోని మతములను ప్రస్తుత విద్యావిధానమును కారణములని నిరసించవచ్చును. ఇది కొంతవరకు సత్యమైనను యీవద్భారత ప్రజాభివృద్ధికి కారణమగు, ప్రపంచములో నన్నిటికంటెను యతిపవిత్రమగు వివాహసంబంధములలోని యపవిత్రతయే మనలను కొట్టినది. పవిత్రతమమైన, యతిముఖ్యమైన యీసంస్థ నెంతయశాస్త్రీయముగా నెంత నిర్లక్ష్యముగా నెంతలజ్జాకరముగ చూచుచున్నారు! జాతకములు చూపించుట, జ్యోతిషములు చెప్పించుట, శుభముహూర్తములను చూచుకొనుట, పవిత్రమైన వేదమంత్రముల నుచ్చరింపచేయుట ఇట్లెన్ని యున్ననేమి! మనవివాహములకాలములో నశుభప్రదముగా నపవిత్రముగా జరుపబడుచున్నవి. ఆహా! పచ్చికాయదెబ్బ పడవేయ ఫలమగునె! ముక్కుపచ్చలారని దంపతులకు వివాహములను చేయుచుండ గ్రహములుమాత్రము తమ శుభస్థానముల నలంకరించుట

కెట్లు సాహసించును. ఈయమానుష దృశ్యమును- పశువులు కూడ నొల్లని యీదృశ్యమునుచూచి గ్రహతారకములు వడ వడవణకి తమపదవులను వీడక నుండగలవా! తమ్ము పోషించుకొనజాలని శిశుదంపతుల దౌర్భాగ్యవివాహములను పవిత్రము చేయుటకు మారుగ వేదమంత్రములు నాటితో తమ పటుత్వసంపదను గోల్పోవును! కోల్పోయినవి! పుష్పాదరి ద్రులనుకలిపి యశస్కులైన, విప్రయోజకులైన, తిండికొరకు పరాశ్రయము నాశించుసంతానముల ననంతముగా వృద్ధి చేయు వైవాహిక దుర్గంధకలుషితములైన వేదమంత్రకుసుమము లెట్టివైనను శోషించకుండ నుండగలవా?

యువకులారా! ఈప్రవాహము నాపివేయుడు! ఆపివేయుడు! భావిభారతమునకు బాధ్యులరగు యువకులారా! ఆపివేయుడు! నీతిపేరిట, భారతదేశముపేరిట, మీకొరకు మీసంతానముకొరకు యీ అవివేకశూన్యమైన యకాలమైన, యంధవివాహములను దేశములో జరుగకుండ చేయుడు! ప్రజలను పవిత్రముచేసి యిదికొంత ప్రజాభివృద్ధి నరికట్ట గలదు.

నానలహాలు యసహజములని భావింపకుడు. మీరట్లు చేయవలెను. లేదా నిరంతరకామముచే కృశించుచు నిత్య మృత్యువు ననుభవించుట మనకు తప్పదు. ఇందులో నుత్ప్రేక్ష యేమియు లేదు. శుద్ధసత్యము నీమాటలలో మీకెరిగిం

చుచున్నాను. శిశువివాహ, కన్యావైధవ్యములకన్న ప్రపంచ ములో నసమాజము లేమైనకలవా ? ఏనాగరికజాతిలోనైనను యిట్టిదికలదా ? నీలో మనుష్యవాసన యేమాత్రమైన మిగిలి యున్నచో దీనినాపకుండ యెట్లువిశ్రమించగలవు ! అదిగో ! వైధవ్యమునొందిన చిరుతబాలికలబాహులత లెట్లు యబుద్ధి పూర్వకముగనే నీసహాయముకొరకు చాపబడుచున్నవో చూడుము ! నీకండ్లముందరనే, యీదురాచారచితిలోబడి యంగుళమంగుళము చొప్పున సప్రాణదహనములు కావింపబడుచున్నవి. ఏపాపము నెరుగని యాబాష్పపూరితనయనములలో నుండి దేవత్వము మీసహాయములకొరకు చూచుచున్నది. ఎంతకాల మిట్లుపేక్షవహించెదరు ? భవానీరోదనములను మీరికను వెడచెవినిబెట్టిరేని పాపముపండి మిమ్ముకట్టి కుడుపకయుండునా ? భూమికూడ దానిముందు గజగజలాడవలెను ! శాంతి ! మీచేతులతో మీరే తెచ్చిపెట్టకొనిన శని యిచ్చటనేయుండగా శాంతియెట్లు చేకూరును; యూరపులో తక్కువజాతులలోనివారు త్వరగా వివాహములు చేసికొందురు. వారిలోని నికృష్టులుకూడ మనంతటి బుద్ధితక్కువపనిని చేయరు. పైతరగతులవా రెన్నటికిని 30 ఏండ్ల లోపున వివాహమాడరు. దీనివలన తక్కువపిల్లలు యెక్కువ యర్హులైన వారు కలుగుదురు.

బ్రహ్మచర్యవ్రతమునుగూర్చి మన శాస్త్రములు పెనుగులేకుండ నుద్ఘోషించియున్నవి పవిత్రతలోనున్నంత శరీరక, యాధ్యాత్మికబలములు మరిదేనిలోను లేవు. సంభోగవాంఛను, సంభోగము మొదలగువాటియందు మనము వృథపుచ్చు శక్తిని నరికట్టి తిన్నగా నడిపితిమేని నది యోజస్సుగా మారి యనంతమైన యధ్యాత్మికశక్తియగును. మీరు మీతుచ్ఛవాంఛలను (సంభోగకోరికలను) నరికట్టవలెను. తుచ్ఛమైన భౌతికవాంఛల నరికట్టక యీపవిత్రసంబంధము నెవఁడు తిరస్కరించి బూడిదపాలుచేయుచుండునో వాఁడు తనకు ప్రాణాధారమగు శుక్లమును (తెల్లరక్తమును) చేతులార ధ్వంసము చేసికొనుచున్న మూర్ఖుఁడని యెరుగకున్నాఁడు. ఈదివ్యశక్తిని దుర్వినియోగము చేయుటే యన్నిరోగములకును మూలకారణము. ఈతుచ్ఛవాంఛలను పశువాంఛలనియు (animal passions) మనము పిలుతుము. కాని పశువులుకూడ మనంతయన్యాయమున కొడిగట్టలేదు. అవి మనవలె కేవల వ్యసనములకు పాలగుటలేదు. వివేకవంతుఁడగుటచే తనయుద్రేకముల నరికట్టుకొనగలవాఁడు కనుకనే మానవుఁడు పశువులకంటె యెక్కువగా తలంపబడుచున్నాఁడు. కాని పశువులవలె యవివేకముగా ప్రజాభివృద్ధిచేయుటలో యిరువురును సమానమైనను వాటికంటె యధమముగా కేవల వ్యసనములకొరకే తుచ్ఛవాంఛలకు లోనగు మానవాధము నేమని పిలువదగును?

పవిత్రత ! పవిత్రత ! ఉరిసంభముపాలైననుసరే పవిత్రులుకండు ! అట్లుకాకేని ప్రకృతి మీపై పగదీర్చుకొనును. అడవిలోని వృక్షముల వ్యాయమే మీకును పట్టును. కష్టమైనను సుఖమైనను భారతదేశముకొరకు, మీశరీరములకొరకు, మీమతముకొరకు, మీమైహికాముష్మికములకొరకు—వీటన్నిటికొరకును మీరు పవిత్రులుకావలెను. అది లేని ధీరత్వము, అదిలేని మైక్యము, అదిలేని శాంతి గగనకుసుమములు. ఆకాశ సౌధములు.

విద్య—మనవిశ్వవిద్యాలయములలోని పట్టభద్రులకంటె నింగ్లండు, అమెరికాలలోని చదువులేనివారే యెక్కువ తెలివితేటలను కలిగియున్నారు. దీనికి కారణమేమి? అచ్చుటనున్న ముద్రణసౌకర్యములే దీనికి కారణము. వారికి విజ్ఞానము దానిమూలమున నాకగా నమకూర్పబడుచున్నది. ఇంగ్లండు, జపాను, అమెరికాలలో కళాశాలలకన్న వార్తాపత్రికలే యెక్కువగా జ్ఞానమును వెదచల్లుచుండును. మనదేశములో ప్రస్తుతమున్న విద్యాసంస్థ లతిస్వల్పము. వాటివల్ల జరుగుచున్నపనికూడ శూన్యమే. మనప్రజల యజ్ఞానమునకును మనస్త్రీల యంధకారస్థితికిని మనమెవరిని దూషించనక్కరలేదు. మనలనుమనమే దూషించుకొనవలెను. సోమరితనములోను, చెడుకార్యములలోను వృధచేయబడుచున్న ప్రాణశక్తిని స్త్రీల నభివృద్ధిపరచుటకును, ప్రజాప్రబోధ

మును కలుగజేయుటకును, మీ యాత్మాభివృద్ధికిని వినియోగించి దేశముయొక్క యున్నతిని చేకూర్చెదరుగాక! దీనికి సులభమైనమార్గము, సూటియైనత్రోవ దేశీయప్రెస్సును బాగు చేయుటయే. స్త్రీలకొరకును, ప్రజలకొరకును నిజముగా నుపయోగించు వార్తాపత్రికలను దేశభాషలలో స్థాపించవలెను. ఆంగ్లవిద్యలో మునిగిపోయిన యువకులు దేశభాషలను చులకనగా చూచుట మంచిపనికాదు. ప్రతివాడును తనమాతృభాషను తప్పక గౌరవించవలెను. చదువురాని తన చెల్లెండ్రను, అక్కలను, తమ్ములను, కూతులను, భార్యలను యితరస్త్రీబంధువులను ప్రతివిద్యార్థియు తన విధాయికధర్మముగ చదువుట వ్రాయుట నేర్చుకొనునట్లు కృషి సలుపవలెను. పాఠశాలలు మొదలగు సంస్థలకొరకు వేచియుండుట నిష్ప్రయోజనము. ఈపవిత్రధర్మము మీ మీదనే యాధారపడియున్నది. భారతదేశము జీవించియుండవలెనన్న స్త్రీవిద్యాప్రచారము బాగుగా సాగవలెను. ఒక్కబీదవాడుగాని యొక్కస్త్రీగాని చదువురాకుండ నుండకూడదు. ఈయజ్ఞానతిమిరమును మీరేయడంచి దేశక్షేమమును చూరగొనవలెను. నీపొరుగుననున్న పాకీస్త్రీకి విద్యనిచ్చుటకు సిగ్గుగాని, భయముగాని యున్నచో నీనీతులు, నీవిజ్ఞానము నిష్ప్రయోజనములు; నిరర్థకములు. అజ్ఞానులను, దరిద్రులను నీవు తల్లివలె లాలించి వారికి చదువు నేర్పవలెను. ఇంతకన్న దైవకా

ర్యము వేరొండు లేదు. వారికి మెల్లగా ఖగోళము, చరిత్ర, మనశ్శాస్త్రము, ఆర్థికశాస్త్రము మొదలైనవాటిని సుబోధక మగునట్లుగ చెప్పవచ్చును. బీదలను, స్త్రీలను విద్యావంతులను జేయుట మీకు పరమగమ్యము; దీనిని బాగుగ నిర్వహించిరేని మీరే దీనివలన చివరకు మీయాత్మోన్నతిని చేసికొందురు. ఇంతకన్నను కూడ ముఖ్యమైనపని మరియొకటి గలదని మీరు మరువరాదు. వ్యవసాయసంబంధమైన పరిశ్రమలను, శాస్త్రమును వాటిలో యభివృద్ధిగాంచిన యితరదేశములలో నేర్చుకొని హిందూదేశములో వెదచల్లవలసిన యగత్యమెంతయో కలదు.

మతము:—గృహధర్మములు, సాంఘికధర్మములు, జాతీయధర్మములు, యివియే మీకర్మకాండలు. కాని ఏకర్మకాండయు, ఏయుత్కృష్టకార్యమును యజ్ఞానాంధకారములో నిర్వహింపబడజాలవు. చీకటిలో చేయుపనులు చీకటిపనులే. విశ్వాసమనుజ్యోతియు, జ్ఞానమను దివ్వెయు సదా నీలో వెలుగుచుండినగాని నీ వేపనిని చేయజాలవు; ముందుకొక్క యడుగైనను పోజాలవు. ప్రతినిత్యము మీకు చేయుబోధనలు, ధర్మోపదేశములు మొదలైన వివరములన్నియు మీదేహములవంటివి. ప్రాణములేనిచో శరీరము నిలువజాలదు. అట్లే యివియును విశ్వాస, జ్ఞానములు లేనిచో నిరర్థకములు. శూన్యవాదము, చార్వాకము, మిథ్యావాదము,

పాషండకాపాలికాది వాదములు మొదలగువాటి ప్రముఖులు కూడ తమలోనున్న ప్రచ్ఛన్నమతవిశ్వాసముచేతనే జయము నుగాంచగలిగిరి. కొన్నిసందర్భములలో వారుమతములో పండితులమనుకొనువారికంటె యెక్కువమతమునే కలిగియుండిరి. మనకు నిజమైన హృదయసంస్కారము, మనస్సంస్కారము లేక భగవత్పరివర్తనము కలిగిననేకాని మన మేగృహ, సాంఘిక, జాతీయధర్మములను నెరవేర్చజాలము. 'విశ్వాసము చాల మహాత్తుకలది. అది ప్రాణము నీయగలదు' అని కార్లైలుకవి చెప్పియున్నాడు. తన విశ్వాసమునుబట్టియే జాతియొక్క చరిత్ర ఫలప్రదమును యాత్మాభివృద్ధిదమును నగుచున్నది. ఇసుకయెడారులలో నివసించు యరబ్బులు; మహమ్మదులు; ఒకశతాబ్దము; ఇది 'ఖాతరు' లేని యొక యంధకారయుతమైనయిసుకప్రపంచములో నొక్కజ్యోతిపడినట్లు లేదా! ఏమైనది ? నిర్వీర్యమైన యిసుకతిన్నెలు మందుగుండుసామానువలె విజృంభించి గ్రెనేడుమొదలు ఢిల్లీవరకును మిన్నంటెను. అంతయు నీశ్వరమహిమతప్ప మరేమియు లేదు.

మహాత్తుఅంతయు యవ్యక్తముగానున్న నీయంతరాత్మనుండియే యావిర్భవించవలెను. ఎవడు పూర్తిగా దేవభావమునందే నివసించజాలడో లేక దానిలో కొంతవరకే నివసించుచు సంపూర్ణదేవభావముకొరకు నిరంతరము కృషిసలుపడో వాడెట్టివాడైనను, యెంతటిశ్రీమంతుడైనను, వైభవ

ములతో తులతూగువాఁడైనను గాకుగాక! 'బోడిలింగము వంటివాఁడే; మృతకల్పుఁడే' స్పెన్సరుతన యంత్యగ్రంథములో నిట్లువ్రాసెను. 'మన చింతనశక్తిలో భావమాత్రగాను బుద్ధి శరీరముగాను యున్నది. మనస్సునుగురించి మాట్లాడునపుడు సాధారణముగా మనము దేనిని నిర్లక్ష్యముచేయుదుమో యట్టి భావములే దానికి చాల ప్రాముఖ్యములు. భావములు యజమాని. బుద్ధి సేవకుడు. భావస్థానమైన హృదయము, మతవిశ్వాసముల కునికిపట్టు; కార్యములను పురికొల్పి దానిని ఘటించుటకు వలయుశక్తినికూడ సమకూర్చును. 'యజమానివృద్ధిని (హృదయమును) నిర్లక్ష్యముచేసి నౌకరును (బుద్ధిని) తెగపెంచుటవలన నెట్టిప్రయోజనమును లేదు! అని స్పెన్సరు చెప్పుచున్నాడు. మనశాస్త్రపండితుడగు జేమ్సుగారుకూడ నిట్లు చెప్పెను. 'మతసంబంధమైన యనుభవములుకూడ తదితర ప్రత్యక్షానుభవము లెంతవిశ్వసనీయములో యంతవిశ్వసనీయములే. అంతేకాదు అవి సాధారణముగా తర్కముచే స్థాపించబడిన ఫలితములకంటెకూడ నెన్నియో రెట్లు విశ్వసనీయములు' ఆడంబరభూయిష్టమైన నీ బాహ్యతత్వమును దాటి, నిజతత్వమునకు సుముఖుడవగుట; నీ నిజతత్వములోని గభీరతను తెలిసికొనుట; దానిని గుర్తించి, భావించి, యనుభవించి, నీ నిజతత్వములో నైక్యముపొంది ప్రకృతిత

త్త్వమును నదియేయనియెఱింగి 'తత్త్వమసి' యొక్క చేతన మూర్తివై వెలుగొందుట—ఇదియే నీధర్మము.

జీవితము బూడిదపాలుకొఱకు కాదు.

ఒక సన్యాసివద్ద కొన్నిరాగినాణెము లుండెను. వాటి నాతడు కొంతమందిపిల్లల కిచ్చివేయవలె ననుకొనుచుండెను. అనేకమంది బీదబాలు రాతనివద్ద గుమిగూడిరి. అప్పుడు భద్రగజము నెక్కి యొకరాజామార్గమున పోవుచుండెను. యోగి యాడబ్బులను రాజు కూర్చొనిన యేనుగుబూది యంబారిలోపడునట్లు పైకివిసరెను. రాజు తెల్లబోయెను అవి కడుదరిద్రుడవైన నీకొఱకే యని యాయోగి పలికెను. 'అదెట్లు' అని రాజు ప్రశ్నించెను. 'నీకు సర్వైశ్వర్యములు ను యున్నవి. కాని నీదాహముతీరుట లేదు. అవిచాలక నీవిం కను రాజ్యములకొఱకు పరితపించుచున్నావు; నీవందరికన్నను దరిద్రుడవు' అని యోగి బదులుచెప్పెను.

ఒకడు యిచుపభోషాణములను డబ్బుతోనింపుచుం డెను. ఒకయోగి యామార్గమున బోవుచుండగా లోపలికా హ్వానింపబడెను. అదంతయుచూచి యోగి నీ వెందుకట్లుచే యుచున్నావని యతని నడిగెను. "స్వామీ! మీకేమిలోటు! ప్రజలు మీకు కిందు లొసంగుదురు! అట్లు చేయకపోయి నను మీకుమీశరీరములు గడ్డిపరకలు. మాబోంట్లు ధనము ను పోగుచేసికొనిన సమయమువచ్చినపుడుపయోగించుకొన

వచ్చును" అని యతడు బదులు చెప్పెను. యోగిమాటాడక వెడలిపోయెను. మరునాడు యోగి తన కుటీరములోనుండగా యా భాగ్యవంతుడచ్చటకు వచ్చెను. ఆయోగి బహుశ్రమ పడి పెద్దగొయ్యినొకదానిని త్రవ్వి దానిలో గుండ్రటి యందమైనరాళ్ళను రోజంతయు గుప్పుచుండెను. రాళ్లుకుప్పలుగా పడుచుండెను. ఆభాగ్యవంతుడు మీ రెందుకిట్లు చేయుచున్నారని యోగినడిగెను. నేనీయందమైనరాళ్లను పోగుచేయుచున్నాను. అవెంతగుండ్రముగానున్నవో చూడుము. అని యోగి బదులుచెప్పెను; స్వామీ! ఇక్కడొక పెద్దకొండయున్నదే! దానినిండ కోటానకోట్లు రాళ్లున్నవి. మీకీవృథాశ్రమ యేలయని చిరునగవుతో యా భాగ్యవంతుడడిగెను. నాకు కావలసినప్పుడుపయోగించుకొనుటకు నేను వీటిని పోగుచేసుకొనుచున్నాను. ఎప్పుడైనను యీకొండలన్నియు కొట్టుకొని పోవచ్చును. కనుక నేనిప్పుడే దాచుకొనుచున్నానని యతడనెను. 'స్వామి! అదెట్లు సంభవమగును? కొండలన్నియు కొట్టుకొనిపోవుటెట్లు?' అని యా భాగ్యవంతుడు యోగిని మరలప్రశ్నించెను! 'మూర్ఖుడా! నీవే నాకీపాఠమును నేర్పితివి! నీయన్నమును నీకు భగవంతుడు ప్రసాదించని కాలమెన్నడును రాదు! నీశక్తిని, నీయమూల్యకాలమును వెండి బంగారములను పోగుచేయుటకు నీవేల పాడుచేసెదవు. ఇప్పటికైనను యీపాఠమును నేర్చుకొనుము. జీవితము నిట్లు

వృథాపుచ్చరాదు. ఈవిధముగా దుర్వినియోగము చేయరాదు. ఈ లేనిపోని విచారములకొఱకు జీవితమును దగ్ధము చేయకుము.

ఆశాపాశము.

తొంబదితొమ్మిది యనువలలో పడకుమని పెద్దలు చెప్పుదురు. దీని భావమేమి? ఉత్తరదేశమున నిదియొక సామెత. ఒకడు తనభార్యతో తనకుటీరములో నతిసంతోషముతో కాలము గడపుచుండెను. వాడు రోజంతయు పనిచేసి చెమటయూడ్చి యేకొద్దియో సంపాదించి దానితో శరీరయాత్రను గడపుచుండెను. వాని కింక నే ప్రాపంచికకోరికలును లేవు. ఈర్ష్యగాని ద్వేషముగాని లేదు. చేతికొద్దిపని చేసికొనుట, దొరికినదానితో సంతోషించుట యివియే వానికిజీవితము. వానిగుడిసెప్రక్కనొక శ్రీమంతుడుండెను. ఈతని కెప్పుడు నేదోయొక విచారముండెడిది. ఎప్పుడును సంతోషమనునదే యితడెరుగడు! ఒకయోగి వారిరువురయిండ్లను యొకనాడుచూచుట తటస్థించెను. అతడు భాగ్యవంతుని కడకు బోయి నీభాగ్యమే నీవిచారములకు కారణమగుచున్నది నీవు వేటిని కలిగియున్నావో యవికూడ నిన్ను కలిగియున్నవి; నిన్ను బంధించుచున్నవి. నీమనస్సుదీనినుండి దానిమీదకును దానినుండి మరియొకదానిమీదకును సంచారము చేయుచుండును. ఆబీదవానినిచూడుము! అతనికేమియు లేదు.

కాని వానిముఖము సంతోషకాంతులతో నిండియున్నది. వానినరము లెంతదిటవుగానున్నవో చూడుము! వానిచేతులు, కాళ్ళు యతిసౌష్ఠవముగా నున్నవి. అదిగో వాడు యీాల వేయుచు, గీతములుతీయుచు, యెంతహుషారుగా, యెంత నిర్విచారముగా, యెంత తేలికగా పోవుచున్నాడో చూడుము! ఆధనవంతు డెప్పుడును నట్టియానందమును బొందియుండ లేదు. ఆధనవంతు డాయోగిమాటలను పరీక్షించ నెంచి యోగిచెప్పినప్రకార మాబీదవాని గుడిసెలో 99 రూపాయిలను దొంగతనముగా జారవిడిచెను.

చిత్రము! మరునాడు బీదవానియింటిలో నిప్పేరాజ వేయలేదు. ప్రతిరోజు వానియింట శుభ్రమైనమంట వెలిగెడిది. ఆతడు కష్టించి తీసికొనవచ్చిన డబ్బుతో వచ్చునంత సంభారమును తెచ్చుకొని వండుకొని వారు హాయిగా భుజించెడివారు, కాని ఆరాత్రిమాత్రము వారునిప్పు నీరు యార్పుకొని యుండిరి. మరునాడు యోగియు భాగ్యవంతుడును కలసి వానియింటికిబోయిరి. నిన్నమీాయింట నిప్పులేదేమి యని యాయోగి వాని నడిగెను. అతడబ్బము చెప్పజాలక నిజము నిట్లు చెప్పివేసెను. 'నేనిదివరలో రోజుకు కొన్ని యణాలనుమాత్రమే కష్టించితెచ్చుకొని దానితో బియ్యము, కూరలు వగైరా ఖరీదుచేసి హాయిగా భోజనముచేసెడివారము. నిన్నమాయింట 99 రూపాయలతో నొక పెట్టెదొరకెను.

వెంటనే యింకనొకరూపాయియున్న నూరగునుగదా యను నక్కయాశ కలిగెను. రోజువిడచిరోజు యొకపూట తిండి మానినచో నొక వారమురోజులలోనైనను నొకరూపాయిను మిగిల్చినచో 100 అగునని మేమూహించుకొంటిమి' అని యతడనెను. కనుక వారు పస్తుండవలసివచ్చెను. ధనికుల లోభత్వములోనున్న రహస్యమిదియే. వారు సంపాదించినకొలది దరిద్రులగుచుందురు. 99 యున్నపుడు 100 కావలెను 99,000 యున్నపుడు 100000 కావలెను.

భగవంతుడు సర్వత్రనున్నాడు.

ఒక ఖాజీగారొకప్పుడు పాదుషావద్దకు గొప్ప యుద్యోగముకొరకు వచ్చెను. వానిని పరీక్షించుటకు పాదుషా 'భగవంతు డెక్కడ కూర్చొనును ? అతనిముఖమే వైపున నుండును? ఆతడేమితినును; ఏమిచేయును' అని ప్రశ్నించెను, వీటికి సమాధానమిచ్చుటకు వారంరోజులు గడువీయబడెను. సరియగు సమాధానమువచ్చుచో యుద్యోగమగును. ఖాజీగారి కదంతయు నగమ్యగోచరమయ్యెను. గడువుసమీపించుచున్నను యేమియుతోచక యతడు గడువురోజున జబ్బుగానున్నట్లు నటించిపండుకొనెను. ఆతని నౌఖరువచ్చి యతని రోగకారణము నడుగ 'నన్ను బాధించకుము. నేను చావనున్నాను'అని యతడనెను. అయ్యా! సంగతేదియో నాకు తెల్పుడు. మీరు బాధ పడుటకంటె మీకొరకు నేను చని

పోవుటకు సిద్ధముగా నున్నాను అని యతడు బ్రతిమలాడెను. అప్పుడు ఖాజీ నిజమును చెప్పివేసెను. ఆనాఖురు చాలతక్కువజాతివాడు. ఎట్టిగౌరవమును లేనివాడు. కాని ఖాజీకి నిజమైన శిష్యుడు, చదువుకొన్నవాడు. అతడు ప్రశ్నలకు జవాబు చెప్పుట కొడంబడెను. తనజవాబులు సమంజసముగా నుండని యెడల తానే చనిపోవుట కంగీకరించి తన చింకిరిగుడ్డలను ధరించి పాదుషావద్దకు వెళ్లెను. ఈచింకిగుడ్డలవాడొక మహావేదాంతి! హిందూదేశములో రాజాధిరాజులుకూడ నిట్టి సన్యాసులవద్దనే జ్ఞానోపదేశమును పొందుదురు. అతడట్లు పాదుషాదగ్గరకుపోయి మీకేమికావలెనని యడుగగా 'ఓరీ! నీగురువునకిచ్చిన ప్రశ్నలకు నీవు జవాబునీయగలవా?' యని రాజడిగెను. 'అట్లనేచేసెదను' కాని ప్రశ్నించువాడెప్పుడును శిష్యుడు. సమాధానములను చెప్పువాడు గురువు. కనుక మన మతగ్రంథములప్రకారము నీవు నడువవలెను. మనమతధర్మములప్రకారము నాకు గౌరవస్థానము నిచ్చి నీవు క్రిందకూర్చొనుము' అని యావేదాంతి చెప్పెను. రాజు తనదుస్తులను యాభరణములను యతని కిచ్చివేసి తన సింహాసనముమీద కూర్చుండుమని చెప్పి నీసమాధానములు బాగుండనిచో తల నరికించెదనని చెప్పెను. అందులకాతడదివరకే యొప్పుకొనెను. దేవుడెక్కడకూర్చుండును యనునది మొదటిప్రశ్న. మాటలతో జవాబుచెప్పిన దాని కర్థము కాదని యతడొక

గోవును తెప్పించమనెను. ఒకగోవు తక్షణమే తీసికొనిరాబడెను. 'అయ్యా! ఈయావులో యేమైన పాలుగలవా?' యని యతడు రాజును ప్రశ్నించెను. రాజు 'ఉన్నవి. తప్పకపాలున్నవి' యనిచెప్పెను. 'ఎచ్చటనున్నవి?' యని పండితుడడిగెను. 'పొదుగులో' నని రాజుచెప్పెను. 'కాదుకాదు. తప్పితివి. పొదుగునుకోసిచూడుము! నీకేమియు పాలురావు. పాలు ఆవుశరీరమంతటను యున్న' వనిచెప్పి దాని నాపండితుడు పంపించివేసెను. అప్పుడు కొన్నిపాలు తీసికొని రాబడెను. 'ఈపాలలో వెన్నయెక్కడనున్నది? ఈపాలలో వెన్నయున్నదా' యని పండితుడడిగెను. ఉన్నదని వారుచెప్పిరి. ఈపాలలో వెన్నయెక్కడకూర్చున్నది! యని పండితుడడుగ వారందరును తెల్లబోయిరి. వెన్నయెక్కడ కూర్చుండునో మీరు చెప్పజాలకపోయినను అది యీపాలలో నున్నట్లు మీరు నమ్ముచునేయున్నారు. నిజమునకు వెన్న పాలలో సర్వత్రయున్నది. అని యతడుచెప్పెను. అట్లే భగవంతుడు పాలలో వెన్నయున్నట్లు ఆవులో పాలున్నట్లు యీవిశ్వమంతటను నిండియున్నాడు. పాలకొరకు నీవు ఆవును పితుకవలసియున్నది. అట్లే భగవంతునికొరకు నీవు నీహృదయమను కామధేనువును పితుకవలెను! అని యతడు చెప్పగా రాజు నిర్విణ్ణుడయ్యెను. భగవంతు డెక్కడో యెనిమిదవ స్వర్గములోను తొమ్మిదవ స్వర్గములోను యున్నాడని చెప్పినవారి మాటలు

కల్గయుని రాజపుడు కనుగొనెను. రెండవప్రశ్న: భగవంతు డెట్లుచూచును? తూర్పు, పడమర, యుత్తరదక్షిణములలో యెదిశకు చూచును? వారందరును భగవంతు డొక వ్యక్తి యనుకొనిరి! అప్పుడాపండితుడొక దీపము నాజ్ఞాపించెను. ఒక క్రొవ్వొత్తి తూర్పుకుగాని పడమరకుగాని యుత్తరమునకుగాని దక్షిణమునకుగాని చూచుట లేదు. నిజమునకది నల్దిశలను సమముగా చూచుచున్నదని పండితుడు బోధ చేసెను. రాజానందభరితుడయ్యెను. భగవంతుడు నీహృదయములోని జ్యోతి. అది యన్నివైపులను తిలకించుచుండును.

మూడవప్రశ్న: భగవంతు డేమి చేయుచుండును? పండితుడు 'సరే' ముందు ఖాజీని తీసికొనిరండు అని చెప్పెను. ఖాజీవచ్చెను. తన నౌఖరు సింహాసనము నధిష్ఠించుట రాజు క్రింద కూర్చొనుటయు చూడ నతని కాశ్చర్యము కలిగెను.

అప్పుడు పండితుడు ఖాజీని పండితునియొక్క యథాస్థానమున నుండ నియమించెను. అనగా నౌఖరుపదవి నిచ్చెను. రాజును ఖాజీయొక్క స్థానమున కూర్చొనుమని తాను సింహాసన మధిష్ఠించి భగవంతుడిట్లే చేయుచుండును. పండితుని రాజుగాను, రాజును ఖాజీగాను ఖాజీని 'ఫాజీ' గాను చేయుచుండును. ఇదియే యతని నిత్యకృషి. ఒకకుటుంబము కొంతకాలము మహదైశ్వర్యము ననుభవించును. తరువాత

నది యధఃపతితమై పేరు లేనిదై మరియొక కుటుంబమును పైకి వచ్చును. కొంతకాల మొక పురుషుని మహాపురుషుడని మి న్నంట పొగడుదురు తరువాత మరియొకడు పైకివచ్చును. ప్రతిదినము ప్రతివత్సరము నిట్టిచక్రము తిరుగుచునే యుండు ను; మార్పులు జరుగుచునే యుండును. అప్పటినుంచి మన పండితునికి ఖాజీపదవి నిచ్చిరి.

భగవంతు డెప్పుడును కృతజ్ఞుడే.

అతడు తన ఋణములను వడ్డీతోసహా చెల్లించు చుం డును. ఒకదేశములో నొకమహారాజపుత్రు డతివైభవముతో తనప్రజల నేలుచుండెను. అతడు వివాహమాడ లేదు. ప్రజ లందరును నతని నెట్లైన వివాహమాడుమని బలవంతపెట్టు చుండిరి, ఎట్టకేల కతడొప్పుకొనెను. వివాహప్రయత్నములు రాజవైభవముతో చేయబడుచుండెను. శుభదినమున రాజు తన సమస్తపరివారముతోను, భద్రగజము నెక్కి భేరికాది మంగళ వాయిద్యములతో బయలుదేరెను. అతడు తన చిత్తమువచ్చిన కన్యను వరించవలెను. అత డెక్కడకు బయ లుదేరుచున్నాడో యెవ్వరు నెరుగరు. రాజనగరు దాటిరి. ఇంకను ముందుకుపోవుచుండిరి. రాజు దట్టమైన యడవిమార్గ ములనుబట్టి పోవుచుండెను. 'ఈ రా జేమిచేయుచున్నాడు? చివర కీత డేచెరువునైనను చెట్టుచేమనైనను పెండ్లాడనున్నా డా యేమి?' యని వారందరును గుసగుసలు మొదలుపెట్టిరి.

ఇంతలో స్ఫటికధావళ్యములో మెరయుచున్న నొకకాసారము, దానిప్రక్క నొకకుటీరము కాన్పించెను. ఆకాసారమన్నివైపులను యాకసమునంటు చెట్లనీడలతోను, పూపొదరిండ్లతోను కడురమ్యముగా నుండెను. వాటికొమ్మలనడుమ నొకముదుసలి యుయ్యేలలో నూపింపబడుచుండెను. 'ఇతడాముదుసలిని పెండ్లాడునా యేమి?' యని వారు హేళన చేసికొనుచుండిరి. పరివారమంతయు నచ్చట జేరుటతోడనే ప్రయాణ మాపివేయబడెను. అచ్చట నొక దేవకన్యకను బోలు కన్యక తన చిరుతచేతులతో నాముదుసలి తండ్రి నుయ్యేలలోనుంచి యూపుటను వారు గాంచిరి. ఆరా జెన్నియోపర్యాయములు తన చిన్నతనమున నచ్చటకు పోయియుండెను. ఆకన్య యెప్పుడును ధర్మానువర్తినియై తండ్రికి సపర్యలొనగుచు, మలమూత్రముల నెత్తుచు, సర్వోపచారములను చేయుచు, తండ్రిని జలకమాడించి, వేళకిష్టాన్నభోజనమిడి, పితృఋణమును తీర్చుకొనుచుండెను. అమె యెప్పుడును యీపనినంతయు నాడుకొనుచు, పాడుకొనుచు, నతి సంతోషముతో చిగురుచిగురున గంతులువేయు పక్షివలె చేసికొనిపోవుచుండెను. ఆమెయొక్క యీమందస్మితవదనారవిందమే రాజు నెంతయు మెప్పించెను. రాజు తన భద్రగజమును దిగి యామునిసమీపమునకు వచ్చి వాని పాదములకు నమస్కరించెను. 'కుమారా! నీ కేమికావలెను' అని యత

డడిగెను. 'నన్ను నీయల్లునిగ జేసికొనవేడుచున్నా' నని రాజు బదులుజెప్పెను ఆముదుసలికి పట్టరానిసంతోషము కలిగెను. 'రాజా! నేను కడుబీదవాడను! నావంటి సన్యాసిపుత్రికను నీవెట్లు వివాహమాడగలవు' అని యత డనెను. 'నే నింకొక కన్యను వరించదలచుకొనలేదు. నే నీమెనే ప్రేమించుచున్నాను' అని యతడనగా ముదుసలి 'సరే' యనెను. ఇతడు మహావేదాంతి; తన కుమార్తెకుకూడ వేదాంతమును బోధించెను.

అప్పు డామెకు సర్వాభరణములును చిత్రవిచిత్రదుకూలములును యొసంగబడెను. ఆమెవీటిని ధరించెను; కాని యామె తన 'బాలతొడుగు'ను మఱచిపోక దానిని కానుకగా తనతో నొకపెట్టెలో పెట్టి తీసుకొనిపోయెను. ఈ కానుకేదియో మీ రెరుగుదురా! ఆపె చింకిగుడ్డలమూట!

ఆమె రాజసౌధమును చేరెను. కాని రాజబంధువుల కిదెంతయు కష్టముగా నుండెను. రాజపుత్రికలను వివాహమాడక యొక ముష్టిపిల్లను వివాహమాడుచో వా రామె నెట్లు రాణిగా పూజించగలరు! కానిత్వరలోనే యామె నడవడిక వారి హృదయములను మార్చివేసెను. వా రామె నెంతయు ప్రేమించి గౌరవింపసాగిరి. ఆమె యెప్పుడును, యెట్టికష్టములలోను, యెట్టిసంపదలలోనుకూడ శాంతచిత్తముతోనే నిండుకుండవలె తొణకకుండెను. ఒకసం

వత్సరమైన తరువాత యామెకొక చక్కనిపిల్ల కలిగెను. రాజును, రాణియు నాపిల్లనుజూచి యెంతయో మురియుచుండిరి. మూడునాలు గేండ్లు గడచెను. దేశములో గొప్పకుట్రబములుదేరెను. రాజపుత్రులందరును తిరుగుబాటు చేయుటకు సిద్ధముగా నున్నారు. తక్కినజాతిస్త్రీకి పుట్టిన యాపిల్ల రాజ్యమున కధికారిణి యగుట వారికి కంటకముగానుండెను. మరియొకపిల్లను పెంచుకొనుచో పెరిగి పెద్దవారైన తరువాత హిందువులలోను కయ్యములు పెరుగును. ఏమిచేయుట ? ఈ సంగతి రాజు రాణికిచెప్పి ‘ఈపిల్లను చంపివేయుచో మన బాధలన్నియు గట్టెక్కును.’ యని యనెను. రాణి వెంటనేయిట్లనెను. నే నిచ్చటకు వచ్చిననాటినుండియు కూడ నీతోకలసి యీసింహాసనము ననుభవించవలెనని నా కెట్టికోరికయును లేదు. నాకోరికలను, నాయాశలను, నాసర్వస్వమును నా డే నీపరము జేసితిని నావ్యక్తి, నాశరీరము నీలో నా డేకలసిపోయినవి. నాశరీరము నీసేవకేగాని నీ కభ్యంతరమును కల్పించుటకుకాదు. ఈపిల్లను చంపించుట నీకు హితమైనచో నట్లే చేయించుము. ఈపిల్ల నాపిల్లయని నాహృదయాంతరాళమున నే నెప్పుడును తలంచలేదు. అట్లు పిలువ లేదు !’ తరువాత నిశీధమందు కఱకువాండ్ర కాపిల్ల నిచ్చివేసి రాజు రాణితో యావృత్తాంతమును చెప్పెను. ఆరాణి యావంతయు చలించలేదు ; శాంతి తప్పలేదు ; సంతోషము చెదరలేదు ; ముఖ

కాంతి తగ్గలేదు ; ఆమె కేమియు జరుగనట్లే యుండెను. ఇదియే వేదాంతము ; బాహ్యసంస్పర్శలను గణనచేయకుండుటే జ్ఞానము.

దేశములో శాంతి కలిగెను. ఇట్లు కొంతకాలము జరిగెను. తరువాత వారి కొకమన్మథునివంటి పుత్రుడుదయించెను. వానిని ప్రేమించనివా రెవరును లేరు. ఇట్లు కొన్ని సంవత్సరములు గడచెను. తిరుగ దేశములో నల్లరిబయలు దేరెను! ఈపిల్లవానినికూడ చంపకపోయినచో దేశములో నరాచకము, యుద్ధము బయలుదేరును; దేశస్వాస్థ్యము చెడిపోవును.' అని రాజు రాణి కెరిగించెను. రాణి సంతోషముతో నిట్లనియెను. ' ఈదేశమంతయు నానిజాత్మయే. నాకు చెందినదేదియు లేదు. 'నాది' యనునది నా కేమియు లేదు. నేనుసూర్యునివలెనున్నాను. ఇచ్చుటే నాస్వభావము.' ఆపిల్లవాడుకూడ యిచ్చివేయబడెను. తరువాత మూడవశిశువు కలిగెను. అదియు నట్లే యర్పించబడెను. ఆరాణి యెట్లు ధైర్యమును నిలుపుకొనగలిగెను ? ఆమె రాజసౌధమునకు వచ్చిననాటనుండియు తన చింకిగుడ్డలను భద్రముగా దాచుకొని యుంచుకొన్న యొకగదిలోని కొక్కటియు బోవుచుండును. అక్కడ తన రాజవస్త్రములను తీసివేసి యాచింకిగుడ్డలను ధరించి నేను "సత్"ను అనగా బ్రహ్మమును అని ధ్యానించుచుండును. అట్లు తనదేవత్వము నాచింకిగుడ్డలతోనే గ్రహించి యనుభ

వించును. తానిచ్చట సౌధములలోను రాజవైభవములలోను బంధింపబడియున్నను చిన్ననాటి తన యానందము నెన్నడును గోల్పోలేదు. ఐశ్వర్యములుగాని, భోగములుగాని యామెను తమవంకకు త్రిప్పుకొనలేకపోయెను. ఆమెకు దేనియందును రాగములేదు. ఆమె మనస్సెప్పుడును బాహ్యవిషయములలో చిక్కుపడలేదు. ఆమె యెప్పుడు "సోహం" జపమును చేయుచునేయుండెను. ఇట్లు తనబంధనములను, బాధ్యతలను త్రెంచుకొని యామె పవిత్రురాలయ్యెను. మీరెప్పుడేని క్రుంగిపోయినట్లుగాని, విచారగ్రస్తులయినట్లుగాని బాధపడవలసివచ్చినయెడల నిట్లు చేయవలెను. అన్నిబంధనములను, కోరికలను అవసరములను, రాగములను, మమకారములను తెంపుకొనుడు. తక్షణమే మోక్షసామ్రాజ్యము మీయఱచేతిలో నుండును. ఈరాణి యెప్పుడును రాజసౌధములో నున్నంతకాల మిట్లే చేసెను.

రా జొకరాత్రి యామెను చేరి మాటమాటికి బిడ్డలను చంపుచుండుట బాగుండలేదనియు, పెంచుకొనుటకు తనకిష్టములేదనియు నతడు తిరుగ వివాహమాడుటే యుచితమని తోచుచున్నదనియు చెప్పెను. రాణి తత్క్షణమే దాని కంగీకరించెను. ఆమె రాజునుంచి యెప్పుడును యానందమును గ్రోలనేలేదు; తన యాత్మానందమే యామెకు మహదానందము. తనలోని భగవంతుడే యామె కానందమును గొల్పు

చుండెను. భర్త, తండ్రి, బిడ్డలు, వీ రెవరును ప్రధానముగా తలంపబడనేలేదు. ఆమెయొక్క నిర్విచారమునకు రా జాశ్చర్యపడెను. కాని నూతనరాణి వచ్చుచో యిరుపురకును పొందు పొసగదేమోయని రాజామెను వెళ్ళిపొమ్మనెను. తత్క్షణమే యామె సువర్ణవస్త్రములను తీసివైచి తనచింకిగుడ్డలను ధరించుకొని పంజరమునుండి పారిపోవు పిట్టవలె నదృశ్యమైపోయెను. తండ్రియు కూతురును యథాప్రకారముగా సంతోషముతో కాలమును బుచ్చుచుండిరి.

ఒకనాడు రాజామె నోదార్చవలెనని యటకు వెళ్ళెను; కాని యోదార్చు టెవరిని? ఆమె ముఖకమల మెప్పటివలె చంద్రకాంతులను ప్రసరింపజేయుచుండెను. రా జాశ్చర్యపడి యామెను తనగృహపావనమును జేసి నూతనవధువు నాశీర్వదించుటకు రమ్మని కోరెను. ఆమె యతిసంతోషముతో దాని కొప్పుకొని రాజసౌధమునంతను యత్యాశ్చర్యకరముగా నలంకరించి వధువు నతివైభవముతో సత్కరించి, రాజలోకమును యితర రాణివాసమును నలరింపజేసెను. నూతనవధువు నామె ముద్దుపెట్టుకొని మాతృప్రేమతో యాలింగన మొనర్చెను. వధువుతో నామెచిన్నిసోదరులుకూడ వచ్చిరి; రాణివాసములో గొప్పవిందు ఏర్పాటు చేయబడెను. మన పూర్వపు రాణియే దీని కధ్యక్షురాలు. ఆమెయొక్క చిత్తశాంతి, ప్రసన్నవదనము చూచువారికి యచ్చటనున్న వార ందరును ఖిన్నులై

తమయున్యాస్తకు నగముము బొటబొట కంట నీరు పెట్టుకొ నసాగిరి.

విందు ముగిసినతరువాత మరల రామ తనతండ్రి గృహమునకు పోవలసియుండెను. విం దారగించునపుడు వా రదంతయు మరచిపోయిరి గాని యీరామ వా రందరకును నమ స్కరించి రాజాజ్ఞను గైకొని మీ రెవ్వరైనను నా యువస రమున్నయెడల యంతమాత్రము సంకోచింపక నన్ను పిలువ నంపించో తిప్పక వచ్చెదనని చెప్పుచుండగా వారందరును భోరున యేడ్వసాగిరి. 'తండ్రీ! నిన్ను విడ్చిగాని పుత్రుడు పుత్రుడౌనా? నీవు భగవత్పుత్రుడవు' అని వారు చెప్పి పోయి యీకథ వా మానసమున నుంచి కౌగిలించిరి. అమాహారాజు 'తండ్రీ! నీపుత్రుడు నా కెవ్వరు? నీ యిరువదియారు పుత్రులుగాను వచ్చి పలికిరి. నే నీరత్నపుహారమును సిద్ధపరిచితి'నని భోరుమనెను. ఆ మాటను రాజుకు నిందించ నారంభించిరి. అప్పుడు రాము లేచి యిట్లనెను. 'ఉద్యోగస్థు లారా! మోక్షస్నేహితులారా! రాజకుమారులారా! మీ రందరును వలవల యేడ్చుచున్నారు. ఆ మోమాత్రము చలించుట లేదు. నేనును నాలో పరమాత్మను గో నెంచుచుచున్నాను. ప్రజ లారా! నేను మిమ్ము నిందించను. మీరు నాపుత్రులు; నాకంట్లు బొటబొట నీరుకారుచున్నవి. కాని యవి యానంద బాష్పములుగాని విచారకలుషితములుగావు. మీరును వా టిని యానందబాష్పములుగా జేయుడు.' అప్పు డతడు తన

మొదటిభార్యను చూచి 'నీవు సంతోషస్వాంతురాలవుకమ్ము! నీవొక్కతవే నాయఖిలరాజ్యములోను యానందస్వరూపిణివి' అని వారి కతడు నిజవృత్తాంతమును తెలిపెను. ఆ నూతనవధువును యామెసోదరులును రాజుబిడ్డలే. కలుకువాండ్రాబిడ్డలను చంపుటకు చేతులాడక వారి నొకయడవిలో విడిచిపెట్టిరి. ఒకరాజు వానిని పెంచి పెద్దవారినిజేసెను. అప్పుడు వార్ధ్ధవ్యనులుచెలరేగెను. మన పూర్వపురాణి తిరుగ రాణియయ్యెను పుత్రికను పుత్రులను మరల బడసెను. భగవంతు డెప్పుడును కృతజ్ఞతను మరువడు; సరికదా దానిని వడ్డితోసహా సమర్పించుకొనును.

ప్రతిగృహిణియు తనప్రేమలో నిట్టి సన్యాసమునే వహించునుగాక! మన భారతదేశములో పతివ్రతయనియు పత్నీవ్రతుడనియు యందుము. అనగా భార్య భర్తద్వారమునసే (మన కథలోని రాణివలె) నివసించును; అతనిలోనే భగవంతుని చూచును; శరీర, మానసికము లను రెంటిని యాతని కిచ్చివేయవలెను. భర్తకూడ నిట్లే భార్యలోని భగవంతునికి సర్వము నిచ్చివేయవలెను. ఇందులో స్వార్థ మేమియు లేదు. హిందూదేశమున పూర్వము (కొన్నిచోట్ల యిప్పటికిని) వివాహము లెప్పుడును సూర్యభగవానునియెదుట, నీలాకాశమే ఛాందినీమై వెలుగ నదీతీరమునే జరుగుచుండెడివి. ఇక్కడ భార్య భర్తయొక్క చేతిని పట్టుకొనును. భర్త భార్యచేతిని

పట్టుకొని యారెంటిని భగవంతున కర్పించును. ఇదియే దీనిభావము. ఇట్టి గృహస్థజీవితమే పరమపావనమై సౌఖ్యముల నొసగూర్చును. ఒకరిలో నొకరు లీనమయినపుడే యా ప్రేమ, యా జీవితము యనుభవయోగ్యమగును! ఆనందావహమగును.

రామతీర్థస్వామి జీవితము.

రెండవ భాగము.

—:o:—

ఆంగ్లస్థానము దానిచరిత్ర.

యూరపియనుజాతులును, క్రిష్టియనుజాతులును సెన్యోష సైన్యములతో, సమరసన్నాహములతో నితరజాతులను కొల్లగొనుటకు సంకించుచున్నవి. 'రాముడు' ఇందుకు వారిని నిందించజాలడు. జాతియొక్క యాభ్యంతరబాహ్యాభివృద్ధిలో నిదియు నొక యంతరువగుచున్నది. (ఎప్పుడో యొకప్పుడు జాతి కిదియు నవసరమే). భారతదేశముకూడ నీస్థితిని యనుభవించినది. కాని యది చాలపురాణదేశమగుటచే ప్రపంచభాగ్యమునంతను యొకసారి చవిచూచినది; దానితో తులతూగినది. దాని నిస్సారతను కనుగొనినది. ప్రపంచైశ్వర్యములకొరకు ప్రస్తుతము 'గిజగిజ తన్నుకొనుచున్న' దేశములగతియు నిట్లే యగును. ఇతరజాతులను కొల్లగొనుటకీజాతులన్నియు సైన్యముల నేలసమకూర్చుచున్నవి? దానివల్లనవి దేని నాశించుచున్నవి ? ఆనందము; సౌఖ్యము; భోగము. దీనికొరకే ప్రపంచములో నీయట్టహాసమంతయు జరుగుచున్నది. ఇంకను

వేయికారణములను చెప్పవచ్చును. కాని ఈజాతులన్నియు బుద్ధిపూర్వకముగగాని, యబుద్ధిపూర్వకముగగాని, ప్రత్యక్షముగగాని, యప్రత్యక్షముగగాని యాశించు పరమపదమేది? ఆనందము. మరిదేనినికాదు. కాని ఆనందమెక్కడ నివసించును? దానికిస్థానమేది? అది కుటీరములలోనుండునా? సౌధములలో సయ్యాటలాడునా? స్త్రీవదనకమలములా దాని యాలయములు? వెండి, బంగారములా? లేక అవి కొనువస్తువులా? ఎచ్చటనుండును? ఆనంద మెచ్చట నివసించును? దానికిని ఒకచోటు కలదు. రైళ్ళు, ఆవిరియోడలు, వాయువిమానములు విద్యుత్తులు మొదలగు సాధనములచే నీరోజులలో ప్రయాణముల బడాయి హెచ్చినది. ఆనందముకూడ నిరంతరము ప్రయాణము చేయుచుండును. దాని ప్రయాణముల నొకింత పరికించెదము.

పసికూనలో ప్రారంభించు నీయానందమును, ఈ మెరుపును తిలకించి చూడుడు. ఈ ప్రపంచములో శిశువునకు పరమానందమును కలుగజేయునది తల్లిచెరగు; తల్లిరొమ్ము. శిశువున కానందస్థానము ప్రపంచములో వేరొకటి లేదు. ఆనందముచేయు ప్రయాణములలో మొదటి మజిలీస్థలము తల్లిచెరగు; తల్లిరొమ్ము. శిశువు తల్లిచెరగుచాటున తన ముఖమునుంచి 'అమ్మా! అమ్మా! నేను ఎక్కడనున్నానో చెప్పుకో! నన్ను కనుక్కో' అని గేలిసేయుచుండును; మహదా

నందము నొందుచుండును. పకపక నవ్వుచుండును. ఇదియే శిశువుయొక్క యాత్మానందము; హృదానందము. ఆపెకు పుస్తకము లర్థరహితములు; ధనము నిరర్థకము. పాలును వీడని శిశువుకు ఫలములు, తినుబండములుకూడ రుచింపవు; ప్రపంచైశ్వర్యమంతయు తల్లిచెరగులోనే దాగియుండును.

ఒక వత్సరము గతించును శిశువుయొక్క యానంద స్థానము మారిపోవును. అది మరియొకవస్తువు నాశ్రయించును. బొమ్మలు, 'పాపాయిలు' 'అబ్బాయిలు' ఇవియే యిప్పు డానందస్థానము లగుచున్నవి. ఈరెండవ మజిలీలో శిశువు తనబొమ్మలతో మురియునట్లు తల్లితోకూడ మురియ జాలదు; ఒక్కొక్కప్పుడు వీటికొరకు కన్నతల్లితోకూడ జగడమాడుచుండును. ఈమంటిబొమ్మలకొరకు! ఈకర్రబొమ్మలకొరకు! మరికొన్ని నెలలు, మరికొన్నివత్సరములు గడచును. ఈ బొమ్మలు, ఈ'పాప'లు వాటి మహిమను గోల్పోవును. వాటిలో యానందము లేదు. అది మరియొక స్థలమును చూచుకొనినది. ఈమూడవమజిలీలో శిశువు కొంచెము పెరిగిపెద్దవాడై బాలుడగుసరికి యానందము పుస్తకముల నాశ్రయించును. ముఖ్యముగా కథలపుస్తకము లానంద సర్వస్వము లగుచున్నవి. ఇక్కడ మనము సామాన్య తెలివితేటలు గల పిల్లవాని విషయమే తీసికొనుచున్నాము. కొందరకు మరికొన్ని వస్తువులు రుచింపవచ్చును. కాని మనము సామాన్యమైన పిల్లవానిసం

గతి యాలోచింతము. ఇప్పుడు వానియనురాగము, ప్రేమ యంతయు కథలపుస్తకములపర మగుచున్నది. బొమ్మలు, 'పాపలు' వాటిసౌందర్యమును కోల్పోయి కథలపుస్తకములు వాటిస్థానము నాక్రమించినవి. ఈపుస్తకము లెంతయందమైనవో! ఎంతమనోహరములైనవో! తిండినైనను కోల్పోవును గాని పుస్తకములను విడడు! కాని ఎంతకాలము! ఆనందము ప్రయాణమును మాత్రము మానదు. ఈ బడిపిల్లకాయ పెద్దవాడై కళాశాలలో ఏయింటరుమీడియటు తరగతిలోనో చేరును. వాని యానంద మిప్పుడు శాస్త్రగ్రంథములమీదకో వేదాంత గ్రంథములమీదకో మారును. ఇట్లు కొంతకాలము గడచును. వానియానందము పుస్తకములమీదనుంచి విశ్వవిద్యాలయములో గొప్పగొప్ప పట్టణముల సంపాదన మీదకు ప్రసరించును. ఇప్పుడు వీని యీకోరికే యానందమునకు ప్రధానస్థాన మగుచున్నది; రాజధాని యగుచున్నది. విశ్వవిద్యాలయములో గొప్పగొప్ప పట్టణములను సంపాదించును. కీర్తికాంతను చేపట్టును. అతను పెద్దయుద్యోగమును సంపాదించును. నెలకు వందలకొలది జీతమును తెచ్చుకొనును. ఇప్పుడు ద్రవ్యార్జనయే వాని యానందస్థానము. ద్రవ్యమును కూడబెట్టుటకే కలలను గనుచుండును. చాల ఐశ్వర్యమును సంపాదించి గొప్పవాడగుటయే యతనికోరిక. ఇట్లు కొంతకాలముద్యోగములో ధనము సంపాదించిన తరువాత నతని యా

నందను మరియొకసమా నాశ్రయింపుము. అదేమి ? దానిని చెప్పవలెనా ? స్త్రీ! స్త్రీ! ఈయువకునకు భార్య కావలెను. ఇతడు భార్యకొరకు తనయైశ్వర్యమును వెదజల్లుచున్నాడు. ఈతని కిప్పుడు తలిచెరగులో సౌఖ్యము లేదు ; బాల్యములో సొంపులేదు ; కథలపుస్తకములు బీరువాలలో భద్రముచేయ బడినవి. ఇతని జపము, ఇతని తపము, ఇతని కలలు......అన్ని యు స్త్రీకొరకే. ఇతడు భార్యకొరకు [illegible] చేయుచున్నా డు. కష్టించి యార్జించిన ధనమంతయు తన యౌవనమునక కిప్పుడు [illegible] స్త్రీకొరకు '[illegible]' [illegible] న్నాడు. స్త్రీలభించునను ఆశతో కొంతకాలము [illegible]నము ననుభవించెను. [illegible] మును సాగించెను. భార్య! భార్య! యని [illegible] నాటి యానంద మిప్పుడు [illegible]. ఆనంద మంతయు భార్యమీదనుండి రాబోవు [illegible] మళ్ళి నది. అతడు సంతానమునుగూర్చి కలలను గనుచుండును. భారతదేశములో వివాహమగుటతోడనే సంతానముకొరకు దేవుళ్ళకు మ్రొక్కుదురు; తీర్థయాత్రలు చేయుదురు; లేహ్య ములు తిందురు ; యోగీశ్వరులనుండి రక్షరేకులను గైకొం దరు ; అష్టకష్టములను పడుదురు ; సర్వప్రయత్నములను చేయుదురు.

ఈయువకుని యానందమంతయు సంతానాగమనము లో నుండును. మనకథలోని పసికూన యిప్పు డానందము యొక్క యానందమజలీలో నున్నాడు. అతని కొక శిశు వుద యించును ఇక వాని సంతోషమునకు మేర లేదు; ఉత్సా హము పొంగిపొరలును; ఒక్కసారి యెగిరి గంతు వేయును; ఉబ్బిపోవును; అతడు భూమిమీదనుండి యెన్ని అడుగులు పైకి లేచునోగదా? అతడు నడువడు; గాలిలో విహారము చే యును; ఈదునేమో! సంతానోదయానంద మీవిధమున పట్టపగ్గములు లేక యుండును. ఈ యారవస్థిలో పసిపిల్ల యొక్క చంద్రవదనదర్శనముతో మనకథలో పెరిగి పెద్దవా డైన పిల్లవానియొక్క యానంద మపారము. ఇదియే దాని యంత్యావస్థ. ఈ యువకుని యుత్సాహ మిక నానాటికి తగ్గి పోవుచుండును. శిశువు పెరిగి పెద్దవా డగుచుండును. వాని యందు పూర్వపుమోహము తగ్గిపోవును. వీని యానంద మిక యీవస్తువునుండి ఆవస్తువు మీదకు, దానినుండి మరియొక దానిమీదకు—యీవిధముగా గంతులు వేయుచుండును.

కాని యీతల్లిచెరగు, బొమ్మలు, పుస్తకములు, ఐశ్వ ర్యము, స్త్రీ, శిశువు లేక యీప్రపంచమున మరేవస్తువైన ను యానందమునకు నిజమైన నివాసములా? యను విష యము నాలోచింపవలసియున్నది. ఈయానందమును మనము సూర్యకాంతితో పోల్చవచ్చును. అదియు యొకచోటనుండి

మరియొకచోటకు ప్రయాణము చేయుచుండును. ఒకప్పుడు ఇండియాలో ప్రకాశించును. ఇంకొకప్పుడు యూరపులో ప్రకాశించును. ఇప్పుడు తూర్పుఅమెరికాలో కన్పించినది. మరికొంచెముసేపటికి పశ్చిమఅమెరికాకు మారిపోవును; మరికొంతసేపటికి జపానులో కాన్పించును; ఈవిధముగా సూర్యరశ్మి యొకదేశమునుండి మరియొకదేశమునకు, యొకస్థలమునుండి మరియొకస్థలమునకు గంతులు వేయుచుండును ఒకచోట నిశీధమైన మరియొకచోట పట్టపగ లగును. కాని ఈ సూర్యరశ్మి యెచ్చ టెచ్చట ప్రకాశించునో యాస్థలములన్నియు, యాదేశములన్నియు దానికి పుట్టినిండ్లు కావు. సూర్యరశ్మికి సూర్యుడే పుట్టినిల్లు అట్లే నిరంతరము ఈవస్తువునుండి ఆవస్తువుమీదకు దానినుండి మరియొకదానిమీదకు ప్రయాణముచేయుచుండు యానందమునకు నిలయము వేరొకటియుండవలెను. అది యెచ్చటనుండి యుద్భవించుచున్నది? దానినిజమైన జన్మస్థానమేది? ఈ యానందభాస్కరుని కొంచెము పరీక్షింపవలసియున్నది.

శిశూదయముతో పొంగిన మనకథలోని పెద్దమనిషిని తీసికొనుడు. అతడు తన ఆఫీసులోనున్నాడు; ఉద్యోగధర్మములతో 'కొట్టుమిట్టు' లాడుచున్నాడు; ఇంతలో నతడొక గంటచప్పుడును వినును. అది ఏమిగంట? టెలిఫోనుగంట. క్షణములో నొక్కగంతువేసి టెలిఫోనుదగ్గరకు పోవును.

కాని ఆసంగ తేదిరో వినకపూర్వమే యతనిహృదయము 'తటతట' కొట్టుకొనుటకు ప్రారంభించును. రామున్న యూప దలు మనస్సును టెలిఫోనుద్వారా ముందుగానే తమఛాయ లను బంపుచుండుననుపామెత సార్థకమగుచున్నది. అతని హృదయ మెప్పుడును యట్లు కొట్టుకొనలేదు; టెలిఫోనును సమీపించి వార్తను వినును. ఇంకేమున్నది: పాప మాత నికి మాట రాదు: మనస్సు మనస్సులో లేదు; ముఖములో కాంతి తగ్గినది; జీవకళపోయినది; వచ్చుచు తనస్థానమునకు వచ్చి చొక్కా, టోపీలను ధరించుకొని గుండుదెబ్బ తిన్న వానివలె ఆఫీసునుండి వెడలిపోయెను; పైయధికారి సెలవు నైనను యడుగలేదు; తనదగ్గరనున్న సేవకులతోనైన పలు కాడలేదు; తనబల్లమీద పడియున్న కాగితములనైన జాగ్ర తచేయలేదు; తోడియుద్యోగస్థులు వెరగుపడి చూచుచుం డిరి; వీధిలోనికి వరుగెత్తుటతోడనే యొకమోటారు వచ్చును అచ్చట నొక టపాబంట్రోతు యాతని కొక యుత్తరము నిచ్చును;

ఆయుత్తరములో నొకసంతోషకరమైన (ప్రపంచదృ ష్టిలో) వార్తయుండెను. ఆతనికొక గొప్పయాస్తి కలసెను. ఒకలాటరీలో 10,000 లభించెను. నిజముగా నీవార్త యత నిని యానందాబ్ధి నోలలాడించవలసినది. కాని, అది యట్లు చేయలేదు. టెలిఫోనులోని వార్త హృదయమును బ్రిద్దలు

చేయుచుండగా ఏవార్తలో యానందమెక్కడ! అతడు ఏమే గొప్పయధికారిని చూడవలెనని నిత్యము కలలను గనుచుండెనో యాతడే యతనిప్రక్క మోటారులో కూర్చుండెను. కాని, మన పెద్దమనిషి యతని కేసి చూడనైనను చూడక పెడమొగమును బెట్టి కూర్చుండెను. ఏస్నేహితురాలితో మాటాడినంత మాత్రముచే తనజీవితము సార్థకమగునని యాతడనుకొనుచుండెనో యామె కూడ వానిప్రక్కనే యుండెను. ఆమె ముఖకమలము సూర్యకాంతుల నీనుచున్నను యతడటు కన్నెత్తిచూడనైనను చూడలేదు; పలకరించలేదు. ఇట్లు తనవీథిదగ్గరకు వచ్చెను. అదంతయు భీభత్సధ్వనులతో నిండియుండెను. దట్టమైనపొగలు ఆకసమున కెగసి సూర్యుని మరుగుపుచ్చుచుండెను; అగ్నిజ్వాలలు మిన్నంటుచుండెను. తనభార్య, తల్లి, అమ్మమ్మ మొదలయినవారందరును రొమ్ములుబాదుకొనుచు యేడ్చుచుండుట నాతడు చూచెను. ఆదావానలము తనగృహము నాహుతిచేయుచున్నది.

అప్పుడతని కింకను యనేకమంది స్నేహితులు కాన్పించిరి. కాని యొక్కటిమాత్రము కాన్పించుటలేదు. తనయానందమునకు రాజధాని, 'ముద్దులగుమ్మ' 'బంగారుబొమ్మ' మాత్ర మక్కడ లేకపోయెను. బిడ్డడెక్కడ? బిడ్డడెక్కడ? యని భార్యను, తల్లిని యందరిని యడిగెను. కాని ఏడ్చువారు, పెడబొబ్బలుపెట్టువారేగాని సరియైన సమాధానము

రాలేదు. చివరకు నిజము తెలిసినది. బిడ్డను యింటిలోనుంచి యెవరికివారే లేచివచ్చిరి. దాయి బిడ్డనుయ్యాలలో జోకొట్టి యువతలకువచ్చెను. ఇంతలో కొంపలంటుకొనెను. ఎవరికివారే ప్రాణములకొరకు పరుగెత్తిరి. వీరిదగ్గర నున్నదని వారు వారి దగ్గరనున్నదని వీరు యూహించుకొని బిడ్డను విడిచివచ్చిరి. బిడ్డయున్నగది యిప్పుడే యంటుకొననారంభించెను. వారందరును రొమ్ములు బాదుకొనుచుండిరి; ఏడ్చుచుండిరి; తిట్టుకొనుచుండిరి; నేలపడిదొర్లుచుండిరి. ఏమిలాభము! 'అయ్యలారా! మాబిడ్డను బ్రతికింపుడు. మాభాగ్యమునంతను యిచ్చివేసెదము ఏమికావలసిన నదియే యిచ్చెదము! ఇకముందు పదేళ్ళ వరకు మేము గడించు సంపాదనంతయు మీకిచ్చివేసెదము! మాబిడ్డను బ్రతికింపుడు! అని యజమాని, భార్య, తల్లి, స్నేహితులు అందరును గోలపెట్టసాగిరి. బిడ్డకొరకు సర్వమును త్యజించిరి. ఏమిపోయినను సరే బిడ్డ బ్రతికిన చాలును. ముద్దులబిడ్డడే స్వర్గము. కాని సహజముగా యీబిడ్డడే యానందమునకుపుట్టినిల్లా? ఆనందసర్వస్వమా? లేక నది మరియొకచోట పుట్టుచున్నదా? సర్వమును శిశువుకొరకు త్యజించబడుచున్నది. ధనము నైశ్వర్యము, భాగ్యము, ఆశిశువుకొరకునిప్పులో దూకుటకు సాహసించువారి జీవితములు—ఇవన్నియు శిశువుకొరకాహుతి చేయబడుచున్నవి! కాని యీశిశువుమాత్రము మరియొకదానికొరకాహుతి చేయబడుటలేదా? అయినచో

నావస్తువే యానందమునకు నిజమైన జన్మస్థానము కావలెను; అదియేది? ఇన్ని 'తంతులు' జరిగినవి. కాని వారిలో నొక్క రును నిప్పులోనికి దూకలేదు. ఆత్మత్యాగమును చేయలేదు. ఆత్మకొరకు శిశువును త్యాగముచేసిరి గాని శిశువుకొరకు తమ్ము త్యాగముచేయజాలకపోయిరి, శిశువుకొరకు కన్నతలిని త్యజించిరి. తమకొరకు శిశువును త్యజించిరి.

ఆనందములకెల్ల యానందమైన శిశువులో నిప్పుడా నందములేదు. శిశువులో నంతయందచందములు, యానం దము కలుగుటకు కారణ మేది? మన యాత్మనుండుద్భవించు యాత్మ భాస్కరప్రసాదము నది బడయుటే దీనికి కారణము కేవల శిశువే పరమానంద స్వరూపమైనయెడల నది శాశ్వత ముగా నిలిచిపోవలసినది. అట్లుండుటలేదు. ఆభాస్కరుడు మనయాత్మలోనే యున్నాడు.

ఇక్కడ మన మానందనిలయమును సమీపించితిమి; దానికి కొంచెముదగ్గరగా జేరితిమి. కేవల శిశువుకొరకే మన కాత డంత ప్రియతముడుగా నుండుటలేదు! ఆత్మకొరకే యాతడు ప్రియతముడగుచున్నాడు. భార్యకొరకే మనము భార్యను ప్రేమించుటలేదు; భర్తకొరకే భర్తను ప్రేమించు టలేదు. ఆత్మకొరకే భార్య నంతగా ప్రేమించుచున్నాము. ఆత్మకొరకే భర్తపై నంతప్రేమ కలుగుచున్నది. ఇదియే పర మసత్యము. 'మేము దానిని ప్రేమించుచున్నాము, దీనిని

ప్రేమించుచున్నాము' అని ప్రజలు చెప్పుచుందురు. ఇది నిజముకాదు. ఆత్మకొరకే మనము భాగ్యమును కోరుదుము. కాని భాగ్యముకొరకేకాదు. ఒకప్పుడు 'ముద్దులమిఠారి' యైనభార్య భర్తకు ప్రయోజనములేనిచో 'విడాకు' లిచ్చివేయబడుచున్నది. ఒకప్పుడు 'నవమన్మథు'డైనభర్త భార్యకు నిష్ప్రయోజనమైనయెడల త్రోసివేయబడుచున్నాడు. ధనము నిరుపయోగమైనయెడల నదత్యజింపబడుచున్నది. నీరోచక్రవర్తియేమిచేసెను? ప్రపంచములోనికెల్ల నతిసుందరమైవరోమకపట్టణ మతనికి నిరర్థకము, నిష్ప్రయోజనముగా కాన్పించెను. దవానలమునినయతనికి బహుప్రీతి. అతడొకపర్వతశిఖరము నధిష్ఠించి రోమ పట్టణమునంతయు నొక్కసారి యంటించమని స్నేహితులకాజ్ఞాపించి యాదవానల వైభవము నతిసంతోషముతో చూరగొనెను. పట్టణమంతయు హాహాతియగుచుండ నతడు పిడేలువాయించుచుండెను.

నేనొక చిత్రచరిత్రను కండ్లారజూచితిని. ఒకప్పుడు గంగానది పొంగనారంభించి ప్రవాహ మంతకంతకు వృద్ధికాజొచ్చెను. ఒక చెట్టుకొమ్మలమీద చాలకోతులు కూర్చొనియుండెను. ఒక యాడకోతి తనపిల్లలతో పైకొమ్మలకెక్కి కూర్చొనెను. ప్రవాహమంతకంతకు హెచ్చి చెట్టంతయు మునిగి యాకోతిని సమీపించుచుండెను. పైకెక్కుటకిక కొమ్మలు లేవు. పిల్లలు తల్లినంటిపెట్టుకొనియుండెను.

నీరంతకంతకు హెచ్చుచుండెను. ఆతల్లి యొకపిల్లను కాలిక్రింద పెట్టెను. ఇంకను నీరు హెచ్చుచుండెను. వరుసగా మరి యొకపిల్లను మూడవపిల్లనుకూడ నాకోతి నిర్దాక్షిణ్యముగా కాలిక్రంద త్రొక్కి-పెట్టి యాత్మరక్షణ గావించుకొనెను. చూచితిరా! మనకుపయోగించినంతవరకే వస్తువులుగాని, మనుష్యులుగాని ప్రాణతుల్యులగుదురు. మన కనర్థము వాటి ల్లునేని వారినందరిని యాక్షణమే త్యజింతుము.

కనుక యానందనిలయము మనయాత్మలోనే యిమిడి యున్నది. అదియెక్క-డనున్నది? మనశరీరమునంతను మోసి కొనుపోవు పాదములందున్నదా? లేదు. అట్లయిన కాళ్ళే మనకు ప్రపంచమంతటిలోను ప్రియతమములు కావలెను. బాహ్యవస్తువులకంటె ప్రియమైనవైనను నవి చేతులంత ప్రియములుగావు. చేతులా యానందమునకు జన్మస్థానము? కండ్లా? ముక్కా? శరీరమంతయునా? కాదు. కాదు మాటి మాటికి మనశరీరము మారుచునే యున్నది. కొన్నియేండ్లలో శరీరములోని ప్రతియణువును నూతనయణువునకు స్థానము నిచ్చుచున్నది. బుద్ధి, మెదడు, మనస్సు—ఇవియా యానంద నిలయములు? ఇంతకన్న ప్రియమైనవి మనకున్నచో నివియె ట్లగును? ప్రాణమంత తీపైన వస్తువేదైన కలదా? చనిపోవుట కొప్పుకొనెదవా లేక మతితప్పిన పిచ్చివానివలె జీవించుట కొప్పుకొనెదవు? యని యెవరినైనను యడిగి చూడుము!

బుద్ధిని, మెదడును, మనస్సును అన్నిటిని త్రోసివేసి ప్రాణములను నిలుపుకొనుటయే యత డిచ్చపడును. అయితేయీ వ్యక్తి ప్రాణమే, జీవితమే యానందభాస్కరమా ? కాదు ! కాదని వేదాంతము ఘోషించుచున్నది. వ్యక్తియొక్క ప్రాణముకూడ యానందనిలయము కాదు. మనయానందస్థానము, మనస్వర్గము యింకను పైనున్నది. అదియెచ్చటనున్నది ?

ఒకయువకుడు చనిపోవుచుండగా రాముడు చూచెను. విషరోగముచే నత డపరిమితబాధ నొందుచుండెను. మొదట పాదములలో బాధ ప్రవేశించెను. అప్పుడంతగా బాధలేదు. కాని క్రమముగా బాధహెచ్చి శరీరము 'కొంకరలు' వోజొచ్చెను. బాధ మోకాళ్ళకు కడుపుకు యెగ ప్రాకి హృదయమునకు చేరుటతోడనే వాని ప్రాణము పోయెను. అతడు చనిపోవుచు 'అయ్యో! నన్నీ జీవిత మెప్పుడు వీడునోగదా! నన్నీప్రాణము లెప్పుడు విడిచిపెట్టునోగదా!' యని విలపించును.

ఇక్కడ ప్రాణముకంటె యుత్కృష్టమైనదికూడ మనకొకటి కాన్పించుచున్నది. 'నాజీవితము,' 'నాప్రాణము' అనువస్తువు వాటికంటె పైనుండునది, వాటిని కలిగియుండునది మరొకటికలదు; ప్రాణముకంటె తీపైన వస్తువిదియే. ఈ ప్రాణములు, ఈజీవితము ఈవస్తువున కుపయోగము లేనప్పుడివికూడ త్యజింపబడినవి. అన్నిటికంటెను తీపైన వస్తువు,

పరమానంద ధామ మిదియే. ఇదియే నీలోని నిజమైన యాత్మ. కాళ్ళకంటె చేతులు, వాటికంటె కండ్లు, వాటికంటె మనస్సు బుద్ధి, యంతకంటెను ప్రాణము యీ విధముగా యొకదాని కన్న నొకటి యివి నీనిజాత్మను సమీపించినకొలది యెక్కువ ప్రియతమములగుచుండును. ఈ కారణముచేతనే యెక్కువ దానికొరకు తక్కువది త్యజింపబడుచున్నది. ఆత్మకొరకన్ని యు త్యజింపబడుచున్నవి. పొరుగువారి బిడ్డకంటె తనబిడ్డ యే ప్రతివానికిని యెక్కుడు రమ్యముగా నుండుటకు కారణ మేమి? 'నాయొక్క పిల్లవాడు' అని నీ వెవ్వరిని పిలుచుచు న్నావో వానిని నీవు నీనిజాత్మయను బంగారముతో పూత పెట్టితివి; కనుక నీకంత ప్రియముగా నున్నాడని వేదాంతము చెప్పుచున్నది. నీవు వ్రాసిన పంక్తియొక్కటి యున్నపుస్తకము ప్లేటోమహాశయుని గ్రంథముకంటెకూడ నీకు మిన్నగా కాన్పించును. ఎందుచేత? నాపుస్తకము అని నీవు పిలుచు దానితో నీయాత్మ ప్రకాశించుచున్నది. నీయందున్న స్వర్గము దానిలో ప్రకాశించుచున్నది. నీస్వర్గము నీయానందధామ ము నీలోనే యున్నది. ఆహా! ఆనందముకొరకు మరియొక చోట వెతుకుట యెంత యన్యాయము!

ఒకప్రియుడు తనప్రియురాలికొరకు శుష్కించుచు చుండెను. వానిశరీర మస్థిపంజరమై మాంసమంతయు హ రించెను. ఒకనాడు రాజుగారి దర్బారున కాతడుతీసికొని

రా బడెను. ఆతనిప్రియురాలుకూడ వచ్చెను. రాజామెయం దవికారరూపమును జూచి యనేకమంది యప్సరసలను తెప్పించి వానిని వీరిలో నీయిష్టవచ్చినవారిని వరించుమనెను. "రాజా! రాజా! ఇంతమూర్ఖుడవు గాకుము! ప్రేమ మనుష్యుల సంధులను జేయును. రాజా! నీకు చూచుటకు కండ్లు లేవు! ఈకండ్లతో నాప్రియుని చూడుము. అప్పుడామె యవికారముగనుండునో యందముగానుండునో నాతో చెప్పుము" అని యతడు చెప్పెను. ఈప్రపంచములోని మోహములకిదియే రహస్యము. నీవే నీదృష్టిచేతనే ప్రపంచములోని వస్తువులన్నిటిని రమణీయములుగా, మనోహరములుగా చేసికొనుచున్నావు. నీకళ్ళతో దానినిచూచి నీ తేజస్సునే దానిపై బరపి దానిని మోహించుచున్నావు. గ్రీషియను పురాణములో ఎకోయను నామె తనప్రతిబింబమునే వరించును. మనమోహములన్నియు నట్టివే! అవన్నియు మనయాత్మప్రతిబింబములే; మనలోని స్వర్గప్రతిబింబములే; మనఛాయలే. ఆహా! మననీడకొరకు మనము పరుగెత్తుటెంత యన్యాయము?

ఒకశిశువు అప్పుడే పాకుటకు మొదలుపెట్టెను. దాని నీడ నాశిశువుచూచి యది వింతవస్తువని భ్రమించి దానితలను పట్టుకొనుటకు నీడకేసి ప్రాకెను. నీడకూడ ప్రాకుటమొదలిడెను. శిశువు వెళ్ళినకొలది నీడకూడ ప్రాకుచుండెను.

పిల్లనీడ దొరకనందున వేడిచిక్కడిపోయెను. నీడకూడ దాని ననుసరించెను. పిల్లలేచి మరలనీడకొరకు ప్రాకుచుండెను. కాని యది దొరకుటలేదు. ఇంతలోతల్లివచ్చి దయదలచి పిల్లనెత్తి మీదచెయిపెట్టించెను. ఆనీడయొక్క తలకూడ, పట్టుబడెను. నీతలను పట్టుకొంటివేని నీనీడనుకూడ పట్టుకొందువు. స్వర్గ నరకములు రెండును నీలోనేయున్నవి. ఆనందము, శక్తి, జీవితము, కోటిజన్మస్థానములు నీయందేకలవు. ప్రకృతియొక్కయు మనుష్యులయొక్కయు జాతులయొక్కయు భగవంతుడు నీ యందేయున్నాడు. ఓ ప్రపంచవాసులారా ! దీనినాలకింపుడు ! దీనినాలకింపుడు! ఈవార్తను సౌధాగ్రములనుండి ప్రతిపట్టణవీధులలోను, రహదారులలోను చాటింపవలసియున్నది. నీకేదేని కావలసినయెడల దానికొరకు ప్రాకులాడకుము ! నీలోనికే పొమ్ము ! నీయాత్మను దర్శించుము! దీనిని నీవు గుర్తించితివేని యీప్రపంచములోని మోహాములన్నియు, సౌందర్యమంతయు, రమణీయవస్తుజాలమంతయు, నక్షత్రాదిగ్రహములుకూడ నీప్రతిబింబములే! నీ నీడలేయని నీవుగుర్తెరుంగగలవు. అయ్యో ! ఎంతయజ్ఞానము ! గాలిలో కలియు స్తోత్రపాఠములకొరకా జీవితముల నమ్ముకొనుట ! పుష్పములనమ్మోట కట్టెలను కొనుటకా ! ఆత్మ నర్పించి క్షణ భంగురములగు బుద్బుదములవా యాచించుట.

ఒకముదుసలి సూదెను తనయింటిలో జారవిడిచి వీధిలో వెతుక నారంభించెను. ఒకపెద్దమనిషి నీవు దేనికొరకట్లాతురములో వెతుకుచున్నావని యామె నడిగెను. నా సూదెకొరకని యామె చెప్పగా నీవు దాని నెక్కడపోగొట్టుకొంటివని యాత డడిగెను. నాయింట పడిపోయినది. దీపమును వెలిగించుకొనజాలని పేదను కనుక దానికొరకు వీధిలో వెతుకుచున్నానని యామెచెప్పెను ఇంటపోయిన దానికి వీధిలో వెతుకుటయట! ఎక్కడనో వెతుకవలెను గదా! కనుక వీధిలో నెందును వెతుకకూడదు.

సరిగా దీనినే మన మాచరించుచున్నాము! స్వర్గధామము నీయందే యున్నది. ఆనందనిధి నీయందే యున్నది. వైకుంఠము నీయందే యున్నది. కాని దానికొరకు వీధులలోని వసువుల నాసించుచున్నావు! దానికొరకు విషయాన్వేషణముతో ప్రొద్దుబుచ్చుచున్నావు! ఇదియే జ్ఞానమనుకొనుచున్నావు!

ఒకపట్టణములోని నగరాధ్యక్షుడు రాజవైభవముతో నొకవిందును జేయుచున్నాడని యొకపిచ్చివాడు పట్టణమంతయు తిరిగి బాలురనందరను యాహ్వానించెను. అందరును వెళ్ళిరి. కాని విందేమియు జరుగలేదు. పిల్లలందరును తెల్లబోయి నవ్వుకొనుచుండిరి. ఈగమ్మత్తంతయు నసత్యమని తెలిసియుకూడ నీవేల వచ్చితివని వా రాపిచ్చివాని నడిగిరి.

వేమో ! ఇదంతయు నిజమయినయెడల యీవిందును నే నేల పోగొట్టుకొనవలెనని వచ్చితినని యాత డనెను.

ఈ ప్రపంచములోని వస్తువుల నన్నిటిని తమయూహా ప్రపంచము చేతను, యాశీర్వచనముల చేతను స్వర్గోపములుగా చేసికొని మనకథలోని పిచ్చివానివలె మోసపోవుచున్నారము.

నీలోని స్వర్గమును గుర్తించుము. సర్వమును, అన్నికోరికలును, యీడేరగలవు. అన్ని బాధలును, అన్ని దుఃఖములును యుపశమించును.

మానవభ్రాతృత్వము.

మానవులందరును సోదరులు ! మానవలోకములో యేకత్వముగాని భిన్నత్వము లేదు ! ప్రతివాడును, అందరును ఒకటే ! ఒకటే ! అందరును సోదరులే ! ఒక్కసారి మీమనస్సుల నీభ్రాతృ భావముపై కేంద్రీకరించుడు ! ఇది మెట్టవేదాంతముగాదు ! శ్రీరంగనీతి కాదు ! ఇది యనుభవైకవేద్యమైన విషయము ! బ్రహ్మానందము నొసగూర్చు విషయము ! ఆహా ! ఈ ప్రపంచవాసు లందరును నాయాత్మయే ! నేనే ! అని మనము భావించునపుడు కలుగుసంతోష మపరిమితము కదా ! అగర్భశ్రీమంతులైన మహాదైశ్వర్యవనంతకుమారులును, శేముషీధురీణులును- వీరందరును నేనే! యనుకొనుటలో నెంతయానందము కలదు ! ఇట్లు భావించుము ; మననముచేయుము. ఇట్టిసాధన యద్భుతఫలితముల నిచ్చును. ఈ శరీరము

నీదియని నీ వనుకొనుచున్నట్లే ఈ యన్నిశరీరములును నీవే యని భావించి యీ తత్త్వమున గ్రహించుట మొదలిడితివేని నాదియని నీ వనుకొను శరీరము నీయాజ్ఞలను, నీకోరికలను నెల్లు శిరసావహించునో, నీచేతులు, నీకాళ్ళు మొదలైన సర్వావయవములును నీకోరికల ప్రకార మెల్లునడుచునో యట్లే నీమనస్సును, నీశక్తులను యీ యేకతత్త్వముపై కేంద్రీకరించితివేని యీ ప్రపంచములోని శరీరములన్నియుకూడ నీకోరికలప్రకార మేనడుచును; ప్రవర్తించును. ఇది యనుభవముచే గ్రహింపదగిన పరమసత్యము. దీనిని ప్రతివాడును యనుభవముచే పరీక్షింపవచ్చును రుచిచూడవచ్చును; ఇది శుష్కవాదము కాదు; ఆకాశసౌధము కాదు. నీశరీరమెంత సత్యమైన విషయమని నీవనుకొనుచున్నావో యిదియు నంత సత్యమే. ఇది పరమసత్యమేయైనను నాదముకొరకిదియనంభవమని యొప్పుకొనినను కూడ నీయేకత్వమును గ్రహించుటవలన యొక సద్యఃఫలితమును నీవనుభవించెదవు. ఐశ్వర్యముకొరకు, ధనముకొరకు ప్రజలు విచారించెదరు; క్లేశపడెదరు. వారికి తోటలు కావలెను; మేడలు కావలెను. భూములు మొదలైనవి తమవని యనిపించు కొనవలెను. ఎంతవిచారకరమైన యాలోచన! ధనవంతుల తోటలలోనికి లేక పబ్లికుతోటలలోనికి పోయి గంటలకొలది కూర్చొని యాతోటగల ధనికు లెంతగా యానందింతురో యంత

గానే మనమును యానందించకూడదా? తనదని యనుకొను యజమాని యాతోటలలోని పుష్పములను, ఫలములను నాలుగుకండ్లతో చూచునా? వాడుమాత్రము నాటన్నిటిని రెండుకండ్లతో జూచుటలేదా? ఆతోటలలోని పికధ్వనులను, శకుంతగానములను మీవలె రెండుచెవులతో మాత్రమేకదా వాడును వినునది! అట్లయిన నాతోటను కలిగియుండవలెనన్న కోరికేల? మీ కేలయుండవలెను? ప్రపంచములోని తోటలన్నియును, శరీరములన్నియును నీవేయని భావించుము; గ్రహించుము. అన్ని యమోఘశక్తులును, అన్ని కుశాగ్రమనోబుద్ధులును నీవే! ఇట్లు మననముచేయుము. ఇట్లు భావించుచుండుము. ఈభావమెంతమాత్రమును యస్వాభావికముగాదు, జీవితములో యుత్తమాదర్శములను గ్రహించుటకు నీ విన్నియో సుగుణములను సాధించనక్కర లేదా? అవన్నియును నీకు ప్రయోజనములే కాని అన్నిశరీరములును నీవే, అందరును ఒకటేయను పరమసత్యమును గ్రహించుట యన్నిటికంటెను శ్రేయస్కరము. అన్నిశరీరములును నీవే! అందరును ఒకటే! దీనిని బాగుగా భావనచేయుము భావనచేయుము!

రషియా చక్రవర్తిగాని, ఆంగ్ల సార్వభౌముడుగాని, వీధులలో మిన్నంటునట్లు స్తుతింపబడుచు బోవునపుడు వారినిచూచి యసూయపడకుము; కించిత్తైనను భయప

డకుము. ఆ రాజదర్జాయంతయు నీదైనట్లు యనుభవించుము! "నేను దానినే, మరేమియునుగాను" ఇట్లు నీవు భావించుట మొదలుపెట్టినచో నీయనుభవమే అందరును ఒక్కటేయనుసంగతిని నీకు హృద్గతము చేయగలదు. ప్రతిశరీరము, నీకంఠము, నీకాళ్ళు, నీచెవులు యగును. నీశరీరమే యగును. మానవులందరును సోదరులు! తర్కము దీనిని ఋజువు చేయుకపోవచ్చును. శాస్త్రము దీనిని ఋజువుచేయుకపోవచ్చును. వేదాంతము దీనిని ఋజువుచేయుకపోవచ్చును. కాని యిది సత్యము; అనుభవైకవేద్యమైన విషయము. దీనినియనుభవము ఋజువుచేయగలదు.

నేను కొన్నితార్కాణములను మీకు చూపించెదను. మానవభ్రాతృత్వము అను పదముకూడ సరియైనదికాదు. విశ్వైకమానవభ్రాతృత్వము. ఇదికూడ సరియైనదికాదు. భ్రాత యనుటతోడనే కొంతభిన్నత్వము ధ్వనించుచున్నది. భ్రాతలుకూడ తమలోతాము కలహించుచుందురు. ఇక్కడ భిన్నత్వమున కెంతమాత్రమును యాస్పదమే లేదు. ఏకత్వము, విశ్వమానవైకత్వము. ఇవియే సరియైన పదము.

కంటికి కాన్పించని యాత్మనుగురించి మాకు మెట్టపం చాంగములను చెప్పకుడు అని మీ రనవచ్చును. నేను దానినిగురించి మీకు చెప్పబోను. అక్కడ మనమందరమును నొక్కటే! ఆత్మలన్నియు నొక్కటే యని యొప్పుకొనితీర

వలెను. స్థూలమైన శరీరమును గూర్చియే యాలోచింతము. శరీరములుకూడ మనమందరమును యొక్కటేయని చెప్పుచున్నవి. మనస్సులుకూడ మనమందరము యొకటేయని చెప్పుచున్నవి. భావములలోగూడ మనమందరమును యొకటేయని యాధునిక శాస్త్రములు రుజువుచేయుచున్నవి. శారీర, మానసిక, భావావేశరంగములలోకూడ మనమందరమును ఒకటే. మీ నిత్యజీవితములలో మీ రీయేకత్వసిద్ధాంతముపై జీవించరేని మీరు పరమసత్యమునకు విరుద్ధముగా ప్రవర్తించుచున్నారనుట నిశ్చయము. న్యాయవిరుద్ధముగా నడుచుచో మనము శిక్షింపబడుచున్నారము. అట్లే యీభ్రాతృత్వమునకు, యీయేకత్వమునకు విరుద్ధముగా నడుమటచేతనే ప్రపంచములోని దౌర్భాగ్యము, బాధ, క్లేశము, దుఃఖము మొదలగునవన్నియు జనించుచున్నవి.

మీశరీరములన్నియు నొకటే! ఇది యెట్లగును? ఈశరీరమిక్కడనున్నది. ఆశరీరమక్కడనున్నది. రెండును ఒకటియెట్లగును? సముద్రములో నొకకెరటము యిచ్చట మరొకకెరటము మరియొకచోట కాన్పించును. అవి వేరువేరుస్థలములలో నున్నట్లు కాన్పించును. ఒకటి పెద్దది ఒకటి చిన్నదిగా కాన్పించవచ్చును. కాని ఆరెండును ఒకే నీటిలో పుట్టుచుండుటచే రెండును ఒకటే ఈకెరటములలో మనకు కాన్పించునది యొకేసముద్రము. ఈ కెరటములలో యిప్పు

దున్న నీరు మరికొంచెము సేపటికి మరియొక కెరటములో నుం డవచ్చును. మనశరీరములుకూడ యీకెరటములవంటివే. ఇప్పు డీశరీరములోనున్న పదార్థమే మరికొంచెముసేపటికి మరియొక శరీరమగుచున్నది ఇంతేకాదు. ఇప్పుడు మీరు రామునిశరీర మని పిలుచుచున్న యీశరీరములోని ప్రతియ ణువుకూడ యీజీవితములోనే మరియొకశరీరమగుచున్నది. ఉచ్ఛ్వాసనిశ్శ్వాసములు దీనిని రుజువుచేయుచున్నవి. మన ము గాలిలోని ప్రాణవాయువును (Oxygen) పీల్చి విషవా యువును (carbon dioxide) విడుచుచున్నాము. ఈవిషవా యువును చెట్లు పీల్చి ప్రాణవాయువును విడిచివేయుచున్నవి. ఆప్రాణవాయువునే మనము మరలపీల్చి విషవాయువును విడు చుచున్నాము. దీనిని మరల చెట్లు పీల్చుచున్నవి. ఇట్లు మన ము చెట్లుకుకూడ సోదరులమే యగుచున్నాము. అవి మనకు ప్రాణము నిచ్చుచున్నవి. మనము వాటికి ప్రాణము నిచ్చు చున్నాము.

ఇంతేకాదు. నీవు గాలిలోని ప్రాణవాయువును పీల్చి దానిని విషవాయువుగా మార్చితివి. దానిని చెట్లుపీల్చి ప్రాణ వాయువుగా మార్చుచున్నవి. ఆప్రాణవాయువునే మరియొ కడు పీల్చుచున్నాడు. ఇంతకుమునుపు నీయూపిరితిత్తులలో నున్న గాలి మరికొంచెముసేపటి కింకొకని యూపిరితిత్తులలో ప్రవేశించుచున్నది. మనమందరమును ఒకేగాలిని పీల్చుచు

న్నాము. కనుక మనము పీల్చు గాలికి సంబంధించినంతవరకు మనశరీరము లొకటేయని తేలినది. మనమందరమును ఒకే భూమిమీద నివసించుచుండుటచే నొకేసూర్యచంద్రవాతావరణములచే మన మావరింపబడియున్నాము. మనము శాకములు, ఫలములు, మాంసాదులు మొదలగునవి తినుచున్నాము. అవి కొంతవరకు మనశరీరము లగుచున్నవి. కొంత మలరూపమునపోయి తిరిగి ఫలములు, శాకములు మొదలగు నవి యగుచున్నది. ఇవి తిరుగ మరియొకని కాహారమగుచున్నవి. మనము విసర్జించినదే మరియొకనిశరీరములో ప్రవేశించుచున్నది. ఇట్లు మనపదార్థమే కొంచెముసేపులో మరియొకరి దగుచున్నది. మీశరీరములను భూతద్దములతో చూచెదరేని యతిసూక్ష్మమైన జీవములు పైకివచ్చునట్లు మీకు కాన్పించును. అట్లే మీశరీరములలోనికికూడ పోవుచుండు సూక్ష్మజీవులును కాన్పించును. ఇక్కడ నిరంతరము నీనుంచి బాహ్యమునకును బాహ్యమునుండి నీలోనికిని జీవప్రచారము జరుగుచున్నది. ఇప్పుడు నీలోనున్న జీవములు మరికొంచెముసేపటికి మరియొకనిలో ప్రవేశించుచున్నవి. మీశరీరములన్నియు నొకటేయని పదార్థశాస్త్రము చెప్పుచున్నది. ఈజీవప్రచారమెట్లు జరుగుచున్నది? నీలోని సూక్ష్మజీవులు మరియొకనిలో యెట్లు ప్రవేశించుచున్నవని సందేహము తోచవచ్చును. చూడుము: వాసన యెట్లు కలుగుచున్నది? మనము వాసనచూచు

వస్తువులనుండి సూక్ష్మజీవులు బయలుదేరివచ్చును. పుష్పములు సువాసనచేయుటకు కారణము వానినుండివచ్చు సూక్ష్మజీవులే యని సూక్ష్మశాస్త్రములు రుజువుచేయుచున్నవి. ఇక్కడ మనముందు శరీరములను చూచుచున్నాము. అవి వాసనచేయుటలేదా? అవి వాసనచేయుచునేయున్నవి. మాంసశరీరములు మాంసపువాసనవేయును. కుక్కలు మనలను సులభముగా పసికట్టును. మనశరీరములనుండి సూక్ష్మజీవులు పైకివచ్చుచుండుటచే గనుకనే కుక్కలు మనలను పసికట్టగలవు. అనగా మనశరీరములలోనుండి సూక్ష్మజీవులు యితరుల శరీరములలోనికిని వారిశరీరములలోనుండి మనశరీరములలోనికిని యెప్పుడును వచ్చుచు పోవుచున్నవి. ఇక్కడ మనముందరము ఒకటేకదా! మన మొకేశరీరమును కలిగియున్నాము. అట్టివాసనచే యుండుట భావించుము; భావించుము. ఒకడు జ్వరముతో బాధపడుచుండును. వానిగదియందియు జ్వరపువాసనవేయును. ఒకడు కలరా, మశూచి, ప్లేగు మొదలగు నంటువ్యాధులచే బాధపడును. ఆరోగ్యము చెడ్డపట్లవారలకు కూడ ప్రసరించును. దీని యర్థమేమి? ఆశరీరమునుండివచ్చు జీవరాసులు మనశరీరములలో ప్రవేశించును. అందుచేతనే ఆరోగములు మనకు వచ్చును. ఒకనికి రొంపపట్టును; వాని దగ్గరనున్న వానికికూడ రొంప ప్రారంభించును. ఒకడు క్షయతో బాధపడుచో వానిదగ్గరనున్నవానికి కూడ క్షయ సంభవిం

చును. ఆత్మసంగతి యటుండ శారీరకముగా వీరా రందరును రొకటేయని యిదంతయును రుజువుచేయుట లేదా? ఇక్కడ వీరా రోకవిషయమును జ్ఞాపకముంచుకొనవలెను. ఒకడు రోగియైనచో దాని కతడే బాధ్యుడు. అతని యజ్ఞానమే దానికి కారణము. అతడు తత్ఫలితముగా తానే బాధపడుచున్నను ప్రపంచమున కంతకును కూడ యతడు త్తరవాది యగుచున్నాడు. అతడు తన జ్వరకీటకములను ప్రపంచమంతకును పంపుచున్నాడు. నేను రోగినగుటకు నా కెంతమాత్రమును హక్కులేదు. నేను బాధపడుటేకాక నేను దీనికి ప్రపంచమున కంతకును బాధ్యుడ నగుచున్నాను. కనుక ప్రతివాడును తనశరీరము విషయమై తగినంతశ్రద్ధను తీసికొనవలెను. రోగము శారీరకమేగాక నైతికముకూడ యగుచున్నది. కనుక యారోగ్యమును, బలమును చేకూర్చుకొనుటకు నీ విధాయిక కృత్యము. నీ వేదైనను తినునపుడును త్రాగునపుడును ప్రపంచకళ్యాణమునకు నీవు బాధ్యుడ వనుసంగతిని జ్ఞాపక ముంచుకొనవలెను. అమితముగా త్రాగుట, తినుట యెంతమాత్రము కూడదు.

ఇక నారోగ్యవంతులు రోగులవిషయమై యెట్లు ప్రవర్తించవలెను? వారికి సేవజేసి వారిని నిరోగులను జేయవలెను. ఇది వారి నుద్ధరించుటగాదు. వారికి మేలుచేయుటగాదు. మానవలోకముకొరకు, సత్యముకొరకు, నీకొరకు, ప్రపంచముకొరకు నీ వనారోగ్యవంతులకు సేవచేయవలెను.

చూచితిరా! వేరువేరుగా యున్నవనుకొన్న మనశరీరము లెట్లు రొకదానివలన నొకటి బాధపడుచున్నవో! సమానాస్థిమాంసములచే పవిత్రబంధనములు గలిగిన మానవులందరును శారీరకముగా నొకటే! ప్రతియేడువత్సరములకును శరీరతత్వమంతయు పూర్తిగామారిపోవునని వైద్యులు రుజువుచేయుచున్నారు. ప్రతియణువును నూతనయణువునకు స్థానము నిచ్చుచున్నది. అట్టి నిరంతరపరివర్తనము నొందు యణువులు నీవియని యనుకొనుటకు నీ కెట్టిహక్కు కలదు? ఈశరీరము నాదని నే నెట్లుచెప్పుకొనగలను? ఏడువత్సరముల క్రిందట నాదైన శరీర మిప్పు డెవరిదోకదా! పదునాలుగేండ్లక్రిందట నాదైన శరీర మిప్పుడు దేని నలంకరించుచున్నది? అనేకమందిని. కనుక నీ దనుకొను నీశరీర మందరిదని యనిగుర్తించుము. ఇట్లెప్పుడును భావించుచుండుము. శారీరకముగాకూడ మనమందరమునొకటే! ఒకటే! ఇక మానసికక్షేత్రమును చూడుడు. నీ శిరోజములు పెరుగుచున్నవి; రక్తనాళములగుండ రక్తము ప్రవహించుచున్నది. ఇట్లు వాటికి పోషణనిచ్చుచున్నశక్తియేది? నీశిరోజములను, నీరక్తనాళములలోనిరక్తమును పోషించు శక్తియేకదా నీసోదరులకును మనందరకును ప్రాణాధారమైనశక్తి! నీజీర్ణకోశములో నుండి నీయన్నమును జీర్ణింపజేయు శక్తియేకదా యితరులకుకూడ పోషణనిచ్చుచున్నది! ఈసత్యము నొక్కసారి మీ మనోఫలకమున

చిత్రించుకొనుము! ఈశక్తిని భావనచేయుము! ఆహా! ఏమి చిత్రము! నే నెవరను? ఈ యన్నిపనులను చేయుశక్తిని నేనేగానా? నేనే యాశక్తినైనచో నాకో భిన్నత్వమున కాస్పద మెక్కడ? అన్నిశరీరములలోను నే నొక్కడనుగా నే యున్నాను. ఈ యన్నిశరీరములను నియమించి పాలించుచున్న పరమశక్తిని; అవినాశి యగు పరమశక్తిని; అనిర్వాచ్యమగు పరమశక్తిని, యభిన్నమగు పరమశక్తిని నేనే! నేనే! దీనిని గ్రహించుము! దీనిని భావించుము! ఇక్కడకూడ మన మందరమును ఒకటే! భిన్నత్వము లేదు! భిన్నత్వము లేదు! నీదని నీవనుకొనుచున్న శరీర మాకలిచే శోషించునపుడు నీ వేల దుఃఖించెదవు? పూర్తిగా తిండియున్న శరీరములన్నియుగూడ నీవే కావా? నీదని నీవనుకొనుచున్న శరీరము రోగభూయిష్ఠమగునేని నీ వేల విచారించెదవు? ఆరోగ్యసంపద్వంతమైన శరీరములన్నియు నీవే! దీనిని గ్రహించుము! ఈ సత్యమును జీర్ణింపజేసికొనుడు! ఇతరులయెడల నీధర్మమేది? నీ వెట్లు వారిని చూడవలెను? వారు రోగులైనపుడు నీవు నీశరీరవ్రణముల కెట్లు చికిత్స చేసికొందువో యట్లే వారికిని చేయుము. నీ వితరులనుగూర్చి యోజించుచుండవలెను. సుఖదుఃఖములలోను కష్టనష్టములలోను వారి ననునయించవలెను. వారి నుద్ధరించవలెను. ఇక నీస్వవిషయమై నీ వెట్టిసంకటములలోనైనను సంతోషానందములతో పొంగుచుండవలెను. ఎట్టిక్లేశమును యెట్టిమనోవ్యథను

నీదరికి రానీయకుము. వా టన్నిటికిని యీశ్వర వేరుపుకమ్ము. సదాయానందార్థినోలలాడుచుండుము. ఇక భావప్రపంచము లోగూడ మనమందరమును యొకటే యగుచున్నారము. ఇది సత్యము. ఈసత్యము నవగతము చేసికొనుడు. ఇక్కడ నొకవీణయున్న దనుకొనుడు. దాని మీటల నన్నిటిని సరిజేసి వాయించుటకు తగినస్థితిలో నుంచుడు. దానికెదురుగా మరియొకవీణ నట్లే యమర్చియుంచుడు. మీరొకవీణమీద నొకస్వరమును వాయించుతోడనే రెండవవీణకూడ నదేస్వరమును పలుక నారంభించును. ఒకవీణమీదతీగెను వాయింతురేని రెండవవీణమీదకూడ నదేతీగ పలుక నారంభించును. దీనికి కారణమేమి? ఒకవీణనుండి బయలుదేరిన గానతరంగములే రెండవవీణ పరిసరములలోను యుండుటే దీనికి కారణము. నీ వొకసంగతినిగూర్చి యాలోచించుచుందువు. నీయిరుగుపొరుగువారి కది వెంటనే పొడకట్టును. నాటకములలో నటకులనేకభావములను ప్రదర్శించుచుందురు. వారి భావములన్నియు యథార్థములుగావు. వా రొకప్రక్కను విచారించుచుందురు. మరియొకప్రక్కను నవ్వుచుందురు. అయినను గొప్ప నటకుడు విచారమును ప్రదర్శించుచో సభారంగమంతయు విచారముతో మునిగిపోవును. దీనికి కారణమేమి? మనస్సు అను ఒకవీణ విచారించుటతోడనే తదితరమనస్సులును విచారించును. ఆభావమే యిచ్చటను యుద్రేకించును. మనందరి

మనఃప్రవృత్తులును, భావములును, భ్రాతృత్వసంబంధమును కలిగియుండనిచో నిదియసంభవము, అసాధ్యము. సముద్రకెరటములవలె మనమనోతరంగములును నొకేసముద్రమునుండి యుద్భవించుచున్నవి. ఒకవస్తువు మరియొకవస్తువుమీద ప్రయోగింపబడినపు డారెంటికిని యవిచ్ఛిన్నసంబంధ మేర్పడుచున్నదని పదార్థశాస్త్రము చెప్పుచున్నది. ఇక్కడీబల్లయున్నది. దీని నొక్కమూల మీరు కదిపినచో బల్లంతయు కదలుచున్నది. ఇక్కడ ప్రతియణువునకును సంబంధముండుటచే యీచాలనము బల్లకంతకును కలుగుచున్నది. ప్రతిశక్తియు యీవిధముగా యవిచ్ఛిన్నముగానే సాగుచుండును; సాగవలెను. శక్తికి, కారణములున్నగాని, విఘ్న మెంతమాత్రమును యుండనేరదు. ఇక్కడ యొకని భావములు మరియొకనిలో ప్రవేశించుచున్నవి. ఒకరిహృదయము మరియొకనికి హృదయముతో యవినాభావసంబంధమును కలిగియుండనిచో నిదియసాధ్యము. కనుక వాటికి యవిచ్ఛిన్నసంబంధమున్నది. ఇది పరమసత్యము. మనభావములును మనయాలోచనలును ఒకరినుండి యొకరిలోనికి ప్రచారము చేయుచుండుటచే యేకశరీరమువలె మనమనస్సు లన్నియు యవినాభావసంబంధమును కలిగియున్నట్లు ఋజువగుట లేదా? మనయాలోచనలలోను భావములలోను యేకత్వమున్నది. ఒకడునవ్వుచో అందరును నవ్వుచుందురు. రాముడు నవ్వినపుడు మీరందరును నవ్వుట

లేదా? ఒకడు యేడ్చుచో నందరిహృదయములును కరుగుచుండును; నీరగుచుండును. ఒకడు పాడుచో నందరును రాగములను తీయుచుందురు; తలల నూపుచుందురు; తాళములను వేయుచుందురు. మీభావములన్నియు మీమనస్సులన్నియు నొక్కటిగానిచో నిదెట్లు సంభవమగును? ఇదిగాక మన మెట్లు విద్య నభ్యసించుచున్నాము? గురువులనుండి స్నేహితులనుండి యితరులనుండి మనము విద్యనభ్యసింతుము. గురువునకు శిష్యులకు నొకేమనస్సు లేకపోయినచో నతడు విద్యనెట్లు చెప్పగలడు? శిష్యు డెట్లభ్యసించగలడు? వారిమనస్సులో యేకత్వ ముండవలెను. ఇచ్చట నొకమనస్సు మరియొకమనస్సుతో ప్రత్యక్షసంబంధమును కలిగియున్నది. గురువుగారిజ్ఞానమే శిష్యునిజ్ఞానమగుచున్నది; వారి మనస్సులు రెండును యొకటేగానిచో నిదెట్లు సంభవమగును. మరియొక యనుభవమును నీవు నీజీవితములో చూడగలవు. నీవొక స్నేహితుని ప్రేమింతువేని, యతనియెడల పాదరభావమును కలిగి యతని బుద్ధివైశద్యమును మెచ్చుకొనుచు యతనిని భావమునందుంచుకొందువేని యనేక వేలమైళ్ళదూరములోనున్నను, యతడును నీపై నట్టిభావములనే కలిగియుండుటను నీవు చూచియుండలేవా? రాముడీసత్యమును పరీక్షించినాడు. అతని కింకను యిది నిత్యానుభవమే!

ఈప్రపంచములో దోషులును, అపరాధులును యెట్లుత్పత్తియగుచున్నారో నీవెరుగుదువా? ఒకడు వచ్చి నీ కపకారమును చేయును. అతడు నీకంటె బలవంతుడు. నీవతనికి ప్రత్యపకారమును చేయజాలవు. కాని యాతనిపై నీకు కోపముండును; ద్వేషముండును. ఆ బలముగల నీశత్రువే మరియొకసాధువునకపకారమును చేయును. ఆతడును నీవలెనే యేమియును చేయజాలక తన క్రోధద్వేషభావములను మాత్రము వానిపై బరపుచుండును. అదండగీడు మరియొక బీదవానిపైగూడ నిట్లే దూకును. ఆతడును దుర్బలుడగుటచే తనక్రోధమును లోలోన దిగమ్రింగుచుండును. ఇట్లా బలోన్మత్తుడనేకుల కపకారమును చేయుచుండును. అనేకుల క్రోధానలమును, ద్వేషానలమును మూటగట్టుకొనుచుండును. చివరకతనికంటె బలవంతుడొకడతనికి తటస్థమగును. ఇతడతనికి పైచేయియగును. ఇతనికి కొద్దిమాత్రమపకారము జరుగుటతోడనే యాతనిపై పెనుచిచ్చువలెమండి యాతనిని హతమార్చును. తనకు జరిగినపరాధమునకంత దండనయావశ్యకమా యనుసంగతి యాతని కక్కరలేదు. మొదటిదోషి చంపబడుటతోడనే రెండవవానిని పోలీసువారు పట్టుకొని మేజిస్ట్రేటువద్ద కేసుపెట్టుదురు. మేజిస్ట్రేటుగారు విచారణ ప్రారంభింతురు; సాక్షులు, వాజ్మూలములు, రాద్ధాంత సిద్ధాంతములు యెన్నియోజరుగును. మేజిస్ట్రేటువా

రంత స్వల్పయపరాధమున కింతకఠినదండనమా! యని తెల్లబోవును! వార్తాపత్రికలన్నియు గగ్గోలుపెట్టును. ఇతడొక ముక్కోపి! మహాపరాధి! చిన్నతప్పునకు ప్రాణము తీసివేసినాడు!

ఎంతదురన్యాయము! ఎంతదుర్మార్గము! ఎంతక్రూరము! ఇట్టి కేసులను మీరు నిత్యమును చూచుటలేదా? కాని వార్తాపత్రికలును, మేజిస్ట్రేటులును యింత చిన్నతప్పునకు గొప్పదుర్మార్గ మేలజరుగవలెనో చెప్పజాలరు. ఇంతక్రోధానల మేలప్రజ్వరిల్లెనో వారెరుగరు! కాని, వేదాంత మీచిక్కును విడదీయగలదు ఈరహస్యమును వ్యక్తపర్చగలదు. వేదాంత మేమిచెప్పుచున్నది? ఈ భావప్రపంచమంతయు నొకయుమ్మడివర్తకసంఘమువంటిది. దీని కనేకమంది భాగస్వాములును, యొక మేనేజరును యుండును. మొదటియపరాధి నీకపకారమును చేసినపుడు నీవు నీక్రోధానలభాగమును పంపితివి. అట్లే రెండవవాడును, మూడవవాడును, వానిచే పరాభవింపబడిన మీరందరునుగూడ మీమీభాగములను బాకీలేకుండ పంపించితిరి. ఇట్లు తగినన్ని భాగములు వచ్చుటతోడనే వ్యాపారమును సాగించవలసివచ్చెను. (కావలసిన భాగములన్నియు సమకూడినగాని వ్యాపారముసాగదు కదా!) భాగములన్నియు సమకూడుటతోడనే యొక మేనేజరు, బలవంతుడు, బయలుదేరెను. ఇతని కపకారము జరు

గుటతోడనే యమోఘమైన యాధ్యాత్మికన్యాయానుసార ముగా మీామీా క్రోధములన్నియు వానిచే నాకర్షింపబడి వానిలో మూర్తీభవించును. ఈ యన్నికోృధములు ఒక్కని లో వచ్చిచేరును. చివరకాతఁడాహాననము నొనర్చి ప్రభుత్వ ముచే ఖయిదీ చేయుబడును. ప్రభుత్వము వారతని నొక్కనినే శిక్షింతురు. కాని భగవంతునిదృష్టిలో మీారందరును యప రాధులే. సత్యదృష్టిలో మీారందరును యపరాధులే. మీా రందరును హంతకులే. కేవలము హంతను గావించిన వాఁ డెంతదోషియో కోృధద్వేషములను గుప్పిన మీారందరును కూడ నంతదోషులే. కనుకనే జీసను మీారు చంపక పోవు టతో చాలదు. కోృధద్వేషములనుగూడ మీారు మీాచెంతకు రానీయుజనదు. వాటిని సుతరాము విసర్జించవలెనని చెప్పి యున్నాఁడు. హంతకుఁడును, మీారును సమానదోషులే! ఏమి? అతని యాగ్రహమతనిదొక్కనికాదు. అది మీాయంద రిదిని. మీాయందరికోపము నతని నావహించుటచే నతఁడు దయ్యముపట్టినవానివలె పిచ్చివాఁడగును. ఈస్థితిలో వాఁడు హత్యచేయుచున్నాఁడు. హత్యలు జరుగుట కిదియే కారణము. ప్రపంచచరిత్రలను పరికించుఁడు. ఒకనాఁడు రాక్షసపరిపాల నను సాగించును; ప్రజలందరును భయభ్రాంతులగుదురు. దేశములో నల్లకల్లోలమును, యరాచకమును ప్రబలును. ప్రతివాఁడును యరాచకము నణచి సుభిక్షముగా దేశమును

పరిపాలించగల యోధునికొర కెదురుచూచుచుందురు. ప్రతి వాడును నట్లు చేయజూతురు. కాని విఫలమనోరథులగుదురు. ఇంతలో నాయిచ్ఛాశక్తి యొకనిలో మూర్తీభవించి యొక నెపోలియనో, యొకకృష్ణుడో బయలుదేరును. వీరిలో ననేక లక్షలమందిబలము, శక్తి తాండవించును. కాలము (ప్రజలు) వారిని కోరెను. వా రుద్భవించిరి. యోధులలో ననేకలక్షల మంది శౌర్యప్రతాపము లుండుటకు కారణమేమి? నపోలి యనును పట్టుకొనుటకు వేలకువేల సైన్యమువచ్చెను. ఒక్క నెపోలియను యేకాకిగా నిరాయుధుడై వారిమధ్యకు పోయె ను. అందరును నాయుధములను పారవైచి వానిని కౌగిలించు కొనిరి. ఒక్కమనిషి వేలను పెదవి మెదల్పకుండ మూకీకృ తులను జేసెను. ఎంత యాశ్చర్యము! దీనికి వేదాంత మేమి చెప్పుచున్నది? అనేక వేలమంది భావములన్నియు వానియొ క్కనిలోను కేంద్రీకరించును. అనేక వేలమంది భావములు కలసి యతడగుచున్నాడు. కనుక నెపోలియనుగాని మ రేమ హామహులుగాని యహంకర్తృత్వమును వహించజనదు. నీ క నేకలక్షలమంది శక్తియున్నయెడల నీ వనేకలక్షలమందియొ క్క సముదాయమవు. వారిభావములే నీలోనుండి పనిచేయు చున్నవి. ఇందులో నిప్రత్యేకదేవతావ్యక్తిత్వ మేమియును లేదు. నీవు ప్రజల సృష్టివి.

షేక్స్పియరు మహాకవి యెట్లుద్భవించెను? ఈరోజులలో షేక్స్పియరు అక్కరలేదు. ఆరోజులలో ప్రజలు నాటకములనిన చెవికోసికొనెడివారు. ఎక్కడచూచినను నాటకరంగములే. ప్రతివాడును నాటకములకు పోయెడివాడును నాటకకబుర్లను చెప్పుకొనెడివాడునునై ప్రజలదృష్టియంతయు నట్లే కేంద్రీకరించబడెను. దానికి ఫలితముగా షేక్స్పియరు మహాకవి యుద్భవించెను. అతడొక్కడేకాక యతనితో బ్యూమాంటు, ఫ్లెచరు, మార్లో మొదలగు ననేకమంది ధీమంతులు, మహామేధావులు, వేదాంతులు మొదలగు సాహిత్యరత్నములుద్భవించెను. ఈవిధముగా షేక్స్పియరు, నెపోలియను మొదలగు కవీశ్వరులు, మహాశూరులు వీరందరును కాలమూర్తులు. ప్రజలే వీరిని సృష్టించిరి. వారియాశయములు, వారిభావములు, వారికోరికలు, వారి యాక్రోశములు వీరిలో మూర్తీభవించెను. ఈవిధముగా మానసికముగాకూడ మానవులందరును సోదరులే.

ఈసోదరన్యాయమును మనము మఱియొక రంగమునుండికూడ చూచెదము. నిద్రావస్థలో మనమందరమును ఒకటే. నిద్ర దరిద్రుని, మహారాజును సమముచేయును. రోడ్డుప్రక్కను రాళ్ళపరుపుమీద పడుకొని గుఱ్ఱుపెట్టువానికిని హంసతూలికలమీద నిటునటు కొట్టుకొనువానికిని భేదమెక్కడ? గాఢనిద్రలోనున్న వారిద్దరనుగూర్చి యోచించుము!

వారిలో యించుకైనను భేదము నీకు కాన్పించునా? వారిరు వురును సములు కారా? సోదరులు కారా? నిద్రలో భేదమే మైన కాన్పించునా? లేదు లేదు. వారిద్దరును ఒకటే. గాఢనిద్రలో మీారందరును ఒకటే! జాగ్రదవస్థలో నున్న వుడు మీాశరీరములన్నియు నొకటే! మీా భావములు మీా యాలోచనలుకూడ నొకటే!

ఇక మనము మన నిజాత్మనుగురించి కొంచెము పరిశీ లింతము. ఆత్మ! ఆహా! సత్యములలో కెల్ల సత్యమైనయాత్మ! దీనిని నిర్వచించుటకు సాహిత్యముచాలదు. ఇక్కడ భేదము నకు తావు లేదు. ఇక్కడ కెరటము లను పదముకూడ పనికి రాదు. అంతయు నొకేసముద్రము! మహోదధి! వాకొడుకు నావాడు. ఇతడు పెద్దవాడు. నావాడు కాడు. అని నీవన వచ్చును. నీ కిట్టియభిప్రాయ మున్నచో నీవు తప్పుదారి త్రొక్కుచున్నావు. నీయూహ సరియైనది కాదు. నీ కుమారు నకును నీకును యెంతబాంధవ్య మున్నదో నీ పితరు లనుకొ నువారికిని నీకును నంతబాంధవ్యమే యున్నటు నీ వెరుగవు కాబోలును! నీ వెన్నివారలు వారికి తమ్ముడవో, అన్నవో, యక్కవో, తండ్రివో, తల్లివో కాలేదు! నీపూర్వజన్మలను నీ వేమియెరుగుదువు? వెఱ్ఱివాడా! ఇప్పుడు నీకు శత్రువైన వాడు పూర్వజన్మలో నీతండ్రి కావచ్చును. నీకుమారుడు కావచ్చును. ఇప్పుడు నీతండ్రియైనవాడు ముందుజన్మలో నీకు

తండ్రి కాకపోవచ్చును. నీవు మరియొక తల్లిదండ్రులకు పుట్టుదువు. నీభావములు, నీరాగములు, నీకోరికలు మాటిమాటికిని మారుచుండును. కనుక నీయక్కలు, తల్లిదండ్రులు, అన్నదమ్ములు, నీబంధువర్గమంతయు మారిపోవుచుండును. ఒకయింటనేకమంది యక్కడ చెల్లెండ్రతో బుట్టినవాడెప్పుడును తనస్వంతగృహ మెక్కడనున్నదో కూడ యెరుగకుండ యన్యత్రజీవించుచుంటను నీవు చూచియుండలేదా? ఈదేశములో పుట్టిన మరియొకడు తన జన్మనంతను మరియొకవిదేశములో గడుపుటను నీవు వినియుండలేదా? దీనికి కారణమేమి? అన్యదేశములలో పుట్టినవారు వీని కాధ్యాత్మికబంధువులు. చూచితిరా! మీబాంధవ్యమును మీరు మీయన్నలతోను, మీయక్కలతోను, సరిపెట్టుకొనరాదు; భర్తలతోను, భార్యలతోను సరిపెట్టుకొనరాదు. అందరును ప్రతివాడును నీయాత్మయే! దీనిని గ్రహించుము. శాస్త్రము దీనిని రుజువు చేయగలదు.

శాస్త్రమేమి చెప్పుచున్నది? ఒక్కటైన నీశరీరములో వేళ్ళు పాదములకు, పాదములు కాళ్ళకు—కాళ్లు శరీరముకు యీవిధముగ నొకయంగము మరియొకయంగములో నవిచ్ఛిన్నసంబంధమును కలిగియుండుటచే శిరమునుండి పాదములవరకును నొకేయాత్మ వ్యాపించుచున్నది. ఒకేశక్తి ప్రవహించుచున్నది. అన్నియవయవములను నడుపునది యొకే పరమశక్తి.

అట్లే యీవిశ్వములోని సమస్తజీవరాసులను సూక్ష్మాతిసూక్ష్మజీవి మొదలు బ్రహ్మపర్యంతముగల ప్రతిజీవిని తీసి క్రమముగా నొకటితరువాత నొకటిని వరుసలో నిలిపి పరీక్షింతుమేని మన కేమిగోచరమగును? శాస్త్ర మేమిచెప్పుచున్నది? ఈ జీవరాసులన్నియు నీవిశ్వశరీరముయొక్క యవయవములే! ఏకశరీరముయొక్క యంగముల క్రమమే యిక్కడను నీకు కాన్పించును. ఈ విశ్వమంతయు నిట్టి యవిచ్ఛిన్నక్రమమునే కలిగియున్నది. ఏకశరీరములో నొకేయాత్మ ప్రవహించుచున్నట్లు నీ వెట్లు విశ్వసించక తప్పదో యట్లే యీవిశ్వశరీరములోను నొకేవిశ్వాత్మ ప్రవహించుచున్నట్లు గూఢియగుచున్నది. సూక్ష్మజీవి మొదలు బ్రహ్మవరకున్ను జీవులలో పాదములలోను చెవులలోను నొకేశక్తి యెట్లు ప్రసరించుచున్నదో యట్లే యొకేయాత్మ ప్రపంచమంతటను వ్యాపించి యున్నది. కనుక నాత్మపరముగాకూడ మనమందరమును యొకటే!

ఇక నీతత్త్వము నాచరణలోనికి తెచ్చుమార్గమును గురించి కొంచెము చెప్పెదను. ఈతత్త్వము మీబుర్రల కెక్కవచ్చును! ఎక్కకపోవచ్చును! కాని నైతికన్యాయములుమాత్రము మిమ్ము పట్టిపెట్టును. ఈసత్యముప్రకారము మీరాచరింపవలెను. లేదా మరణించవలెను వే రొకమార్గముమాత్రము సున్న. మీ కొకచిన్నకథను చెప్పెదను. ఇదిగో యిది

చెయ్యి. ఒకప్పుడు దీనికి స్వార్థపరత్వ మెక్కువయె తనలో తా నిట్లు యనుకొనెను. "నేను పగలంతయు కష్టపడి యెంతయో సంపాదించుచున్నాను కాని అదంతయును యీ పొట్ట మ్రింగి వేయుచున్నది. నా సంపాదనంతయు నాకే యేల యుండకూడదు. నే నేమియును తినుటను మానివేసెదను. ఈనోరు, దంతములు, పొట్ట మొదలైన నేమిచేయునో చూచెదను. నాకష్టమువలన వాటి కెంతమాత్రమును లాభము లేకుండ చేసెదను. అదంతయు నాకే యుంచుకొనెదను" అని చెప్పి వడ్డించిన రొట్టె, పాలు, మాంసము మొదలగు పదార్థముల నన్నిటిని తానే కబళించనెంచి దాని కొక యుపాయమును పన్నెను ఒకసూదితో తా నొకచోట రంధ్రము చేసికొని యందులో పాలను వగైరాలను యెక్కించెను. నోటికి తినుటకు లేకుండ చేయుటే దీనికి కావలెను. ఫలిత మేమయ్యెను. చెయ్యంతయు వాచి నలుపు, బాధ, పోటు, వాపు మొదలగు రోగములు బయలుదేరెను. చివరకు దానికి జ్ఞానము కలిగెను. 'అయ్యో! నేను తెచ్చినదంతయు స్వార్థపరత్వముచే నాకొరకే వినియోగింపబడవలెనని యెగిరిపడితిని. అదంతయు పొట్టలోనికిపోవలెను. అప్పుడది రక్తముచేతను, కాళ్ళచేతను, చేతులచేతను తదితర యవయవములచేతను పరిగ్రహింపబడును. అప్పుడే నాకునుయథార్థమైన లాభముండును' అని స్మృతివచ్చెను తనయాత్మ తనకాస్త చేతిలోనే కాక

శరీరమంతటను యున్నట్లు చెయ్యి గ్రహించక తప్పినది కాదు కండ్లలోని యాత్మ, కాళ్ళలోని యాత్మ, శరీరమంతటిలోని యాత్మ. వీటన్నిటికిని ప్రయోజనమున్న గాని చేతికిని యేమియు ప్రయోజనముండజాలదు. కనుక మీ స్వార్థపరత్వము మిమ్ములనే కొట్టును. స్వార్థపరులగుదురేని మీయిగతి యే మీకును పట్టును. ఆధ్యాత్మిక న్యాయము మిమ్ము మీ స్వజనమునుండి వేరు కానీయదు. నీతో నీవానితో నీయాత్మైక్యమును చూడజాలవేని నీవు పరమపవిత్రవస్తువును తిరస్కరించినవాడ వగుచున్నావు. తయి కొతాదాగుల నుంచిని తమమంచినివలెనే కాపాడుటకు చూడక మోసగించజూచు వర్తకుని యెవరును చేరబోరు. ప్రతివాడును వానిని నిరసించుటచే వాని వ్యాపారము ధ్వంసమగును. నిజీవితములో దీనిని నీవు గ్రహించవలెను. అప్పుడే నీవు బాగుపడుదువు. నీయాత్మయే విశ్వముయొక్క యాత్మ. ఓ మానవా! కన్ను, కాళ్ళు, చెవులు వేరనుకొని పొరబడకుము. స్వాత్మను వీడుము! వాటిలోనున్న యాత్మయే నీయాత్మ. శరీరమంతటను నున్న యాత్మయే నీయాత్మ. నీవు దుఃఖపంకిలమ్మునుండి దూరుడవగుదువేని దీనిని గ్రహించుము. దీనిని యనుభవమునకు తెచ్చికొమ్ము. అప్పుడు సర్వమును యానందమయమగును. అప్పుడు నీయభ్యాసమే, నీస్వకీయానుభవమే, శరీరమ్మునిద్రాదియీభాగమున దూరదక్షలిగినప్పు డేవిఘ్నముగ స్తమ్ము తప్పం

తటతానే సహాయమునుచేయునో యట్లే ప్రతివాడునుకూడ నీకు సహాయమును చేసితీరునని చెప్పగలదు. ఇక్కడ దురద పుట్టినది. చెయ్యి అచ్చటకనాహ్వానముగా పోయి తనంతట తానే సహాయము చేయుటను మీరు చూచుటలేదా! అట్లే యీసత్యముపై మీకు విశ్వాసమున్నచో, యీసత్యమును మీరు జీవింతురేని, నిత్యానుభవమునకు దెత్తురేని, మీ మనస్సులను దీనియందు లగ్నముచేతురేని విశ్వాత్మయే మీయాత్మయని ధ్యానించుచుందురేని మీకన్ని యవసరములలోను వారు తప్పక సహాయపడెదరు. అనుభవము, తార్కాణము, పరీక్ష — ఇవన్నియు నీసత్యమునకు రుజువు నీయగలవు.

గృహస్థజీవితము—బ్రహ్మజ్ఞానము.

గృహస్థు బ్రహ్మజ్ఞాని కాగలడా? భార్య, బిడ్డలు, బంధువులు, స్నేహితులు, తదితర సంసారజంజాటములుగల మామూలుమానవుడు సత్యమును, ఆత్మను, బ్రహ్మజ్ఞానమును గ్రహించగలడా? యను ప్రశ్న వేయబడుచున్నది. దీనికి సమాధానమేమి? నీచేతిలోనున్న కత్తి నీశత్రువులను చంపగలదా? అది నీశత్రువులను చంపగలిగినచో గృహస్థాశ్రమాస్త్రముగూడ బ్రహ్మజ్ఞానము నీయగలదు. అది దానిని నీ వుపయోగించుటలో కలదు. మనచేతిలోనున్న కత్తితో మనము మనశత్రువులనుండి రక్షించుకొనవచ్చును. లేదా

మనలను మనమే పొడుచుకొనవచ్చును. చూచితిరా! కత్తి యొకటైనను రెండువిరుద్ధపనులను చేయుచున్నది! అట్లే సంసారబంధనములన్నియు మిమ్ము 'గంగలో' ముంచగలవు. లేదా మీ యాధ్యాత్మికాభివృద్ధికి దోహదము నిచ్చి మీలో నున్న యాత్మను, బ్రహ్మమును గ్రహింపచేయగలవు. అదం తయు మీ చేతిలోనే యున్నది.

మనపడతలు, మననిత్యకర్మకలాపములు, మనదివచ ర్యలు మొదలైన వన్నియు మనకు భోగయోగ్యములు కావచ్చును. సంతోషనిధులు కావచ్చును. వాటిని మనము సరిగా గ్రహించితిమేని యవి మన కనేకప్రయోజనములను కలుగ జేసి సంపూర్ణసాన్కారము నీయవచ్చును. కాని వాటిని దుర్వి నియోగముచేసితిమా యవియే మనల నధఃపాతాళమున కణగద్రొక్కును; అవియే మనకు దుఃఖ, యసంతోష, విచా రకారకములై బ్రతుకుపై రోతపుట్టించును; మన కనేకసంక టములను తెచ్చిపెట్టును. మనసంసారబాధనములుకూడ నిట్టి వే! ఒక యజమానియొద్ద నొకయభాగ్యసేవకు డుండెను. అత డెప్పుడును వంకరపనులనే చేయుచుండెను. తిన్నగా యేపనిని చేసినపాపము నత డెప్పుడును చేసియెరుగడు. ఎట్టి శాంతమూర్తియుకూడ నతనిపనులకు కుపితుడు కాకుండ నుండలేదు. కాని యీ యజమానిమాత్ర మతని విశేష దయతో చూచుచు యెప్పుడును కినుకవహించి యెరుగడు.

ఒకనాఁడీ భుజమూనిగ్రహమునకు కొరకయినను వచ్చెను. ఆనాఁ
ఖర్ధు క్రొంగిపోవలెను కలకు నంశయించి నాయన వెంటనే పంపినే
యునని భుజమూనితో చెప్పెను. గాంధి యిట్లు వ్రాసెను. 'నిన్ను
సమ్మతియుతోనే నిపల్లకాడ, గెల్చినప్పుడే నేనుగూడను నా
ముందని కోసటు [illegible] చేయుగావ్యపు గాని నీకంటె
నా శెక్కువ నెరియుము. నీవలె నావని వాదుగుచుండుట
సత్యమే. కనుకనే నేను నిన్ను [illegible] నేను. నిన్ను నేను
ప్రవర్తన, ఆచారవ్యవహారములు, యనిన్నియు—యివియే నన్ను
నీనిని ప్రేమింపచేయుచున్నవి. నాకు మాత్రి, కృతజ్ఞతగా కను
కనే నేను నిన్ను నా వలె ప్రేమించుచున్నాను. ప్రపంచములో
నా కింత వారికి చెప్పినమాటను చేయుని వాడు లేకనాడు.
ఇంత వారికడే నా సహాయము చేయు వానిని, అయిష్టమై
న పనులను, చేయుచు నను ఇతడు [illegible] నామనల
భయభక్తులతో, సహాయనివేయుటలతో మెలగుచు నా కీర్తి
యశకృతిని గాదించుచుండు నాదారిందరు. ఇతను ప్రపంచము
నకు విరుద్ధముగా ప్రవర్తించును. కనుక నితడు నా యాధ్యా
త్మికసాధనకొరకు నేను చేయు బాహ్యప్రవల్త, కలోడావలె,
'ముగ్ధర' వలె పనిచేయుచున్నాడు. ఇతడు నా యాధ్యాత్మిక
పరిశ్రమను కలిగించి నా యాధ్యాత్మికశరీరమును పెంచుచు
న్నాడు. నేను నీనితో సత్యము [illegible] వచ్చుచున్నది.
ఇది నా కేంతయో యాధ్యాత్మికబలము నిచ్చుచున్నది.

మీ సంసారబంధములన్నియు మీ కాటుకములేని, యుక్తగోడలని కనుగొనుచుండుడు. తోడకపడకుడు. ఈ యజమానివలె మీ కష్టములనే పరిహాసములుగ జేసికొనుడు. అవి మీకు మరింతలాభమునకు, గ్రీకుదేశపు సోక్రటీసు యను వేదాంతి కొంపకు సాక్షాత్కారమైన కలహభార్య యుండెను. ఒకనాడతడు ధ్యానమగ్నుడై యుండగా ఆ శూర్పణఖ విరవిర నవ్వి గాట్లకేకలు వెట్టి యతని నోటికొచ్చినట్లు మును తిట్టి యతనిని బూతులు తిట్ట నారంభించెను. ఆతనికి యిదికావలె నదికావలె ననుచు యతని తపోభంగమును కాంచబోయెను. అతడేమియు మాటాడక తత్త్వవిచారణము లను చేయుచుండెను.

ఆమె రంగరంగా నృత్యముచేసి కొండపిండిచేయుచుండెను. ఇంకను అతడు మాటాడడాయె. ఆమె కోపమును పట్టజాలక చేతనున్న పేడనీళ్ళకుండను నెత్తిని నెత్తిమీద బోర్లించెను. సముద్రునివలె నతడెంతమాత్రమును చలింపక చిరునవ్వునవ్వి యత డిట్లనెను. 'నేను సుదినను. ఉరుము ఉరుముటతోడనే వర్షము కురియవలెనుకదా! నేడీసూత్రము ఋజువైనది!' యని చెప్పి మరల తనపనిలో ప్రవర్తించెను. చూచితిరా! మన మెంతటి దురాగ్రహమునైనను జయించవచ్చును. సోక్రటీసు, ఒకమనిషి, యట్టి నిగ్రహమును చూపగలిగినచో మనమందరముకూడ నట్లేల చేయజాలము? నేడుమాత్ర

మిట్టి యాత్మనిగ్రహపరులు, యింద్రియనిగ్రహపరులు లేరా? ప్రయత్నముచేయుచో నీవును యట్లే చేయగలవు, నీవు వాంఛింతువేని, నీ కిష్టమున్నచో సత్యమును గ్రహించుటకు, బ్రహ్మమును తెలిసికొనుటకు, విశ్వాత్మతో నీ యాత్మైక్య సంధానమును చేయుటకు, బ్రహ్మత్వసిద్ధికొరకు నీ సంసార బంధనములుకూడ నీకు సాధనములే యగును.

ఈప్రపంచములోని ప్రతివాని పరమావధియు ఆశయమును, పరిణామాంతమును తనలోనున్న బ్రహ్మత్వమును తెలిసికొనుటే. బ్రహ్మత్వమును పొందువరకును నీకించిదాత్మయనుభవమును, జ్ఞానమును గ్రహించవలెను. ఉరి స్తంభమునకు గొంపోబడినను యీ సత్యమునే చాటవలెను; గ్రహించవలెను. ఇదియే పరమావధి. భార్యాబిడ్డలీ సాధన కుపకరణములే యగుదురు అట్లు చేసికొనుట నీలో నున్నదని రాముడు చెప్పుచున్నాడు. భూమి సూర్యునిచుట్టు తిరుగుచున్నది. చంద్రుడు భూమినంటిపెట్టుకొని యున్నాడు. భూమి యేమిచేయవలెను? తాను తిరుగక తప్పదు. కనుక చంద్రుని తదితరగ్రహములనుకూడ తనతో తీసికొని భూమి సూర్యుని చుట్టు తిరుగుచున్నది. ఓమానవుడా! ఓమానవతీమణీ! మీరును భూమివలె తేజస్సులకెల్ల తేజస్సైన, భాస్కరులకెల్ల భాస్కరుడైన యాపరంధామునుగూర్చి పోవసమకట్టితిరేని మీతోకూడ మీబంధువులను, మీ యాశ్రితులను

తీసికొనిపొందు! వారిని విడుచుట న్యాయముగాదు. ఒక్క నీవే యీ భాస్కరతేజస్సును చూరగొనుటకంటె నీభాగస్వామికికూడ నీ వాయానందమును కలుగజేయగలవు. ఒక్కనీ యాత్మనేకాక యితరాత్మలనుగూడ నీవాకర్షింపగలుగుదువు. ఒక్కనీశరీరములోనుండిగాక యితరశరీరములలోనుండికూడ నీవు పనిచేయగలుగుదువు. నీ ఒక్కశరీరము నీదైన యితరశరీరములన్నియు భగవంతునివి కాగలవు; అతనిని తెలిసికొనగలవు! నీ వెక్కడికైనను పోవునపుడు నీతోపాటు నీచెవులను, ముక్కును, తలను మొదలగువాటిని విడిచిపెట్టకుండ తీసికొనిపోవుటలేదా? అట్లే నీవు బ్రహ్మజ్ఞానదర్శనమునకు పోవునపుడు నీయర్ధశరీరమును విడిచిపోవ జనునా? నీభార్యను, బిడ్డలను, తదితరులనుకూడ వెంటబెట్టుకొని పోవచ్చును; పోవలెను. నీవు బ్రహ్మైక్యసంధానమును చేయుటకు ముందు నీభార్యాపుత్రులతో నైక్యమును పొందుము. భార్యాపుత్రులతో నైక్యమును పొందజాలనివాడు విశ్వముతో నైక్యమును పొందు టెట్లు ?

సర్వధర్మములను మొట్టమొదట నీయింటివద్దనే ప్రారంభించవలెను అను సామెత నెరుగవా ? మొట్టమొదట స్వబాంధవులతో, నీయిరుగుపొరుగు వారితో ప్రారంభించుము. నీప్రయోజనములే వారి ప్రయోజనములగునట్లు చూడుము. అన్నిశరీరములను యేకశరీరముగా పోతపోసి యొకేశరీర

పరివారమును నూరగొనను; ఇంగ్లీషుయూక యితరకు టుంబములనుగూడ నీలో చేర్చుకొనుము. సాధన చేసి కొనుచు నిరంతరము సాగినచో శోకరహితుడవు. అనేక ములను నీవేయని గ్రహించినపుడు నీవు బ్రహ్మైక్యమును పొందగలవు. నీలో వందనము, సర్వము నీకు గొంపోగలవు. బైబిలులో "జీసను ప్రేమించిన జాను" అను వానిని గురించి మనము విందుము. కాని జీసను శిష్యులందరను ప్రేమించెను. అతని ప్రేమకొర్కెని ప్రకాశించని ప్రదేశమే యెక్కడను నిరా విభావమేమి? ఇక్కడ జీసనును ప్రేమించిన జాను, అనియుం డవలెను జీసనుద్వారా మోక్షము కలుగునను క్రైస్తవ మతసిద్ధాంతమునకిది దారిచూపుచున్నది. ప్రక్కతినే నెప్పు డును క్రియకు తత్ఫల్యము సిద్ధిరుప్రకారం ప్రతిక్రియయుండి తీరునని యాధునిక శాస్త్రములు చెప్పుచున్నవి. జీసను బ్రహ్మ జ్ఞాని, అతడు విశ్వజనులతో, విశ్వముతో నైక్యమును పొందెను.

జాన్, పీటరు, పాలు, మొదలైనవారతనిని ప్రేమించుటవలన, వానితో నైక్యమును పొందుటవలన జీసను యొక్క బ్రహ్మత్వమునే వారును పొందిరి. ఇక్కడ విద్యుచ్ఛక్తిగల యొకవస్తువున్నదనుకొనుము. విద్యుచ్ఛక్తిలేని మరియొకవస్తువును దీనితో కలిపితివేని వెంటనే యదికూడ విద్యుచ్ఛక్తిని గ్రహించును. అట్లే జీసను ప్రేమమూర్తి. అతని

తో సంబంధమున్న యతని శిష్యులుకూడ యతని స్వభావ మునే గ్రహించిరి. నను తన్ను తా నర్పించెను. వీరతని పేరిమ నాశ్రయించి తామును ప్రసిద్ధులైరి.

వేదాంత మేమని చెప్పుచున్నది? తాను సంపూర్ణ ముగా విశ్వవ్యాపినైనపుడుగాని తెలిసిన బ్రహ్మజ్ఞానము కలుగనేరదు. విశ్వమున తనను సకలదేహములం దానే చూచుట బ్రహ్మజ్ఞానమునకు ముఖ్యసోపానము. దీని కడ్డుతగులునవి రెండు తెరువాలెమ్ము మన [illegible] గినురాగు, బాహ్యాకపయు కపటాను యోను దేహమునకై మాయలుకు లోనగుచు న్నారము! మొదటిదానివలన మనము భిన్నవ్యక్తుల మను కొనుచున్నారము. అది మనలను మనకంటె లోన, ప్రతివాని లోను యున్న బ్రహ్మత్వమును మరుగుపరచి యంధులనుగ జేయుచున్నది. అది ప్రపంచములోని వస్తుజాలమంతటిని యొక్క యేకత్వమును చూడనీయని రొక్కమనోవ్యాధి. బాహ్యా విషయికమాయ నానురూపములకు చెందిన బాహ్యభేదము. ఇది రెండవమాయ.

మన మీరెండు మాయలనుగూడ నాశనము చేయువ లెను. సాధకుడు మొట్టమొదట యన్నిశరీరములలోని యేక త్వమును గ్రహించవలెను. ప్రపంచమంతయు తన స్వరూప మే తానే యను భావ ముదయించవలెను. తన యాత్మయే మానవలోకమంతటియొక్కయాత్మ నదులు, గిరులు, చెట్లు,

పుట్టలు, పశుపక్ష్యాదులు, క్రిమికీటకములు—వీటన్నిటిలో నున్నది తనయాత్మయే. ఇదియొక మెట్టు. ప్రాథమికావస్థలో తనభార్యాపుత్రులతో నైక్యమును గ్రహించువాడే మానవుడు; వారితో నైక్యమును గ్రహించుట యనగా వారికి ధనధాన్యములను, బంగారుముద్దలను ప్రోగుచేసిపెట్టుటగాదు. ఇదెంతమాత్రమును యవసరము లేదు. 'ఆత్మావైపుత్రనామాసి' యను శ్రుతిన్యాయమును బట్టి పుత్రాకృతిని యున్నది నేనే! నేనే! యనుభావము పల్లవించవలెను. తరువాత ప్రపంచమంతయు నేనేయగును. ఈమెట్టు దాటుటతోడనే నామరూపములతో గూడిన బాహ్యభేదముపోవును మాయయంతయు నశించి ప్రపంచమంతయు తనశరీరమే యనుభావము కూడ పోయి చివరకు ప్రపంచమంతయు నాత్మమయము ఆత్మమయము అను పరిపక్వావస్థకుమారును, తల్లిదండ్రులతోను, భార్యాపుత్రులతోను, బంధుమిత్రులతోను, యేకత్వమును గ్రహించుచు క్రమముగా దేశ మంతటి తోను ప్రపంచ మంతటితోను యేకత్వమును పొంద దగును. ఈసాధన మొదటకొంచెము కష్టమైన పని ప్రారంభమగుటతోడనే గుఱ్ఱపుదాటువలె యభివృద్ధి తానంతటదే పరుగెత్తును, మనమొకవ్యక్తితో సంపూర్ణమైన యైక్యమును పొంది వానిలో కలిసిపోతిమేని విశ్వమంతటితోను నైక్యమగుట కష్టము కాదని నీయనుభవమే నీకు ఋజువుచేయగలదు. అమో

ఘమైన ప్రకృతిన్యాయము ననుసరించి యీప్రపంచములోని ప్రేమ నామరూపాత్మకమైన బాహ్యచిహ్నములను వీడి యంతరంగములోనున్న యాత్మవైపునకే ప్రయాణము చేయుచుండును. సోదరా! ఏండ్లుగడచినకొలది మనముప్రేమించువస్తువంతకంతకు సంస్కరింపబడుచుండుటను నీవుకనియుండలేదా? ప్రేమయొక్క లక్ష్యమంతకంతకు మృదువై, మంజులమై, గంభీరమగుచుండుటను నీయనుభవము నీకు చెప్పటలేదా? ముఖకాంతితగ్గి, ముడతలుహెచ్చి, శరీరము సోలి, పటుత్వముడిగి బాహ్యమంతయు భయంకర మగుకొలది భార్యమీదిప్రేమ, భర్తమీదిప్రేమ, హెచ్చుగుట లేదా? ఇచ్చట నీవు శరీరాకృతిని, యంగసౌష్ఠవమునుస్ఫురద్రూపమును చూచి మురియుచున్నావా? లేదు. లేదు. లోపలనున్నయాత్మ, బ్రహ్మత్వము, పవిత్రత, ప్రేమ, హృదయము- యివియేచూచుచున్నాము. అంగవైకల్యమునుత్రోసి పుచ్చుచున్నాము. కురూపములను సురూపములుగా చూచుచున్నాము. వయస్సు ముదిరినకొద్ది ప్రేమహెచ్చుచున్నది. దీనిభావమేమి? మనమిప్పుడే యొకడుగు ముందుకువైచితిమి. బాహ్యచిహ్నములను వీడి యంతరంగమునకు మరలుచున్నాము. భౌతికశరీరమును విడిచి సంస్కారభావములను గ్రహించుచున్నాము. తరువాత మెట్టులో దీనినికూడ నతిక్రమించవలెను. ఇచ్చట భావము, ఉద్రేకము, మనస్సుయొక్క పవిత్రత, మనము ప్రేమించు వస్తువు యొక్క

బాహ్యదర్శనము మొదలగు వాటినుండి వాటిలో స్వతన్త్రమైన యాత్మను, బ్రహ్మత్వమును, నిజస్వత్వమును ప్రేమించుట కారంభించును. ఈప్రపంచములోని వస్తువులన్నియు నామమాత్రములై, విగ్రహప్రాయములై, కొంకరిగీతలై మనకు నస్పష్టములు గాక వాటిలోనున్న యాచైతన్యమే, బ్రహ్మత్వమే, కాన్పించు స్థితి సిద్ధించినపుడు ప్రపంచైక్యమును సాధించు టతిసులభమగును. దీని తరువాతస్థితి బ్రహ్మత్వములో పూర్ణముగా నైక్యమగుటయే. ఇదియే సమాధి; బ్రహ్మానందస్థితి; పరవశత్వము; బ్రహ్మభావము: నిర్వాణము. ఇక్కడ మనఃప్రవృత్తి లేదు. భావము లేదు. అంతయు శాంతి, బ్రహ్మత్వము, ఆనందము. ఈప్రపంచసంబంధములు మన కీస్థితి నెట్లు చేకూర్చగలవు? ఒకవృద్ధురా లొకయోగిని సమీపించి తాను కృష్ణజన్మస్థానమైన మధుర బృందావనమునకు కృష్ణవిగ్రహము నారాధించుకొనుటకు పోవలెనని యున్నదనియు, తన బంధుమిత్రపరివారమును వీడి సంసారబంధములను ద్రెంచుకొనదలచితి ననియు, నిందుకు మీ కేమిసలహానిచ్చెదరనియు నడిగెను. ఆమెతో కూడ నామె మనుమ డుండెను. 'తల్లీ! నీమనుమని కళ్ళలోనుండి నిన్ను తిలకించుచున్న దెవరు? ఆపిల్లవాని ప్రస్వేదరంధ్రము నుండియు నీవైపునకు తొంగిచూచునదే శక్తి?" యని యోగి యామె నడిగెను. "ఆశక్తిభగవంతుడే. ఈనోరులేని పసిపిల్లవాడే పాపమును, యే యన్యాయమును నెరుగడు. ఈబుడు

తను నిరపరాధి; పవిత్రుడు అని చెప్పినపుడు భగవంతుడే కీ నాలాపమును చేయుచుండును" అని యామె బయలు చెప్పెను. "శ్రీ బృందావనములో కృష్ణవిగ్రహమును కదా పూజించవలెను. అప్పుడు నవనీతకృష్ణవిగ్రహములోన బ్రహ్మత్వమునే తలపోయుచుండుదుగదా! ఈ పసిబాలుని శరీరము మాత్రము కృష్ణవిగ్రహమువలెనని కేల యుపాస్యము కాగూడదు? అని యామె యోగి యడుగగా నామె నిరుత్తరయై కొంచెము సేపటికి స్మృతిదెచ్చుకొని 'యీబాలుడు చిన్నికృష్ణుని యవతారమే. ఇతని కన్నులలోనుండి చూచునది, చెవులలోనుండి వినునది, యితనికి చిచ్ఛక్తి నిచ్చునది, యితని ప్రతిరోమకూపమునుండి పనిచేయునది— బ్రహ్మత్వమే" యని యామె తెలివిదెచ్చుకొనెను. నాటినుండి యామె యోగివాక్యానుసారముగా యీపిల్లవాని తన కుమారుడను భావమును సన్న్యసించి యతనిని భగవంతునివలెనే చూచుకొనెను. మనకుండవలసిన బోధన యొక్క భాగవతబోధనమే. బ్రహ్మత్వబోధనమే. ఇదియే సన్న్యాసమునకు మార్గము సన్న్యాసమనగా జటాధారణాదికాయక్లేశతంతు కాదు. సన్న్యాసమనగా ప్రతిదానిని పవిత్రము చేయుట. పిల్లవానిని సన్న్యసించుట యనగా వాని నేయడవిలోనో విడిచిపెట్టుట కాదు. సుత, మిత్ర, కళత్రాది భావముపోయి సర్వత్ర బ్రహ్మభావ ముదయించవలెను. శత్రువులోగూడ బ్రహ్మభావమునే చూరగొనవలెను.

ప్రతిభార్యయు, ప్రతిభర్తయు నిట్లేచేయవలెనని హిందూ వేదాంతము ఘోషించుచున్నది. రామునిగృహస్థాశ్రమము లో నిట్లే జరిగెను. రామునిభార్య ప్రతిదినము ప్రాతఃకాలమునకే మేల్కాంచి రాముడు బ్రహ్మభావములోనుండి బ్రహ్మత్వమును గ్రహించుచుండ, దేహభావమునువిడి యాత్మభావమున మగ్నుడై యమరత్వామృతవృష్టిపానమున సొక్కి సోలుచు పరవశుడైయుండ, నామె వినయవిభూషణాంగియై రాము నెదుట నిలచి యతనిసేవలెనే తానును రాముశరీరమునుమరచి బ్రహ్మత్వమునే కొలుచుచుండును. రాము డోంకారధ్యానమును చేయుచుండ నామె సర్వమును, తనశరీరమునుకూడ మరచి రామాత్మపరాయణియై యతనిలో లీనమగుచుండెను. శరీరమును మరచుట సరికదా తన యాత్మయే రామునాత్మ; ధ్యాననిష్ఠలోనున్నది తన యాత్మయేకాని రామునాత్మకాదు; రాముధ్యానమే తన ధ్యానము. తానే విశ్వాత్మ; విశ్వాత్మయే తాను. ఈవిధముగా రాము డామెకును యామె రామునకును పరస్పర సహాయమును చేసికొనుచుండిరి. ఆమె యతని కెట్లుసహాయపడెను. రాముడు బ్రహ్మత్వసిద్ధికొరకు ధ్యానము చేయుచుండ "నాభర్తబ్రహ్మయే" యను నామె భావనాశక్తి, మనశ్శక్తి నిరంతరము యతనిపై ప్రసరించుచుండ నాశక్తి యేమగును? నిజముగా యతని బ్రహ్మత్వమునకీశక్తి యెంతయో తోడ్ప

డును. ఏరినైనను మన యిష్టానుసారముగా భావించునట్లు చేయవచ్చునని క్రైస్తవశాస్త్రవేత్తలందరును తమ యనుభవమునుబట్టి యిప్పుడు తెలిసికొనుచున్నారు. నీకు తలనొప్పి వచ్చుచున్నది; తలనొప్పి వచ్చుచున్నదని చెప్పి యట్లు తలనొప్పిని తెప్పించినవారిని నీవు చూడలేదా? ఇక్కడ భార్య తన భర్త భగవంతుడేయని ధ్యానించుటచే నామె యాతని బ్రహ్మైక్యసంధానమునకు తోడ్పడుచున్నది. తాను భగవంతుడనని తెలిసికొనుటచే భర్త భార్యకు సహాయము చేయుచున్నాడు ఆహా! ఆధ్యాత్మికసంయోగ మిదియేకదా! ఏమి యన్యోన్య సహాయము! ఏమి—యుదారసంయోగము! ఒక్క యిట్టి యాధ్యాత్మికసంయోగజనిత ప్రేమయు, వివాహమును, కదా ప్రపంచములో ననుపమాన యమందానందకందళితస్వాంతమును చేకూర్పగలుగునవి! శరీరపుష్టి, అంగసౌష్ఠవము, ముఖకాంతి మొదలగు మోహావేశజనితప్రేమ ప్రేమయా? అట్టైన నదెంతకాలము నిలుచును? అట్టిప్రేమ దుఃఖములకు, క్లేశములకు, యసంతుష్టిమనోవ్యథాది హృదయవిదారణములకు కారణము కాదా! ఆధ్యాత్మిక సంయోగము! బాహ్యప్రేమగాక యాంతరంగిక బ్రహ్మత్వప్రేమ! ఇదియే మహదానందసంధాయిని.

చూడుడు! అజ్ఞానప్రజ లెట్లు వాపోవుచుందురో! ఒకస్త్రీ వచ్చి నాభర్త కొద్దిమాసములక్రితమే చనిపోయెను.

నే నతని నెట్లు రక్షించగలను ? మఱియొకఁడు వచ్చి శోక శోక
కలిగిన నా యేకపుత్రుఁడు మరణించెను. నే నాత్మహత్యచేసి
కొనుచున్నాను. ఈ వియోగతాపమును నేను భరింపజాలను.
ఇం కొకఁడు వచ్చి నా సౌందర్యరాశియగు భార్యచనిపోయి
నది. ఇక నేను జీవించనొల్లను—అని యొక యోగిని ప్రశ్న
చేసిరి. ఆ యోగి యీ మాటలు చెప్పెను. నీవు నా సలహా
ప్రకారము నడచెదవేని నీ కీ తమాతమును విచార మొందఁ
నేరదు. నీకు దుఃఖము కలిగినపుడు, నీవు శోకభజనించినపుడు,
నీ భర్త నీకు జ్ఞాపకమువచ్చినపుడు వెంటనే యొకచోట కూ
ర్చొని కన్నులుమూసికొని నీ భర్తను ధ్యానించుము. వెంటనే
నీ భర్తయొక్క విగ్రహము నీకన్నులకు గానుపించును. అట్లు
నీ భర్త నీకు గానుపించినపుడెంతమాత్రమును విచారించకుము.
గుండెలు బాదుకొనకుము. నేలపడి దొర్లబోకుము. ఇట్టి
వికారచేష్టలన్నియు నతనిని పతితునిచేయును. అతనిని తిరుగ
భూమి నాశ్రయించునట్లు చేయును. అతఁడున్న మరియొక
ప్రపంచమునుగురించి నీవు తలపోయవచ్చును. లేదా కన్ను
మూసికొనినపుడు నీ కాతఁడు కానుపించుచునే యుండును గనుక
నతఁడు చనిపోవనట్లే నీవు భావించవచ్చును. నీ కతఁ డట్లు
కానుపించినపుడు యతఁడు బ్రహ్మయని భావించుము ; బ్రహ్మ
యని గ్రహించుము. నీవు భగవంతుఁడవని యీవిగ్రహమునకు
బోధించుము: 'నీవు భగవంతుఁడవు. నీవు ప్రభుఁడవు. నీవు

పరాత్పరుడవు. నీవు బ్రహ్మము. నీగ్రహములోను, నీశరీర
ములోను, నీరూపములోను సర్వత్ర నేను బ్రహ్మమునే చూచు
చున్నాను అని చెప్పుము నీవు టెలిఫోనువద్ద చెవిపెట్టి యొ
క వార్తను వినుము. ఆవార్త యాతీగలలో తయారగుట లేదు.
వాటివెనుకనున్న యొక స్నేహితుడే నీకావార్తను పంపుచు
న్నాడు. అట్లే నీభర్తృగ్రహము కాన్పించినపుడు దానివెనుక
నున్నది బ్రహ్మమని గ్రహించుము 'నీవు బ్రహ్మము. నీవు
భగవంతుడవు. అని యాగ్రహమునకు బోధించుటచేతనే
నీవు నీభర్త నుద్ధరించగలవు' ఇట్లు మనము చనిపోయినవా
రినే లేవదీసి రక్షించగలిగినయెడల సజీవులైయున్న మనస్నే
హితులను రక్షించు టబ్బురము కాదు.

భార్యాభర్త లిరువురును యిట్లు జీవింతురేని వారిసం
యోగ మాత్మాభివృద్ధి గాక మరేమి యగును. వారు పర
స్పర మానందనిధిలో నోలలాడరే! గృహస్థుల కింతకంటె
వేరుమోక్షమార్గము కలదే! ప్రతివాడును తనభార్యకు సుఖ
మునే చేకూర్చుచున్నాడు. ఆమె కేదిసంతోషము నిచ్చునో
దానిని తెచ్చి యిచ్చుచున్నాడని నీవు చెప్పవచ్చును. అజ్ఞాన
ముచే ప్రజ లిట్లు భావించుచుందురు. ఇతరుల యభిరుచులకు
దోహదమొసగి వారిని సంతోషపెట్టుట సరియైన మార్గమని
మనము మోసపోవుచున్నాము. దీనివల్ల వారును మనమును
కూడ పతితుల మగుచున్నాము. నాకేది సంతోషము నిచ్చు

నో యది నీకును సంతోషమునిచ్చును. నాకేది మంచిదో యది నీకును మంచిదొసగును. నాకేది యభివృద్ధిదాయకమో యది నీకును యభివృద్ధిదాయకమే. నేను రోగినగుచో ప్రపంచము నంతనుకూడ రోగభూయిష్ఠము చేయుచున్నాను. నే నారోగ్యముగా నుంటినా ప్రపంచమునంతనుకూడ నట్లే యుంచుచున్నాను. ప్రకృతిన్యాయ మిట్లేయుండును. అనుభవము మీ కీసత్యమునే చాటగలదు నీ కానందమును గూర్చునపుడు నేనును యానందపడవలెను. అట్లుగాక వీరిని వారు వారినివీరు సంతోషపెట్టుటకు చేయుచేష్టలు పిచ్చిచేష్టలు; అనర్థదాయకములు; దుఃఖప్రదములు. వాటివలన చివర కుభయులకును ఖేదము, మనస్పర్థలు సంభవించును. వారిజీవితము దుర్భరమై భయవిహ్వాలు రగుదురు.

ఒకరి కొకరె ట్లానందమును చేకూర్చుకొనవలెనో తెలియకపోవుటయే యిట్టిదుఃఖములకును, స్పర్థలకును కారణమగుచున్నది. అన్యోన్యానందము నభివృద్ధి చేసికొనవలె నన్న మన కించదాత్మను, స్వార్థపార్థమును, బాగుచేయవలెను. నీస్నేహితుని నిజతత్త్వము నదిగ్రహించునట్లు చేయవలెను. నీవు దానికి యథార్థబలము నొసంగవలెను.

ఒకరి కొకరు పరస్పర జ్ఞానదాతలు కావలెను. ఇట్లు చేయుటచే నీవు నీసహచరులను సుఖపెట్టుటే కాక చివరకు నీవును పరమసుఖము నొందెదవు. నీవు యథార్థమైన పురోహి

తమును గోరుచో నానందమునకు మూలకారణము లగువా టినే నీయందును నీసహచరులందును యభివృద్ధిచేయవలెను. జ్ఞానము, ఆధ్యాత్మిక, స్వేచ్ఛ యీ రెండును నిరతిశయానందము నీయగలవు. వీటిని మీ స్నేహితుల కొసంగుము. ప్రతి భర్తయు తనభార్యకు విద్యనొసగుట విధాయికకృత్యము. తనభార్యకు గురువు కావలెనని భర్తయు, తనభర్త కాధ్యాత్మికస్వేచ్ఛ నొసగి యతని యభ్యున్నతి కన్ని విధములను సహాయపడని భార్యయు తనుజీవితములో యానందము నొందజాలరు. అట్టి సతి పాపి; స్వగృహమునే భార్యకొక విశ్వవిద్యాలయముగా చేయజాలని భర్త పాపాత్ముడు. మీ రానందస్వాంతు లగుట కిదియే మార్గము గృహము ప్రేమకు కేంద్రస్థానము కావలెను గాని యిదియే సరిహద్దుగోడ కాగూడదు. గృహభార్యలు కేంద్రస్థానముగ గలిగి ప్రేమ యిచ్చటనుంచి తనకాంతులను దిగంతములకు వెదచల్లవలెను అంతియేగాని నీప్రేమయంతయు భార్యయందే నిలచిపోవు టన్యాయము; నీస్వార్థచింతచే నీవు నీభార్యను నిన్నునుగూడ పతితులను చేయుచున్నావు. ఇద్దరకును వినాశమును తెచ్చిపెట్టుచున్నావు. భార్యప్రేమను చూపమని నీకు బోధచేయును. నీ వా ప్రేమను పవిత్రముచేయవలెను. బాహ్యరూపమును. శరీరకాంతిని, అందచందములనుచూచి మరియు ప్రేమను బ్రహ్మత్వప్రేమగా నీవు మార్చవలెను. అప్పు డట్టి ప్రేమతో

నీ వేవ్యక్తిని చూచినను- నదులు, గిరులు, పుష్పములు, వృక్షములు, తృణకాష్ఠములు మొదలైన వన్నియును నీవే యగుదువు. నీవు వాటితో నైక్యమును పొందుదువు.

విశ్వమంతటిలోను నీ కెట్టిస్థాన ముండవలెనో, నీస్థానమును నీ వెల్లమర్చుకొనవలెనో భార్గ్య నీకు బోధచేయవలెనే గాని నీ వామెమూలమున విశ్వమున శాంతిలేక యిటునటు కొట్టుకొను పిచ్చికుక్కవు కాగూడదు. నేనిప్పుడు మీకు కొన్ని యాధ్యాత్మిక న్యాయములను తెలిపెదను. నేను తెలుపకపోయినను వాటిని మీ రిదివరకే యనుభవించుచున్నారు. రథికుడు రథముమీద పోవునపుడు చూడకపోవుటచేత బాటలున నొకరాయి నెక్కుట రథములో నుండువారందరును 'డీడిక్కు' లు కొట్టుకొనుట, రథమునకు దెబ్బలు తగులు చుండుట మన యనుభవములోనిదే. రథికున కారాయిసంగతి ముందుగానే తెలిసినయెడల జాగ్రత పడియుండెడివాడు. ఇట్లే మీ ప్రపంచవ్యవహారములలోను యనేక 'బోల్తాలు' విఘ్నములు, దుఃఖములు, పరాభవములు మొదలైనవి వచ్చుచుండును. ఇవన్నియు యెప్పుడు సంభవించునో నీ వెరుగుదువా? రాముడు దీనిని మీకు చెప్పగలడు. ఇక్కడ గణితశాస్త్రన్యాయములవలె తిరుగులేనట్టి న్యాయ మొకటి కలదు. ఇది యితరభౌతిక సత్యములంతటి సత్యమై వాటివలెనే తిరుగులేనట్టి న్యాయము.

పురుషునిగాని స్త్రీగాని యొకరూపమునో, శరీరమునో లేక మరేవిషయవస్తువునో చూచి ప్రేమించునేని యావస్తువు కొంతకాలమే అనగా హృదయపీఠమున బాగుగ స్థాపితమగువరకు మాత్రమే భోగ్యమగును. తరువాత నది మనమధ్యనుంచి చటాలున లాగివేయబడును. ఈన్యాయము నేశక్తిగాని, యేవ్యక్తిగాని ప్రతిఘటించజాలదు. దీనికి తిరుగులేదు. బహుపురాణకాలమునుంచి నేటివరకు నీన్యాయమమోఘముగనే జరుగుచున్నది. నీ వేబాహ్యవిషయమునందైనను సంగము నొందుము! ఏరూపమునైనను, పేరునైనను, మహావ్యక్తినైనను పట్టుకొని వ్రేలాడుదువేని వెంటనే యది లాగివేయబడును. నీవు క్రిందకు పడుదువు. నీ వొకబల్లపై యానుకొనినచో నాబల్లను లాగివేసినపుడు నీవు పడిపోవుచున్నావు. దెబ్బ తినుచున్నావు. దీనియర్థమేమి? ఇదేమి బోధించుచున్నది? మన మెన్నడును మనప్రేమను, మనరాగములను బాహ్యభౌతిక విషయములందు నిలుపరాదు. నీటియందు రాగములనుంచరాదు. కాని మనహృదయములో ప్రేమాంకురమునకు కారణము లివియేయగుచున్నవి. ఇవి లేకుండ ప్రేమ యంకురించుటలేదు. కాని యొకసారి యిట్టి ప్రేమోదయ మగుటతోడనే విషయములకు విడిచిపెట్టి యది ముందుకు సాగవలెను. విషయములకు బంధింపబడక వాటివెనుకనున్న బ్రహ్మత్వమును సమీపించవలెను. ఇట్లు చేయనిచో నీకు దుఃఖమే

శరణ్యమగును నీవు దెబ్బతిని తీరుదువు. ఇట్లు భార్యాభర్త లిరువురును సమముగ పెరుగుచు రావలెను. ఆమె మనకు ప్రేమను బోధించుచుండును. నీ వాప్రేమ నాశరీరముతో నాపక యందరిని, ప్రతివానిని, ప్రపంచము నంతను ప్రేమించవలెను.

విషయభోగక్షేత్రములలో నాటిన బీజములలో నాధ్యాత్మికాభివృద్ధి మొలకలెత్తునా? భర్తశరీరములో గాని భార్యశరీరములోగాని నాటబడిన ప్రేమ యచ్చటనే కప్పబడియుండవలెను. ఆబీజ మచ్చట నాశనమై నూతనాంకురము లదాల్చి ప్రపంచకమునకు వచ్చి ఫలముల నీయవలెను. విషయభోగములకు చెందినంతవరకు కపటము తప్పదు. అక్కడ విత్తనము చనిపోవుటవలననే ప్రకృతి న్యాయానుసారముగ నావిత్తనమే బ్రహ్మజ్ఞానాంకురముగ బయలుదేరి పెరిగి పెద్దదై పుష్పఫలసమేతమగును. ప్రేమ నెరుగనివానికి బ్రహ్మజ్ఞాన మెన్నటికి కలుగనేరదు. ఇది పరమసత్యము.

మతమునకు విషయప్రేమతో సంబంధ మొంతమాత్రమును యుండజాలదని బహుజనుల యభిప్రాయము. ఇది పొరపాటు. మతమునకు విషయప్రేమతో సంబంధమున్నది. ప్రేమను సరిగా నుపయోగించిన యెడల నది బ్రహ్మజ్ఞానమును చేకూర్చగలదు. 'దానికితరమైన సౌఖ్యములన్నియు వృ

ధావృథలు. 'శ్రమచేటు' పవిత్రప్రేమ బ్రహ్మజ్ఞానకవాటము. దానికి మరియొక ప్రేమ బ్రహ్మమే.

ఈ దాహాబంధము సత్యావస్థతస్థితికి గొంపోవునేడు భర్త యొక్క లక్ష్యము కావలెను గాని ధనార్జనా పిపాసయు సంసార సంబంధములను దుర్వినియోగము చేయుటయు దూష్యములు. ఆనందమునకే వస్తువులు మొట్టమొదట సాధనము లయ్యెనో నహియో. పరమసాధ్యములు (పరమావధి) గా భావింపబడుచుండుటచే దుఃఖహేతువులగుచున్నవి. శీతోష్ణముల నుండి కాపాడుటకును, ఆకలిదప్పుల నుపసంహరించుటకును, జంతు మనుష్యకోటిచే బాధనొందకుండుట కొఱకు తావును కల్పించుటకు మాత్రమే ధనమవసరము. క్షుత్పిపాసలను తీర్చు కొరకును శీతోష్ణములనుండి కాపాడు వస్త్రములకొరకును మనకెంత స్వల్పధన మవసరమో గ్రహించుము!!

నాకు రొంపపట్టినదనుట కాంగ్లమున నేను రొంపను పట్టుకొంటినను ప్రయోగము కలదు. అది మనలను పట్టుకొనుట లేదు. మనమే దానికొరకు పరుగెత్తుచున్నారము. ఇదియథార్థము. శీతాతపరక్షణకొరకు మనకు వస్తువులు కావలెను. కాని అవి నిన్ను శీతాధిక్యతనుండి కాపాడుటకు మాత్రమే యని మరువకూడదు. అట్టివస్తువులు మోటుగానుండవచ్చును. ఇత ఖరీదు, యింత నాజూకుగలవస్తు లవసరమే గాక వాటి యథార్థోద్దేశముకూడ నశించుచున్నది. మనకీయాకాశ

సౌధసీమలును, యీతళుకు బెళుకులును, యీజిలుగుపర్యంక ములును, యీహిరణ్మయ స్తంభములును నవసరము లేదు. ఇంపైన చక్కని చిన్నచిన్న కుటీరములు మనకు తగినంత రక్షణ నొసంగజాలవా?

ఆహా! మానవు లెట్టిభ్రమలలో తగుల్కొని శ్లేష్మ ములోపడిన యీగలవలె పైకి లేవజాలకున్నారో చూడుడు! మేడలను మిద్దెలను జూచి మురియుచు వాటినే పరమావధి గా నెంచువా డొకడు. మిలమిల మెరయుచు జిలజిలలాడు వస్త్రములే పరమావధి యనుకొనువా డొకడు. పులిహోర, దధ్యోదన, చక్రపొంగలి మొదలగుచిత్రాన్న 'కైంకర్యమే' పరమావధి కొంతమందికి. ఇట్లింద్రియలోలత్వము బలిసినది! ప్రపంచచరిత్ర నెరుగవా? ఎంతమందికో పర్ణశాలలును, కుటీరములును, వాసస్థానముల య్యెను. కర్కశప్రస్తరము లే పట్టుపాన్పుల య్యెను. ఒంటినిండగుడ్డ, కంటినిండనిద్ర, కడుపు నిండతిండి, వారెరుగ నేయెరుగరు. అయినను అట్టివారే ప్ర పంచమును నడిపించగల యోధులైరి. ప్లేటోమహాశయు డొ కతొట్టెలో నివసించెడివాడు. అదియే యతనియాస్తి; ఆతని గృహము నిత్యదరిద్రులయినను ప్రపంచ మిట్టియోధులబుణ మును కొనగలదా? షేక్స్పియరుమహాకవికి మేడలు లేవు. అతడు నాటకములకు వచ్చుప్రేక్షకుల గుఱ్ఱములను జాగ్రత గా చూచుటకు నియమింపబడెడివాడు. తరువాతనతడు కొద్ది

యాస్తిని మాత్రమే బహుకష్టముమీద సంపాదించగలిగెను. న్యాయమునుమహాశయుడుకూడ నిత్యదరిద్రుడే. పుస్తకములను కొనుటకును, ముష్టివాండ్ర కొసంగుటకును డబ్బులేక యతడెన్నియోసార్లు విలపించెను. కాని వీటికితప్ప యతడెన్నడును డబ్బుకొరకు విచారించి యెరుగడు. ఇట్టి నిత్యదరిద్రులే ప్రపంచమున కెంతమేలు నొనగూర్చిరో చూడుడు! భారతదేశమున మన పూర్వులు కందమూలఫలములను తినుచు యడవులలో విహరించువారు ఇట్టిప్రాచీనులే ప్రపంచములో నత్యుత్కృష్టమైన వేదాంతజ్ఞానమును ప్రసాదించగలిగిరి. సోదరులారా! ఉదారచరితులును గొప్పవారును కండు! మేడలను సౌధములను నిర్మించుటకొరకు మీజనసత్వములను బుద్ధిసంపత్తును ధారపోయకుడు! మీ మేధాసంపత్తు నట్లు వృధపుచ్చకుడు. మీగృహాంగణములు, మీసౌధములు చాలగొప్పవిగను పెద్దవిగను యున్నవిగాని అందులో నివసించు మనుష్యులుమాత్రము చాల చిన్నమనుష్యులగుటకొచసియుము. భారతదేశములో గొప్పగొప్ప కట్టడములు గలిగిన సమాధిస్థలములు లేవా? వాటినలంకరించునవి? కుళ్ళిన శవములు; కులకులలాడు పురుగులు; విషసర్పములు.

ఆకాశసౌధములను, వెండిగిన్నెలను, బంగారుతొడుగులను, పట్టుపాన్పులను ప్రోగుచెట్టి నీభార్యను, నీమిత్రులను నీసంతును, నిన్ను గొప్పవారిని చేసికొనవలెననెడు వెర్రికోరి

కలను విడనాడుము. నీకొరకై నిల్లు ధ్వంసము చేయకుము. నీకొరకని, నీజీవితమును, నీబుద్ధిని ధనార్జనకొరకు దుర్వినియోగము చేయక నీ వెల్లప్పుడును నీయంతశ్శక్తులను గ్రహించుటలోను, నీ నిజమోక్షమునకు విద్యాధనము నుపార్జించుటలోను, చివరకు బ్రహ్మాత్మైక్యసిద్ధిని పొందుటలోను నీ జీవితమును గడుపుదువేని, యదియే పరమానందమయుడవై భాసింతువేని సంసారజంజాలమెంతమాత్రమును నిన్ను బంధించనేరదు. బాధించనేరదు. ఆ గుడిబాడె నీకొక సోపానమగును. కొంతమంది మేము తే నిరాడంబరముగా నుండగలము. కాని స్నేహితులు, బంధువర్గము మొదలైనవారిని సంతోషపెట్టవలదా? పాన్పులు, పంఖాలు, సోఫాలు, ఎగువపీటలు దిగువపీటలు మొదలగు నట్టహాసము లేకున్న వారేమనుకొందురు? కాస్త దర్జా కాపాడుకొనవలదా? అని యందురు.

ఓ వెర్రినాయనా! నీవు నీకొరకు నివసించుచున్నావా? లేక యితరులకొరకు నివసించుచున్నావా? నీ కొరకే నీవు నివసించవలెను. నీ జీవితముతో నితరులెట్టి జోక్యమును కలుగజేసికొనరాదు. నీ యన్నమును తినునపుడు నీవు తినుచున్నావా లేక నీకొరకు వారు తినిపెట్టుచున్నారా? నీయన్నమును నీవు జీర్ణింపచేసికొనుచున్నావా? లేక నీకొరకు వారు జీర్ణింపజేసిపెట్టుచున్నారా? నీవు చూచునపుడు నీ నేత్రేంద్రియములా చూచుచున్నది లేక వారినేత్రములు నీకొ

రకు చూచివెప్పుచున్నావా? వెర్రివాడా! నీపాదములమీదనే యాధారపడుము. నీమ్మునకు నీవు స్వతంత్రుడవుకమ్ము. వెన్నముక లేనివానివలె కాక కొంచెము చేవగలిగియుండుము.

నీయతిథుల యభిప్రాయములను, నిబంధుమిత్రుల యభిప్రాయములను సరకుచేయకుము. అతిథి యభ్యాగతులను చిత్రాన్నములతోను, పక్వాన్నములతోను సత్కరించకపోయిన కొంపమునుగునా? అట్లు చేసినచో గౌరవముగా నుండదని, మర్యాదపోవునని ప్రజలనుకొందురు. ఆతిథేయులవలన మీరు గేహాదివస్తుజాలమునకు తగిలింపబడు తోకలగుచున్నారు. ఇది న్యాయముకాదు. అవియే మీయాజ్ఞలకు లొంగియుండి మీకు తోకలు కావలెనుగాని మీరే వాటికి తోకలు కాగూడదు. మీశక్తిని గుర్తించుకొనుడు!

అతిథి నీయింటికి వచ్చినపుడు వానిని తత్పూర్వముకంటె జ్ఞానవంతుని, సంస్కారిని, యుత్తమునిచేసి పంపుటే నీధర్మము. నీతోడివారికి నీవింతకన్న చేయు ధర్మకార్యము మరొకటి యుండబోదు. నీగృహమును నీ వేటే సంతోషవార్ధి నోలలాడించవలెను. గృహమేధి యైన తనగృహమును సోపానముగా చేసికొనవలెను గాని గుదిబండనుగ తగిలించుకొనజనదు. ఎక్కువ జ్ఞానవంతుడుగ నీ యతిథి నీగృహమును వీడునేని వాని తిండికొరకును, శయ్యకొరకును లెక్కచేయకుము. వానికి జ్ఞానభిక్షను పెట్టుము. అతనికి నీప్రేమను పంచి

పెట్టుము. నేను మీకొకపైసనైన నీయజాలకపోయినను, మీకెట్టిదైహికసేవనుగాని చేయజాలకపోయినను సదయహృదయముతో, సరళస్వభావముతో, ప్రేమభావముతో నొక్కచిరునవ్వును తాల్చితినేని నదియే మిమ్ము సంతుష్టాంతరంగులను పవిత్రులను చేయగలదు! ఇది మీకొకసేవచేసినట్లే యగును. ధనము నిచ్చుట లెక్కలోనిది కానేకాదు. అది భార్యకు సొమ్ములిచ్చి తరువాత విడిచిపెట్టుటవంటిది. ఆమెకు కావలసినది నీప్రేమగాని నీధనముగాదు. ఒకనికి ధనము నొసంగుటవలన నీవు వానిని మోసపుచ్చునట్టి యపరాధి వగుచున్నావు. నీవు వానికి జ్ఞానదానమును చేయుము. ప్రేమదానమును చేయుము. ఇంతకంటె సేవ, యింతకంటె నతిథియభ్యాగతిపూజ మరొకటి యుండబోదు. నీదారాపుత్రులయెడల నీ కిట్టిప్రేమయే యుండవలెను. ఇదియే వాంఛనీయముగాని యజ్ఞానజనితమైన మోటుప్రేమ, పశుప్రేమ నిరర్థకములు.

ఓం శాంతిః శ్శాంతిః.

గృహస్థజీవితము.

సరిగా సులోచనములవంటిది.

సులోచనములతో మనము ప్రతివస్తువును చూచుచున్నాము. కాని కండ్లకు సులోచనములబలము వెంతమాత్రమును కలుగుటలేదు; వాటివలన దృష్టి కెట్టియాటంకమును

కలుగుటలేదు. అవి దృష్టిని నిరోధించకపోవుటేగాక దానికి సహాయపడుచున్నవి. వస్త్రముల నవి కప్పిపుచ్చక వాటినిమరింత ప్రకాశింపజేయుచున్నవి. భార్యాభర్త లొకరికొకరు సులోచనములవంటివారు. ఒకరిద్వారా నొకరు విశ్వమునంతను చూడగలిగి యుండవలెనేగాని యొకరికొకరు 'గోడలు' కాగూడదు. వారి కలయిక యాధ్యాత్మికమును, వేదాంతజ్ఞానయుతమును నైనపుడే యిది సాధ్యమగును. ఇతరమరతు లేమియు పనికిరావు. అప్పుడే వారు యొకరియాత్మ నొకరు దర్శించగలుగుదురు. అప్పుడే శరీరమురిపెములను, రాగములను, నడవడులను, యాచారములను దాటి చూడగలుగుదురు.

మనము మాటిమాటికిని యుచ్ఛ్వాసనిశ్వాసములను చేయుచునేయున్నాము. కాని మనమట్లు చేయుచున్నట్లే గుర్తించము. గృహస్థజీవితముకూడ నిట్లే సంపూర్ణసౌమనస్యముతో నుండవలెను. ఒకరికొకరు భారము కాకూడదు; 'గుదిబండలు' కాగూడదు. ఇద్దరకును స్వేచ్ఛయే! ఒకరిని గురించి యొకరధఃపతితుల మగుచున్నారమను భావన యుండరాదు. ప్రస్తుతము గృహస్థజీవితములో భార్యతలంపు భర్తయాధ్యాత్మికాభివృద్ధి కాటంకమగుచున్నది; భర్తతలంపు భార్యకు భారముగాను, యాటంకముగాను, కాన్పించుచున్నది.

భారతదేశములో స్త్రీపురుషులు కండ్లలో కాటుకను అంజనమును పెట్టికొందురు. అది కండ్లలోనున్నను దృష్టినెంత మాత్రమును యాటంకపఱచదు. సరికదా దానికి బలము నొసగూడును. అది భారమయ్యేనేని లేక దృష్టి కాటంకమయ్యేనేని దానిలో దోషముండి తీరును. ఆవిధముగానే కడుపు బలువెక్కెనా యందులో దోషము కలిగినదన్నమాట సత్యము. దాంపత్యన్యాయముకూడ నిట్టిదే! దంపతు లొకరికొకరు భారము కాఁగూడదు. నాపూర్వాశ్రమమునాటి భార్య "మీరు నన్ను జ్ఞాపకముంచుకొనెదరా" యని నన్నొక నారి ప్రశ్నించెను 'నేనెప్పుడును జ్ఞాపకముంచుకొన'నని చెప్పితిని. జ్ఞాపక ముంచుకొనుట నీకంటె వ్యతిరేకమైన పురుషుని విషయమై సంభవించును గాని నీకండ్లను, నీముక్కును, నీచేతులను నీవు జ్ఞాపక ముంచుకొనెదవా? అవి నీతో నైక్యమయియే యున్నవి. ఒకరితో నొకరు కలిసిపోవునపుడు యేకత్వమే సంభవించి ద్వైతజ్ఞానమే యుండదు. అప్పుడు జ్ఞాపక ముంచుకొనుటే లేదు. భార్యాభర్తల న్యాయమిదియే!

స్నేహితుఁడు మనకొక జాబును వ్రాసినపుడు మనము దానిని ప్రేమించి 'కండ్లలో' పెట్టికొందుము. అట్లు భార్యాభర్తలు భగవంతునివద్దనుండి వచ్చిన యుత్తరములు భర్తశరీరము భగవంతుని నుంచివచ్చిన యుత్తరము లేక పటము. కనుక భార్య భర్తశరీరమును, ప్రేమించవచ్చును; గౌరవించ

వచ్చును. కాని యీశరీర మొకజాబుమాత్రమే; పటముమాత్రమే గాని యసలు వస్తువు కానేరదు. ఈప్రకార మామె భర్తద్వారా భగవంతుని చూచును; భర్త భగవంతుని యొక్క చిహ్నము; విగ్రహము అనుభావ ముండవలెను. రాత్రి శరీరములు కలియుచో పగలు స్త్రీ భర్తతో నాత్మైక్యసంధానమును చేయవలెను. ప్రతియాలింగనముతోను దేవత్వమును స్వీకరించుచున్నట్లు భావనచేయవలెను. భార్యయిట్లు తలపోయుచుండవలెను. 'ఓజ్యోతీ! రమ్ము! నిన్ను నేనాశ్లేషించుచున్నాను' దీనిని మీ రానంద మనవచ్చును; విశ్వైక్యసంధాన మనవచ్చును. పరిపూర్ణ పవిత్రతయన వచ్చును. 'ఓదేవత్వమా! ఓజ్ఞానమా! రమ్ము! నిన్ను నేను స్వీకరించుచున్నాను' ఇట్లంతయు దేవత్వచిహ్నము గావింపబడవలెను ఈమంత్రమును రాత్రి మరచెదవా! పగలైన పూర్తిచేసికొనుము. మీ యేకత్వమును వివాహమును నీవప్పుడూహించుకొనవచ్చును. దేవత్వము నాలింగనము జేయుట! విశ్వమంతయు నొక్కని శరీరమే యనుకొనుట! అంతయు తాన యగుట! ఈభావమే నిరంతరము మనోసీమను రాజ్యము చేయుచుండవలెను.

వేదాంత మొకప్రక్క శరీరైక్యమును సర్వదా మఱచిపోవలె నని కోరుచు యాత్మైక్యమును నిరంతరము సాధించమని ఘోషించుచున్నది. నీవెప్పుడును-దేవత్వము, శక్తి,

సామనస్యము, ఈశ్వరప్రేమ, విశ్వైక్యసామనస్యము- ఇవ న్నియు నీలోనే యున్న వని ధ్యానించుము; భావించుము. 'యద్భావం తద్భవతి' నీభావన యెట్లుండునో నీవును నట్లేయగుదువు. నేను 'బ్రహ్మము'ను. 'బ్రహ్మము' నేను వాడే నేను. నేనే వాడు. ఇట్లు నిరంతరసాధనను చేయుచుండవలెను.

భారత సతీత్వము.

హిందూదేశములో భార్యను గౌరవముగా చూడ రనియు, ప్రేమించరనియు యింగ్లండు, అమెరికా మొదలగు దేశములలో చాటబడుచున్నది. ఇది వారి దృష్టిదోషము తప్ప మరేమియు కాదు. ఇది తప్పయభిప్రాయము. ఈదేశములలో కంటె హిందూదేశములోనే భార్య యెక్కువ గౌరవప్రేమలతో చూడబడుచున్నది; ఇచ్చట భార్యను బహిరంగములో ప్రేమింతురు. ముద్దు పెట్టుకొందురు; యితరచేష్టలను చేయుదురు. కాని లోపాయికారీగా యింటివద్ద నామె తృణీకరింపబడును; తిరస్కరించబడును. భారతదేశములో బహిరంగమున భార్యకు గౌరవమును ప్రదర్శింపరు; చూపనే చూపరు కాని హృదయాంతరాళమున భార్య పూజింపబడును. ఆమె సహధర్మచారిణి. ఆమె లేనిదే యేగృహస్థధర్మమును నెరవేర్చుట కర్హత యే లేదు. ఆమె యర్ధశరీరము.

ఈదేశములో బహిరంగప్రదర్శనమే కాని యంతరంగముమాత్రము శూన్యము. హిందూదేశమున నిట్లు కాదు.

యచ్చట బహిరంగమున వికారచేష్ట లేమియు పనికిరావు కాని భర్త భార్యయభివృద్ధికొరకే తన శక్తి ననుసరించి తన సర్వస్వమును త్యాగము చేయును. ఆమె యానందముకొరకు తానెన్ని బాధలైనను సహించును. కాని పురుషులకున్నంత చదువు స్త్రీలలోకూడ లేకపోవుటయే యక్కడి లోపము. ఈదేశములో మాత్రము పురుషులకున్నంత చదువు స్త్రీలలో గలదా? యధార్థమైనను హిందూదేశములోని పురుషులకు యిక్కడి పురుషులలోనున్నంత చదువు లేదు. (సంఖ్యలోగాని లోతులోగాదు) అట్లే యచ్చటి స్త్రీలలోను యిచ్చటిస్త్రీల కున్నంతచదువు లేదు. స్త్రీపురుషులలో చదువుకున్నవారు చాల తక్కువగానుండుటయే యిక్కడ కాన్పించుచున్న యనర్థము తప్పంతయు హిందూదేశములోని వివాహ బాంధవ్యముమీదకు త్రోసివేయబడుచున్నది. ఇది న్యాయముకాదు.

హిందూదేశములో నెవడును భార్యను 'నాభార్య' యని చెప్పడు; ఉదహారింపడు; అట్టిమాటలు దూష్యములు; అపవిత్రములు; లజ్జాన్వితములు. అతడెప్పుడును 'మాపిల్లల తల్లి, మా కృష్ణునితల్లి, మా రామునితల్లి' యని సగౌరవముగా మాతృత్వపాదసదృష్టితో నామెను పిలుచును గాని 'నాభార్య'యని తనకు చెందుచున్న యొక వస్తువవలెను, శరీరబాంధవ్యసూచకముగను పిలుచుట గర్హ్యము.

హిందూదేశములో ప్లేగున్నయింటిని అందరును విడిచి పెట్టిపోవలెను. దానిలో రోగి నొక్కనినే యుంచవలెను. తది తరు లుండరాదు యనుశాసనముకలదు. కాని యొకప్పు డొక దయార్ద్రహృదయురాలు ప్లేగుచే బాధపడు యొకకుర్రవా డున్న శాలలోనికి ప్రవేశించి రాత్రి యంతయు మేల్కొని వానికి శైత్యోపచారములు చేయుచుండెను. తరువాత నాపిల్ల వానితల్లికూడ లోపలకు వెళ్ళుట కంగీకరింపబడెను. తల్లి పిల్ల వానిని సమీపించి వానితలను తన కాళ్ళపై నిడుకొని విసు రుచుండగా నతడు ప్రాణములను విడిచెను. ఈదేశములో జీన సుకాళ్ళమీద తల నిడుకొని చనిపోవుటకు మీపుణ్యస్థల ములో చనిపోవునట్లుగా తలంచెదరు. హిందూదేశములో తల్లిపాదములకడ తలనుంచి చనిపోవుట మహాభాగ్యముగా చూడబడును; ఈచావు యతిపవిత్రమైనచావు.

మీదేశములో భగవంతుని తండ్రివలె భావింతురు. 'స్వర్గములోనున్న పరమపిత' యని పూజింతురు. హిందూ దేశములో భగవంతుని తండ్రివలెగాక తల్లివలె పూజింతురు. భారతసాహిత్యములో 'మాతాజీ' మాతృదీవి' యనుమాట యతిప్రియమైనది; స్వర్గతుల్యమైనది.

హిందువుడు రోగపీడితుడై యుత్కృష్టబాధపడుచు చనిపోవుటకు సిద్ధముగానున్నపుడుకూడ 'నాదేవుడు' నాదే:

వుడు' అని యనడు. అతనినోటినుండి 'అమ్మా! అమ్మా!' యనుమాటలే వచ్చును. హిందువునకు అమ్మా! అమ్మా! యనుమాతృస్మరణయే చివరకు మిగులును; అతని హృదయకుహరమునుండి యామాటయే బహిర్గత మగుచుండును. తల్లి యనుమాట హిందువుని యంతరాత్మనుండి యతిగంభీరభావముల నుదయింపజేయును.

ఓం

రామతీర్థస్వామి

బ్రహ్మజ్ఞానోద్బోధనలు.

దుఃఖసముద్రమునుండి ఆత్మానందమునకు మరలుడు.

ప్రజ లెందుకు బాధపడుచుందురు? ఈప్రపంచములో దుఃఖము లేల సంభవించుచున్నవి? అను ప్రశ్న వేయబడుచున్నది. వీని సమాధానము కొరకు రాముడు చరిత్రకథలను మీముందర చదువదలచుకొన లేదు. మహాత్ముల యభిప్రాయములను, సూక్తులను, పురాణగాథలను వినిపించుట యతని పని కాదు. చరిత్రకారులు, కవులు, ఋషులు మొదలైనవారు వ్రాసినవన్నియు పరమసత్యము లే! కాని ప్రపంచములోనున్న చరిత్రనంతను నమలి మ్రింగినను, కవుల గ్రంథముల నన్నిటిని త్రాగి తెప్పిరిలినను సత్యముల నన్నిటిని స్వానుభవముచే పరీక్షించి, ఆత్మానుభవమును గడించిన కాని యావంతయును లాభము లేదు. రాముడు తన స్వానుభవము నే మీకు చెప్పుచున్నాడు. మీరును మీస్వానుభవముచే యీసత్యముల నే కనుగొన వచ్చును.

2 ఈరోజులలో ప్రతివాడును యేగొప్ప గ్రంథమునో, యేగొప్ప చారిత్రకునో, యేగొప్ప శాస్త్రవేత్తనో లేక యే గొప్ప ప్రఖ్యాతపురుషుని నామమునో ప్రమాణముగా చెప్పుచుండుట యాచారమైపోయినది. పైగా ఇట్టిపేరులను, గ్రంథములను యేకరువుపెట్టువారికే పూజ లొనర్చుచున్నారు. ఇది ఆత్మహత్యకు ప్రథమసోపానము. మన కంతర్దృష్టి లేక పోవుటయే, మనము స్వకీయాభిప్రాయముల నేర్పరచుకొనక పోవుటయే, యితరులపై విశ్వాసముంచి ప్రతిదానిని మహాప్రసాదమువలె వారినుంచి స్వీకరించుటయే, మన 'బుర్ర' నుపయోగించుకొనక ఆపని నితరులచే జరిపించుకొనుటయే యీప్రపంచము దుఃఖమయ మగుటకు కారణ మగుచున్నది.

ఇతరు లేమిచెప్పిన దాని నాత్మపరిశోధన యావంతయు లేక దిగమ్రింగుచుము. మన కాళ్ళమీద మనము నిలువము. మహమ్మదు, బుద్ధుడు, కృష్ణుడు మొదలగువారిని విశ్వసించుటే గాక అనేకమంది చిల్లరదేవుళ్ళను మనము సృష్టించుకొందుము. వారికి నతులొనర్తుము. కాని చిన్నపిల్లవాడు కూడ మన వర్తనమును విమర్శింపవచ్చును. దానితో మనకు ధృతిచెడును; సమత్వము సన్నగిలును; దుఃఖము శరణ్యమగును. మన మితరుల యాభిప్రాయములకు, యితరుల విమర్శలకు దోసి లొగ్గుచుందుము; వణకుచుందుము; ఇతరుల యనుగ్రహమును సంపాదించుటకే మన కాలమునంతను వృథ

చేయుచుందుము. మనలను మన కండ్లతో చూచుకొనక యితరుల కండ్లతో చూచుచుండు యాచారమే దుఃఖకారణమగుచున్నది. మనలను మనకండ్లతో గాక యితరుల కండ్లతో చూచుకొనుట దంభము. మన మితరుల దృష్టిలో గొప్పవారమనిపించుకొనవలె నని తంటాలు పడుచుందుము.

భారతదేశములో నొకయూర నొక పిచ్చివాడుండెను. అక్కడ ప్రతివత్సరము ఫాల్గుణమాసములో హోలీపండుగ జరుగును. ఆనాడు స్నేహితులందరును కలసి బుక్కాలు, వసంతములు మొదలగువాటితో పరిహాస చేష్టలు చేసికొందురు. గ్రామములో నున్న స్నేహితు లందరును కలసి యీ పిచ్చివానిని పరిహాసము చేయవలెనని బాగుగా త్రాగించి అతని ప్రాణస్నేహితునివద్దకు పంపించిరి. ఇత డెంతచెప్పిన పిచ్చివాని కంతగురి. ఇతడు పిచ్చివానివద్ద కల్లపడ్పు పడ్చుచు, పెడబొబ్బలు పెట్టుచు, కంట దొంగనీరు కార్చుచు "అయ్యో! ఇంకేమున్నది! నే నిప్పుడే మీయింటినుండి వచ్చితిని. నీభార్య ముండమోసినది. నీభార్య విధవ యగుటను చూచి యిప్పుడే వచ్చుచున్నాను." అని చెప్పెను. 'అయ్యో! నాభార్య విధవయై పోయినదా? నే నింకేమిచేతును ? ఏమి దారి!' అని యాపిచ్చివాడు గూడ గొల్లున యేడ్పులు, పెడబొబ్బలు మొదలుపెట్టెను. అంతలో చాలమంది గుమిగూడి నీవెందు కేడ్చుచున్నావని యతని నడిగిరి. 'నాభార్య వి

ధవ యైనది కనుక నే నేడ్చుచున్నాను' అని యతడనెను. 'నీవు బ్రతికియుండ నీభార్య విధవ యెట్లగును? భర్తపోకుండ భార్య విధవయగుట సంభవమా? ఇదెంతయాత్మవిరుద్ధము?' అని వా రతని నడిగిరి. 'పిచ్చివాళ్ళలారా! పోండు! పోండు! మీ కేమియు తెలియదు! మీరు శుద్ధ మొద్దులు. ఈపరమ విశ్వాసపాత్రుడైన నాస్నేహితు డిప్పుడే నాయింటనుండి వచ్చుచున్నాడు; నా భార్య విధవయైనట్లు చెప్పుచున్నాడు. పైగా యీవిషయము నతడు కండ్లార చూచిన ప్రత్యక్షసాక్షి! ఆమె విధవయై పోయినది.' అని యతడు చెప్పి వారిని మందలించెను.

ఎంతచిత్రము! ఎంతవింత! ఎంత హాస్యాస్పదము! మీరీకథను విని నవ్వుచున్నారు. ఆశ్చర్య పోవుచున్నారు. కాని ఇంత హాస్యాస్పదముగనే, ఇంత విచిత్రముగనే మనమును సంచరించుచున్నా మనుసంగతిని మీరు గ్రహించవలెను! ఈ ప్రపంచములోని అన్నిమతములును, అన్ని తెగలును యిట్లే సంచరించుచున్నవి. దంభప్రలాపులు, గర్వాంధులు, విలాసపురుషులు మొదలైనవా రిట్లే తమజీవితములను గడుపుచున్నారు. వారు తమకండ్లతో చూడరు. తమ బుర్రలతో యోచింపరు. నీనిజతత్వము, జ్యోతుల కెల్ల జ్యోతి, పవిత్రమై అచలమై స్వర్గముల కెల్ల స్వర్గమైయున్న నీనిజాత్మ నీయందే యున్నది. నీనిజాత్మ యెప్పుడును సచేతనమైనదే! దానికి

చావు లేదు. అదెప్పుడను చిరంజీవియే. దాని కాస్తిక్యమే కాని నాస్తిక్యము లేదు. అయినను నీవు యేడ్చుచు, పెడ బొబ్బలు పెట్టుచు "నా కానంద మెప్పుడు కలుగును" అని విచారగ్రస్తుడవై లేనిపోని దేవుళ్ళ నందరను నీకు వచ్చి సహాయముచేసి యీమహోపద్రవమునుండి రక్షింపుమని వేడుచు, సాష్టాంగనమస్కారములు చేయుచు, ముష్టిబ్రతుకుకు సిద్ధమయి నిన్ను నీవే గర్హించుకొనుచున్నావు. ఒక గొప్ప ప్రవక్తయో, గ్రంధకర్తయో లేక మరే మహానుభావుడో 'నేనుపాపిని, మీరందరును పురుగులు' అని చెప్పినంతమాత్రమున మీరందరును అట్లే భావించుచున్నారు. మీరు మృతతుల్యులు, మృతులు అనుకొనుటలోనే మీకు మోక్షము చేకూరు ననుకొనుచున్నారు. ఇట్టి దెంతమాత్రమును యుచితముకాదు నీజీవితమును గ్రహించుము! నీయాత్మను తెలిసికొనుము. ఆత్మజ్ఞానశూన్యకారకములగు మృతప్రాయజీవితముల నిక చాలింపుము! అమృతుడవైన నీవు మర్త్యుడ నని యేల గోలపెట్టెదవు? నీవు కులీనుడవైనను కొద్దివాడవైనను, నీపదవి గొప్పదియైనను కొద్దిపాటిదైనను నీకాళ్ళమీదనే నిలువబడుము. వాటిని సరకుచేయక నీబ్రహ్మాత్వమను, దివ్యత్వమును గ్రహించుము! ప్రతిదానిని నిర్భయుడవై ముఖవీక్షణము చేయుము! జంకకుము. నిన్ను నీఇతరుల కండ్లతో చూడక నీలోనికి నీవేచూచుకొనుము. ఈప్రపంచ

మంతటిలోను నీవే మహోత్కృష్టుడ వని నీయాత్మ నీకెల్ల ప్పుడును బోధించుచున్నది.

బౌద్ధమతము, వేదాంతము మొదలగునవి మేముచె ప్పినట్లే చెప్పుచున్నవని ప్రజలందురు. కాని నీలోపలనున్న స్వర్గము, ఆపరంజ్యోతి 'నేను వ్యర్థుడను, అసమర్థుడను, పాపిని' యను నీచభావముల నొకప్పుడును కలిగియుండవద్ద నియే నీకు బోధించుచుండు నని రాముడు చెప్పుచున్నాడు.

ఒకప్పు డొక యుడుతకును, పర్వతమునకును గొప్ప వాదము జరిగెను. పర్వత మాయుడుతను 'ఓసి గడ్డిపరకా' యని వెక్కిరించెను. అప్పు డాయుడుత 'నీవునిజముగా నా కంటె చాల పెద్దదానవే! కాని రోజులు, వారములు, పక్ష ములు, మాసములు, ఋతువులు, అయనములు మొదలగున వెన్నియో కూడినగాని ఒకవత్సరము కాజాలదను సంగతి నీవు గ్రహించవలెను. నా అల్పస్థితికి నే నెంతమాత్రమును విచారింపజాలను. నేను నీయంత పెద్దదానను కానిచో నీవు నాయంతచిన్నదానవును కావు; నాయంత చురుకుదనమును నీకు లేదు. నీవు నావంటి యుడుతల ననేకములను భరించగల పంజర మగుచున్నా వనుసంగతి నే నెరుగుదును. శక్తులు భేదించుచుండును. కాని ప్రతిదానికిని అర్హమైన స్థానము కలదు. నేను నాభుజముపై యరణ్యములను మోయజాల

నిచో నీవు నావలె యొక కాయనైనను కొఱకజాలవు. అం గుళమైనను పోజాలవు.'

ఇట్లే నీశరీరమును ఆయుడుత శరీరమువలె చాలచిన్న దిగా యుండవచ్చును. నీప్రక్క నొక పర్వతశరీరుడుండవచ్చు ను. అంతమాత్రముచే నీ వల్పుడవని యనుకొనకుము. ఆ యుడుతవలె కొంచెము జ్ఞానమును కలిగియుండుము. నీ వల్ప కాయుడవైనను దీర్ఘకాయుడైనవాడు చేయజాలనిదానిని చేయుకొరకే విధిచే యుద్దేశింపబడినాడవు. కనుక నిన్ను నీ వెందుకు గర్హించుకొందువు? ప్రసన్నహృదయుడవు, సంతు ష్టాంతరంగుడవుకమ్ము!

ఒకప్పుడు రామునివద్ద కొకయుద్యోగి వచ్చి తనపై యధికారి తన్నెప్పుడును యవమానించు చుండుననియు, గౌ రవించడనియు చెప్పుకొనెను. నిన్ను నీవే గౌరవించుకొనుట లేదు కనుక నిన్నాతడును గౌరవించుటలేదు. మన కాత్మగౌ రవమే యున్నచో ప్రతివాడును మనలను గౌరవింతురు; గౌ రవించి తీరవలెను. ఈపుస్తకమునకు నాలుగణాలు వెలపెట్టి నచో నెవడైనను దీని కెనిమిదణాల నిచ్చునా! అట్టివెఱ్ఱివా డెవడును యుండడు కాని దీనికి 0-12-0 అణాల వెలయుంచి నచో ప్రతివాడును 0-12-0 చెల్లించి తీసుకొనును.

ఇట్లే నీకు నీవే తగినంత విలువ నిచ్చుకొనినచో యిత రులెవరును నీయందు విలువ నుంచజాలరు. నీపై నీవుత్కృష్ట

విలువను కలిగియుండుము. ఆత్మగౌరవమునుకలిగియుండుము. నీదేవత్వమును భావించుము. నీ బ్రహ్మత్వము ననుభవించుము ప్రతివాడును నిన్నట్లే భావించును. నీ కట్టిగౌరవమునే చూపును.

విశ్వాసమే మనలను రక్షించునని పెద్దలు చెప్పుదురు. కాని నీ వితరములగు బాహ్యసూత్రములపై విశ్వాసముంచిన యవి నిన్ను రక్షించజాలవు. నీబ్రహ్మత్వమందలి విశ్వాసమే నిన్ను రక్షించగలదు. నీబ్రహ్మత్వమునం దకుంఠితవిశ్వాస ముంచుము! ఆత్మగౌరవమును కలిగియుండుము! ప్రతివాడును నిన్ను తప్పక గౌరవించును. సన్మానించును.' అని రాముడు బోధించెను.

రామునిబోధ ననుసరించి ఆయుద్యోగి మరునాటినుండి తన బ్రహ్మత్వమును గ్రహించుటయం దతిశ్రద్ధను వహించి కొంతకాలము నందులకై వినియోగించుచుండెను. అతడు ప్రార్థనలను చేయ ప్రారంభించెను. ప్రార్థన యనగా కొన్నిమాటలను, కొన్నిశ్లోకములను గొణుగుచుండుట కాదు. ప్రార్థన యనగా బ్రహ్మభావమున తేలియాడుట; బ్రహ్మత్వమును గ్రహించుట. అత డట్లే చేసెను. చిత్రము! అతని పైయధికారి యతనిని యథార్థముగా గౌరవింపసాగెను. అతని కెప్పుడును యెట్టి యవమానమును నీతడు చేయజాలక పోయెను. ఒకనా డతని పైయధికారి యతనిపై రుసరుస

లాడుచు మండిపడజొచ్చెను. అప్పు డత డెంతమాత్రమును చలించక ప్రసన్నవదనముతో, చిరునవ్వు వెలయ నిట్లనెను.

"అయ్యా! తమరు నాకంటె గొప్పజీతమును తెచ్చుకొనుచున్న సంగతి నిజమే! మీరు నేను చేయని వేరొక ప్రత్యేకవిధిని చేయుచున్నట్లు కూడ నే నెరుగుదును మీరు నాకవసరమను సంగతియు నిజమే కాని నేనును మీకు చాల యవసరమే! నాబదులు మరియొకడైనను లేకుండ మీరు నాపనిని చేయగలరా? నాకు మీ రెంత యవసరమో మీకు నేనును అంత యవసరమే! మీకే మొట్టమొదట నాయవసరము కలిగినది. ఈ యుద్యోగమునకు మీకొకరు కావలసియుండి నాకు కబురంపిరి. నేను మీకు నౌకరీచేయుట లేదు. నేను నౌకరునైనచో నాకోరికలకును నాయవసరములకును మాత్రమే నేను సేవచేయుచున్నాను నేను మీనౌకరును కాను. నేను నాకే నౌకరును. నే నెవరికిని దాసుడనుగాను. యథార్థసేవ యుచితమే యగుచున్నది"

చూచితివా! నీ విప్రపంచములో నెవనిపైనను ఆధారపడి యుండుట లేదు. తనకోరికలమీదనే యాధారపడి యుండుచో నేనౌకరును తన యజమానిపై యాధారపడుట లేదు. బాహ్యముగా నాధారపడియుండుట భ్రమమాత్రమే! మనమీదనే మనము నిజముగా నాధారపడి యుండగలెను. కనుక నీరీతిగానే నీనిజస్వాతంత్ర్యమును గ్రహించుము; భా

వించుము; అనుభవించుము! నీవు దేవునిమీదగాని క్రైస్తు, మహమ్మదు, బుద్ధుడు, కృష్ణుడు మొదలగువారిపైన గాని యీ ప్రపంచములో మరే ఋషీశ్వరులపైన గాని యేల నాధారపడి యుండవలెను? నీవు స్వతంత్రుడవు! ప్రతివాడును, అందరును సర్వస్వతంత్రులే! 'నేను స్వతంత్రుడను! నేను సర్వస్వతంత్రుడను' అను యథార్థ భావావేశతత్పరుడవైనపుడు నిశ్శరీర ముప్పొంగుట లేదా! నీవు మహదానందమున మగ్నుడ వగుట లేదా? తనకు వంగి సలాములు చేయ లేదని యొకరాజొకనిని యపరాధునిగా పట్టుకొని శిక్షింప నెంచెను. 'ఓరిపశువా! నేను సామ్రాజ్యాధిపతినని యెరుగవా? నీ పొగరుమోతుతనమునకు నిన్ను నేను ముక్కలు ముక్కలుగా కోయింతునని యెరుగవా?' అని యత డామహాపరాధిపై రోషకషాయితనేత్రుడై మండిపడెను. అప్పుడత డారాజు మోముపై నుమిసి తీవ్రసత్యాగ్రహానలదృష్టి నతనిపై బరపగా రాజు నిర్విణ్ణుడై చేష్టలు తప్పినవాడయ్యెను. 'ఓమార్ఖ్యశిఖామణీ! ఓయుత్సవిగ్రహామా! నన్ను చంపుటకు నీ కధికారము గాని, శక్తిగాని యెంతమాత్రమును లేదు. నేనే నాకు యజమానిని. నేను నీపై నుమియగలను; నిన్నవమానించగలను. ఈ నాశరీర మురిస్తంభమును కౌగలించుకొనుటను చూడగలను ఈశక్తులన్నియు నాలోనే యున్నవి. నా శరీరమునకు నేనే యధిపతిని. మొట్టమొదట నాయధికారమే

చలాయించును. తరువాత నీయధికారము నెరవేరిన నెరవేర వచ్చును.' అని యతడనెను. కనుక నీవే నీయజమానివని యెప్పుడును భావించుకొనుచుండుము! గ్రహించుచుండుము! సత్యములను యితరుల కండ్లతో గాక నీయాత్మ దృష్టితోనే చూడుము! నీ స్వతంత్రము ననుభవించుము! "ప్రభువులకెల్ల ప్రభువును. దేవుళ్ళకెల్ల దేవుడను" అను సంగతిని మననము చేసికొనుము. 'తత్త్వమసి.'

ప్రజ లెందుకు బాధపడుచున్నారు? ఆత్మజ్ఞానశూన్యతచే తమ్ము తాము మరచిపోయి యితరులు తమ్మెట్టుల పిలుతురో యట్లే యాత్మభావన చేసికొనుటచేతనే వారు బాధపడుచున్నారు. ఈయజ్ఞాన మున్నంతకాలము, దేవభావము మన కుదయించకున్నంతకాల మెప్పుడును మనము బాధపడుచునే యుందుము.

అజ్ఞానమే అంధకారము. నీవొకచీకటిగదిలోనికి పోతివేని గోడ తగిలి బుర్ర పగులుట, బల్లతగిలి చేయి విరుగుట, పెట్టె తగిలి మోకాలు బ్రద్దలగుట మొదలగు అపాయము లెన్నియో కలుగుచుండుటను నీవెరుగవా? అంధ[illegible]ర మున్నంతకాల మివి యెన్నడును తప్పవు. రాము డొకగృహస్తు యింటిసమీపమునుండి పోవుచుండెను. యజమాని తనయింటిలోనికి పోయి భార్యను తదితరులను తిట్టనారంభించెను. ఉత డెప్పుడును ప్రతిరోజున యిట్లే చేయుచుండును. "ఈబల్ల

యిక్క డేందుకు తగలేశావు ? కాలు ముక్కలైపోయిందే ముండా! ఆకుర్చీ అక్క డెందుకేశిశావు? చెయ్యి విరిగిపో యిందే పీనుగ!" అను మహావాక్యములతో నతను గర్జలు పెట్టుచుండెను. కాని అదేమైనను నివారణోపాయమా! దాని వలన లాభ మేమైన కలదా? కుర్చీ, బల్ల మరియొకచోట పెట్టినను యేగోడకో, యేతలుపుకో తాకి యతనిబుర్ర పగు లుట, చెయ్యి విరుగుట, మోకాలు పగులుట, ముక్కు ముక్కలగుట తప్పునా? అంధకార మున్నంతకాల మట్లే జరు గును. దీపము వెలిగించినచో యేవస్తు వెచ్చట నున్న నేమి? నీయిష్టమువచ్చినచోటు కావంతయు అపాయము లేకుండ సునాయాసముగా పోవచ్చునే!

ఈప్రపంచమున కూడ నీ విట్లే మెలగవలెను. నీబాధ లన్నియు నశించవలెనన్న నీపరిసరములలో మార్పులను చేసి కొనుట, నీపదవిలో నభివృద్ధిని గాంచుట మొదలగు బా హ్యోపచారములు చాలవు. నీయంతరంగభాస్కరుని నీవు యథాస్థితిలో నుంచుకొనిన చాలును అదియే నివారణోపా యము ప్రతివాడును యిక్కడి దక్కడ, అక్కడి దిక్కడ పెట్టుటచేతను, యినుకభోషాణములు, వెండిగిన్నెలు, పట్టు పాన్పులు, స్వర్ణాంబరములు, సొధసీమలు మొదలగు చిత్ర విచిత్ర హేమపాత్రాన్నాది యుపభోగ్య సాధన సామగ్రిచే తను దుఃఖములను పోగొట్టుకొని యానందమును చూరగొన

చూచుచున్నాడు. కాని దుఃఖ మిట్టింతమాత్రమునను యుపశమింపనేరదు. నీయింట దీపమును వెలిగించుటచేతనే నీ హృదయాంతరాళమున జ్ఞానజ్యోతి ప్రకాశించుటచేతనే, దుఃఖ ముపశమించును. బాధ యంతరించును.

హిమాలయప్రాంతములలో నొక కొండజాతి ప్రజలు కలరు. వా రెప్పుడును నిప్పుచేసికొని యెరుగరు వారు చేపల నెండబెట్టుకొని భక్షించెడివారు. వా రెప్పుడును అన్నమును వండుకొని యెరుగరు. వారివంట యంతయు సూర్యరశ్మిలోనే జరిగెడిది. సూర్యాస్తమయము కాకపూర్వమే వారు పండుకొని సూర్యోదయముతో తిరుగ లేచెడివారు. ఈవిధముగా వారికి చీకటితో సంబంధమే లేకపోయెడిది. అచ్చటనొక పెద్దగుహయుండెను. ఆగుహలో వారి పూర్వు లెవరో మహానుభావులు నివసించుచున్నారని వా రనుకొనెడివారు. వీరిపూర్వులు కొంద రాసాంద్రతమఃపటలమైన గుహాంతరసీమలో పంకిలావిష్టు లగుటనో, అశ్మసంఘాతములచే భగ్నశిరస్కులగుటచేతనో మడసిరి. ఈగుహ వారి కతిపవిత్రమైనదిగ నుండెను. కాని వారికి చీకటి యనునదేదియో తెలియకపోవుటచే నీగుహలోని చీకటి యొక యుపద్రవకరమైన రాక్షసియని యెంచి దాని నెట్లైన తరుమగొట్టవలెనని వా రెన్నియో ప్రయత్నములను చేసిరి. ఇది మీకు నవ్వును పుట్టించుచున్నదిగాని యింతకంటె ననేకములైన పరిహాసవిష

యముల మన యాంఘునికులు చేయుచున్నారు. ప్రార్థనలు ...ను చేసినచో నారక్కసి పోవునని యొకరు చెప్పిరి ... ల్లనె చేసిరి! కాని భూతము ప్రార్థనలతో పోలేదు. మరియొక రా రాక్షసితో యుద్ధము చేసినగాని పోదనిరి. సరే యని బాణములు, కర్రలు, రాళ్లు, కొడవళ్లు, యీటెలు మొదలగు వివిధాస్త్రములతో వా రొక్కుమ్మడి నారక్కసిపై బడిరి. కాని ఎన్ని చేసినను ఆదయ్యము పోలేదు. మరియొక రుపవాసము చేసినచో నాభూతము పోవుననిరి. పాపము వారందరును రోజులతరబడి యుపవసించిరి. ఇట్లు వారెంతత్యాగము చేసినను లాభము లేకపోయెను. మరియొకరు భూతతృప్తికొరకు కన్నదానము చేయువలె ననిరి. వారికున్నదంతయు వారు దానముచేసిరి. కాని దయ్యముపోలేదు. చివర కొకవృద్ధుడు వచ్చి తాను చెప్పినట్లు చేసిన యారక్కసి తప్పక పోవునని. వారు సరే యని యతని సలహాను చెప్పమనిరి. అప్పు డొకపొడుగైన వెదురుకర్రకు కొంతగడ్డి, గుడ్డపీలికలు మొదలైనవి గట్టిగా తాళ్ళతో కట్టబడెను. దానిపై కొంత చేపచమురు పోయబడెను. అప్పు డావృద్ధుడు రెండు చెకుముకిరాళ్ళను తెప్పించి ఒకదానిపై నొకటి కొట్టెను. అప్పుడు నిప్పు పుట్టెను. అతడు దానితో నా వెదురుకర్ర చివరనున్న గడ్డి నంటించెను.

ఇట్టి దృశ్యమును వా రెప్పుడును గా వారి కదెంతయో చిత్రముగా దోచెను. అప్పు వెదురు కర్రను చేతితో పట్టుకొని యాగుహాలోనికి నిర్భయముగా చఱచఱపోయి యాదయ్యము, ఆయంధకారరక్కసి, మీ కెదురైనచో రెండుచెవులను పట్టుకొని బరబర యీడ్చుకొని రండని వారి నాజ్ఞాపించెను. మొట్టమొదట వా రతని మాటలను విశ్వసింపలేదు. వారిపూర్వులు ప్రార్థనలతోను, ఉపవాసములతోను, దానములతోను దయ్యము పోవునని చెప్పిరి. వా రవన్నియును సంవత్సరముల తరబడి చేయుచున్నను ఏమియులాభము లేకపోయెను. కాని నిన్నమొన్న తలయెత్తిన యీ వింతమనిషి మాటలు మాత్రము నిజము లెట్లగును? యని వా రాకాగడ నార్పివేసిరి. కాని అందులో దురభిమానగ్రస్తులు కానికొంద రా దీపమును తిరుగ వెలిగించి గుహాలోనికి పోయిరి. ఎంతదూరము లోపలికి వెళ్ళినను వారికారక్కసి కాన్పింపదాయెను! ఆగుహాలోని రంధ్రములలో నారక్కసి నక్కియుండు నని వారు ప్రతిరంధ్రములోనికి నాదీపమును జొన్పిరి. కాని దయ్యము కాన్పించలేదు. అదెప్పుడును అక్కడ లేనట్లే వారికి తోచెను. కనుక అజ్ఞానమే అంధకారమనురాక్షసి. అది మీహృదయకుహరములలో స్థావరమేర్పగచుకొనినది. అక్కడ యొకనరకమును కల్పించుచున్నది. దుఃఖములు, విచారములు, బాధలు, ఇవన్నియు నీయందే యున్నవి. అవి నీకు బాహ్యమున లేవు.

క నిన్ను తూలనాడెద రనుకొనుము. తిట్టెద. అనగా వారు, నీవు వాటిని గ్రహించుచో, నీకపకారమును కలిగించు యాహారమును తయారుచేయుచున్నారు. కాని నీవు వాటిని గ్రహించనిచో, లెక్కచేయనిచో, నీకట్టి క్రోధమును, యుద్రేకమును జనింపనే జనింపదు. రాము డెప్పుడును వాటిని తన కాపాడించుకొనడు. అతడు వీధులమ్మట బోవునపుడనేకమంది యనేక విధముల విమర్శించుచుందురు. కాని వాటి నతడు సరకుచేయనపుడును విశ్వసించనపుడును అవి యతని నేమిచేయును? ఏనుగలు పోవుచుండును. కుక్కలు మొఱగుచుండును.

ఇట్లు నిమనమ్మిళిత విందులను దరి జేరనీయనివాడును, గ్రహించనివాడును జ్ఞాని యని వేదాంతము చెప్పుచున్నది. అతడు వేటిచేతను వచింపబడడు; వేటికిని చలింపడు.

నీ నిజాత్మను తెలిసికొనుము. నీ నిజాత్మస్వరూపమ్మే! నీబ్రహ్మాత్వ మగుము! ఇతరులను నిదించువారియెడల దయకలిగి యుండుము. నేను పతితుడను, అధముడను, అవమానార్హుడను అను భావములను పోనాడుము. నీదేవత్వమును గ్రహించుము; అనుభవించుము. దీనికి విరుద్ధమైన దంతయు నంధకారము; అజ్ఞానము. నీలోనున్న యంధకారమే నీకొక నరకమును సృష్టించుచున్నది. ఇతరపద్ధతుల నెన్నిటి నవలంబించినను నీ వీ యంధకారమునుండి తప్పించుకొనజాలవు.

మహా సంపదల ముప్పది మూడుకో ... లు వచ్చి నను, నీయంధకారమును పోగొ... సంకల్పించి నగాని యవేమియు చేయజాలవు ఇట ... నాధారపడ కుము. ఈసంఘమును కాదని ఆసంఘమున జేరుట, ఈమతము గాదని ఆమతమున చేరుట, ఈదేవుడు కాదని మరియొక దేవుని మ్రొక్కుట, కృష్ణుడు కాడని క్రైస్తును, అతడు కాడని మరియొకనిని మ్రొక్కుట — మొదలగు వికారములవలన నెట్టిలాభమును లేదు. ఇట్టివి నీ వెన్ని చేసినను లాభము లేదు. జ్యోతియే నీయంధకారమును బాపును. జ్ఞానమే, అనుభవ జ్ఞానమే జ్యోతి. పవిత్రాత్మయందలి యకుంఠిత, యనుభవ విశ్వాసమే జ్యోతి. అదియే నివారణోపాయము. పరమ శరణ్యము.

స్త్రీపురుషరూపములో నున్న దేవత్వమా! ప్రతిశరీరములో నున్న ఓ నా నిజాత్మా! ఈయన్ని శరీరములలో నయున్న ఓ భగవతీ! ఓ తల్లీ! బాహ్యరూపములు, బాహ్య శరీరములు పూర్తిగా శూన్యమగునట్లు గ్రహింపగలుగు పరమసత్యమే జ్యోతి యని గుర్తించుము! జ్యోతి లేక సత్యము ఈబాహ్యశరీరముల నన్నిటిని స్ఫటికసదృశములుగా చేయును; వ్యక్తిభేదములను హరించివేయును. ఎవ డెట్లు పైకి కాన్పించినను జ్ఞానియైనవా డతని బాహ్యశరీరమును, కించ దాత్మనుకాక దేవత్వమునే చూచును. అతనికి బాహ్యశరీర

ము మా   కారము. అజ్ఞానమును పోగొ
ట్టుకొనుట   తెలిసి చూచుట; నిజాత్మను సత్య
మును, దేవత్వ   గ్రహించుట; విచారరహితుడును, భ
యరహితుడు నగుట.

ఓ దేవత్వమా! ఓ బ్రహ్మాత్మత్వమా! ఈయుని శరీరము లలోను ప్రతిబింబించుచున్న ఓ నా యమూల్యదేవతాగ్రణీ! ఇతరుల దృష్టిలో నెవరు శత్రువులుగా భావింపబడుచున్నా రో వారందరును నా నిజాత్మనే! ఎవరు మిత్రులుగ భావిం పబడుచున్నారో వారు కూడ నా నిజాత్మనే! బాహ్యశరీర ములను, కించదాత్మలను చూడకుము! ప్రతిశరీరములోను దేవ త్వమును చూచుటమాత్రమే గాక నీలోకూడ దేవత్వమును గ్రహించుటే జ్యోతి. దీనివలన నీవే దేవత్వము; దేవత్వమే నీవు అగుదువు. దేవత్వమే నా నిజాత్మకు మఱియొక నామము ఆ 'నేను' నిజాత్మ, సర్వత్ర కలదు. దానిని భావించుము; గ్రహించుము; అనుభవించుము. అన్ని కష్టములును, అన్ని బం ధనములును, అన్ని నిర్బంధములును, అంధకారమంతయు పటాపంచలగును. ఎట్టి సత్యము! ఎట్టి దివ్యదృష్టి! దీని నెవ రును నిర్వచింపజాలకపోవుట విచారకరము. ఇది వర్ణనాతీత ము; శబ్దజాలమున కగోచరము. ఇది సత్యము! సత్యము! దీనిని నీ వాసింతువేని, కోరుదువేని యిది నీకు తప్పక సిద్ధించును.

మనము ఖగోళశాస్త్రః ... నక్షత్రమండలిలోని నక్షత్రములకును ... న్నదూరమును, ఒక్కొక్క నక్షత్రముయొం ... కనుగొనుచో నీభూమి యంతయు నొక్క యణువు, ఒక్కబిందువు మాత్రమే యగును. అట్లే నీవు "జ్యోతులకెల్ల జ్యోతిని, భాస్కరులకెల్ల భాస్కరుడను, ప్రభువులకెల్ల ప్రభువును, దేవతాలోకమునకెల్ల దేవుడను" అని గ్రహింతువేని, ఈ ఖగోళ నక్షత్రములు, యీ చంద్రసూర్యులు మొదలైనవన్నియు నీ ముందర బిందుప్రమాణము లగును. నీవట్లు గ్రహింతువేని, యనుభవింతువేని యీ సాంసారికభూతము లన్నియు నిన్నేమి చేయగలవు? నిన్నెట్లు స్పృశించగలవు? నక్షత్రముల ముందర భూమియే బింమ వగుచో, శూన్యమగుచో, భాస్కరులకెల్ల భాస్కరుడై జ్యోతులకెల్ల పరంజ్యోతియైన, నా నిజాత్మముందర యీ సాంసారిక బాధలు, విచారములు శూన్యములు కాక మరేమగును? అనేకలక్షల సూర్యులు నశింతురుగాక! అనంతకోటిచంద్రులు మాయమగుదురుగాక! జ్ఞాని మాత్రము హిమవన్నగమువలె చలింపక నట్లే యుండును. వాని కేయపకారము సంభవింపగలదు? వాని నేది బాధింపగలదు? ఎంత విచిత్రము! ఎంత ఆశ్చర్యము! అట్టి యనంతమైన, అభేద్యమైన, అప్రమేయమైన జ్యోతియే నీ నిజాత్మ. ప్రజలు దీనిని మరచిపోయిరి. మనకండ్లకు మాయ యను

తెఱ ... స్కారుని మఱుగుపరచుచున్నది. ప్రి ... కారబంధురమై మనము దేనిని సరిగా చెప్ప ... ఘున్నారము. అద్వితీయ, అప్రమేయ, అఖండ పరంజ్యోతిని చిన్న యజ్ఞానమేఘ మావరించినది. దీనిని, యీదుర్బల, దుష్ట పిశాచమును పెఱికివేయుము; పోద్రోలుము. "నేను ప్రభువులకెల్ల ప్రభువును, జ్యోతులలో పరంజ్యోతిని, నిత్యుడను, అనిర్వాచ్యుడను" అని గ్రహించుము తత్త్వమసి. తత్త్వమసి. ఆహా! నీవీభావమును భావించుచున్నపుడు, దీనిలో తేలి యాడుచున్నపుడు సర్వమును, ప్రపంచమంతయు స్ఫటికమువలె నిర్దుష్టముగా కాన్పించుట లేదా?

రాముడు చరిత్రాంశములను గాని, యుత్కృష్టపురుషుల జీవితములను గురించిగాని చెప్పుట లేదు. ఇదంతయు నతని స్వానుభవమే! మీరును దీనిని స్వానుభవమునకు తెచ్చుకొనగలరు. మనము సత్యమును గ్రహించి దానిని యనుభవించునపుడు భూతలమును స్వర్గ మాంగళ్యముగా మార్చితి మని రాముడు మీకు చెప్పుచున్నాడు. అప్పుడు మనకు శత్రువులు లేరు! భయము లేదు! బాధ లేదు! విచారము లేదు! అది స్వర్గము! అది స్వర్గము!

మన మొక పర్వతముమీదనుండి చూచితిమేని క్రిందనుండు వస్తువులలోని నిమ్నోన్నతములును హెచ్చుతగ్గులు న

మన కేమియు కానరావు. కి [illegible] యీ
యిల్లు అతిమెత్తుగాను, ఆయిల్లు [illegible], ఆవీధి
చాల మెరకగాను, యీవీధి చాల [illegible] —యీవిధ
ముగా నంతటను హెచ్చుతగ్గులే కాన్పించును. ఇట్లే నీ వా
ధ్యాత్మికపర్వతరాజము నధిష్ఠించితివేని, నిజాత్మను తెలిసి
కొంటివేని, నీ యాంతరంగిక ప్రత్యాహారావాహనము నీకయ్యేనేని
మిత్రులు, శత్రువులు, అపకారి, ఉపకారియను సమస్తభేద
ములు, ద్వంద్వములు నశించును. ఈభేదదృష్టియే మన కసం
తోషమును, అరిష్టములను కలిగించుచున్నది. ఈదృష్టిని చా
లించి యుత్తమదృష్టిని పొందుము. అప్పుడు భేదములన్నియు
నశించి సత్యము సత్యము కాగలదు ఇదియే యేకత్వమని
వేదాంతము చెప్పుచున్నది. భగవంతుడే సత్యము. కాన్పిం
చునదంతయు మాయ; అజ్ఞానము.

ఈవిధముగా నీనిజాత్మను తెలిసికొనుము. ప్రపంచమం
తయు అయథార్థముగను అంతరంగమున నున్న భగవంతుడే,
దేవత్వమే, సత్యముగను నీకు గోచరమగువరకు నీసాధనను
చేసికొనుము. నీసోదరునిలోని దివ్యత్వమును గ్రహించజా
లక నీ వాతనిని మానవుడని సంబోధించుటచే మహాపరాధ
మును చేయుచున్నట్లు నీవు గ్రహించ జాలకున్నావు. అట్లు
చేయుటచే నీవాతనిలోని దేవత్వమునే చంపివేయుచున్నావు.
మాతృహత్య, భ్రాతృహత్య, ఆత్మహత్య యను అనేకహ

త్యలు [illegible] లోను, ప్రతి ప్రాణిలోను, యు
న్న దేవత్వ[illegible]లక పోవుటచే మనము దైవహ
త్యనే చేయు[illegible]. నీకు బాహ్యరూపములు, శరీర
ములు, నామములుమాత్రమే స్ఫురించునంతకాలము దుఃఖ
ము, బాధ తప్పదు. ఇట్లు నీలోనున్న దేవత్వమును చంపు
కొన్నంత కాలము నీ ప్రపంచమునుండి నాశనమగుచున్నా
వనుసంగతిని గ్రహించుము. ఇదియే యజ్ఞానాంధకారము.
ఈయజ్ఞానమే ప్రపంచములోని సమస్త దుఃఖములకును కార
ణము అనుభవ మెంతమాత్రమును లేనివారికి సత్యము కల
వలె నుండును. ఇది పరమసత్యము. దీనిని గ్రహించిన పర
మానందమును పొందుదువు. దీనిని భావించుచో, నాచరిం
చుచో నీవొక యద్భుతప్రపంచమున జీవించగలుగుదువు.
ప్రకృతిశక్తు లన్నియు నీకు సేవచేయును. సూర్యచంద్రులు,
గ్రహతారకములు, పృథివ్యాకాశములు సమస్తమును నీయా
జ్ఞకు బద్ధమగును. దీనిని నీవు నీ నిరంతరానుభవసాధనలచే
కనుగొనగలవు. తన నిజదివ్యత్వము నాస్వాదించువాడు, ఈవి
శ్వ మంతటితోను తనయైక్యతను చూడగొనునా డానందో
దధి నోలలాడడే! అనేక శతాబ్దములనుండి పోగుబడిన గు
హాంతరసాంద్రాంధకారము దీపము వచ్చుటతోడనే క్షణిక
కాలమైనను యాలసింపక పలాయన మగుట లేదా! అట్లే
నీపుట్టుకనుండియు సంచితమగుచు వచ్చిన యజ్ఞానమును

ఒక్క క్షణికములో నాశన త్వము, నీది వ్య తేజస్సు హృదయాంతర టతో డనే యజ్ఞానము పలాయనమగును.

రాముడు తన నిత్యానుభవముల నిసత్యమును కనుగొనెను. "నే నేవ్యక్తిని గాని చూచునపుడు నా కావ్యక్తి కాని, బాహ్యశరీరముగాని గాక యందులోని దేవత్వమే గోచర మగునపుడు నా కెట్టిబాధయు కలుగకుండెను. అట్లు కాక నేను బాహ్యశరీరమునే, వ్యక్తినిమాత్రమే చూడగలిగినపు డంతయు దుఃఖమయ మయ్యెను; అంధకారమయ్యెను. కాని ఈయనుభవములచేతను, జయపరంపరలచేతను నేనిప్పటికి కలలోకూడ నట్టిదోషమును చేయజాలని స్థితికి వచ్చితిని. అంతటను బ్రహ్మపదార్థమే తప్ప మరేమియు నాకు కాన్పించుట లేదు. మీరందరు నా నిజాత్మస్వరూపమే; నా యాత్మయే; మీశరీరములన్నియు నాశరీరమువంటివే నాశరీరమే; అని నేను భావించునపుడు మీరును నావలెనే భావించి తీరవలెను అను సత్యము నాకు ద్యోతక మయ్యెను."

మజనుడను యొకకాంతు డుండెను. అతడు తన ప్రియసిని ప్రేమించినట్లు మరెవరును ప్రేమింపజాలరు. కాని యతని ప్రేమ తన ప్రేయసిశరీరముకొరకు మాత్రమే యగుటచే నత డామెను చూడజాలకపోయెను. మీకున్న కోరికలన్నియు ఫలించవలెనన్న మీ రాకోరికలను విడనాడ

వలెను ... నతనువహించవలెను.' పాపము మను ... రుగొనలేకపోయెను. కాని ప్రపంచ మం... ప్రకాంతుడు లేడని చెప్పవలెను. కాని యతనికోరిక ...ల వేరకపోవుటచే నతడు పిచ్చివాడైపోయి తండ్రిగృహమును విడి యరణ్యములో తిరుగనారంభించెను. అతని కొక గులాబిపువ్వు కనిపించినచో నదియే తన కాంతయని దాని నాశ్లేషించుట కతడు పరువెత్తును సాలవృక్షమును జూచి దానిని చెక్కిటజేర్చును హరిణశాబక మతని చంచలాక్షివలె దోచి దానిని దార్కొనును. ప్రతివస్తువు తన కాంతస్వరూపముగా నతనికి గోచరించుచుండెను. అతడు వాటి బాహ్యశరీరములను దాటి ప్రతిచోటను తనకాంతశరీరమునే చూచుచుండెను. కాని యతని ప్రేమ విషయలక్ష్యమునుమాత్రమే కలిగియుండుటచే నతనికి దుఃఖమే యాశ్రయమయ్యెను.

మీరందరును మజనునివలెనే ప్రేమించవలెను. కాని భార్య బాహ్యశరీరము మీలక్ష్యము కాగూడదు. మీరు నిజతత్త్వమును, దేవత్వమును, మాత్రమే ప్రేమించవలెను. ప్రపంచమంతయు నానందముకొరకే కదా పరువులెత్తుచున్నది ? ఆనందమే బ్రహ్మము. పాప మితడు యథార్థానందము, బ్రహ్మము, యెచ్చటనుండునో కనుగొనజాలక పోయెను. చెట్లలోను, జంతువులలోను, పుష్పములలోను తన ప్రే

యసిని కనుగొనిన మజునుని. గముల
లోను సత్యమును కనుగొనువాడు ఎవరకు
మజునుడు తిరిగి తిరిగి స్మృతితప్పి యొక చోట పడి
పోయెను. అతనితండ్రి యతనిని వెతుకుకొనుచు నచ్చటికి
వచ్చిపడియున్న కుమారుని లేవనెత్తి ముఖముతుడిచి సేద
దీర్చి 'కుమారా! నీవు నన్ను గుర్తించితివా' అని యడిగెను.
కాని మజునుడు వెర్రివానివలె వెర్రిచూపులు చూడనారం
భించెను. అతని కీవిశ్వమున మరేమియు కాన్పించుట లేదు.
'తండ్రి యననేమిటి? తండ్రి యన నేమిటి?' అని యతని
శరీరమంతయు ధ్వనించుచుండెను. 'కుమారా! నేను నీతం
డ్రిని. నీవు నన్నిఁకను గుర్తించుట లేదా' అని అతడు మర
ల నడిగెను. 'తండ్రి యన నేమిటి' అని మజును డడిగెను.
చూచితిరా! అతని కీవిశ్వమంతటిలోను తన ప్రేయసి తప్ప
మరొకటి కలదా?

మజును డీయస్థిమాంసములపై, విషయములపై, చర్మ
ముపై చూపిన యనన్యప్రేమను సత్యముపట్ల కలిగి యుండు
టే జ్ఞానము. అదియే యాత్మానుభూతి. బ్రహ్మజ్ఞానము. నీ
కా దివ్యప్రేమ కలిగినపుడు, తల్లి, తండ్రి, సోదరులు, శత్రు
వులు, సమస్తచరాచరములు మొదలగు వన్నిటిలోను నీవు
బ్రహ్మత్వమునే చూడగలిగినపుడు, భార్యలో భార్యగాక
బ్రహ్మత్వమే నీకు కాన్పించునపుడు నీవు బ్రహ్మమే యగుదు

వు. ని ... నాములోనే పవిత్రస్నాన మాచరించుచు వు. ... ప్రాణములను విడిచెను. అతడుజీవించియున్నంత కాలము తన ప్రేయసిని చూడనే లేకపోయెను. చనిపోయినతరువాత నతని భగవంతునివద్దకు తీసికొనిరాబడెను. 'ఓ మూర్ఖుడా! నీ ... ప్రపంచకవిషయము నంతగా నేల ప్రేమించితివి? నీ ప్రేయసికొరకు నీవు వృథపుచ్చిన ప్రేమలో లక్షవంతు ప్రేమను నాపై చూపియుంటివేని నీకు నేను దేవేంద్రపదవి నిచ్చియుందునే' అని భగవంతుడనెను. "భగవంతుడా! నీప్రమత్తతకు నిన్ను నేను క్షమించుచున్నాను. నాచే ప్రేమింపబడుటకు నీకంత యుత్సాహమే యున్నయెడల నీవే నా ప్రేయసివై వచ్చినచో నీకోరిక సిద్ధించెడిదే! నాచే పూజింపబడవలెనన్న నా ప్రేయసి వేల కాకపోతివి?" అని మజునుడు భగవంతునే మందలింపజొచ్చెను. ఇతడంతయు తారుమారు చేసెను! అతనివలె మీరును అకుంఠిత ప్రేమ యుండవలెను. కాని సత్యమే, మీ నిజాత్మయే మీ లక్ష్యము కావలెను. దానినే మీరు సర్వత్ర చూడవలెను. గ్రహించవలెను. అనుభవించవలెను. తదితరమంతయు భ్రమ మజునునివలె మీరును భ్రష్టులగుదురు.

"అయితే దానివలన లాభ మేమి? మేము దానిని తెలిసికొనవలసిన యగత్యము లేదు. మానరకరూపమే మాకు సంతోషావహముగనున్నది." అని మీ రడుగవచ్చును.

మీ రెంతేని సంతోషము నొందుఁ [illegible] యెప్పటికైన నదియే మీపరమావధి యని [illegible] రించవలెను. కనుక నీమార్గమధ్యమున కుంటుకొనుచు మీ రేల యాలసించెదరు? ఏల వృధా కాలయాపన చేసెదరు? ఎప్పటికైన మీ రాస్థితిని పొందవలెను కనుక కర్దమమార్గముల నేల కౌగిలించుకొనెదరు? శీఘ్రగాములైన రైలుబండ్లు, ట్రాముబండ్లు లేవే! రెక్కలను ధరించియైనను మహావేగముగా పరమావధిని జేరక మార్గమధ్యమున కాలయాపన చేయుచు పడియుండుటలా!

నీ నిత్య, నిరంతరవాతావరణమును పరికించుము! నిన్నా పరమావధికి జేర్చుటే ప్రకృతివిధానమని నీవు గుర్తింపగలవు. ఇదియే ప్రకృతి తత్త్వము. నీవు ప్రశాంత, నిర్మలానందచిత్తమును కలిగి యుక్తస్థితియందే కొంతకాలముందువేని నీ కేదో శుభవర్తమానము, శుభము, మాంగళ్యము చేకూరుటను నీవు తప్పక నూహించెదవు. ఇది యనుభవవాక్యము. పరమసత్యము. ఈ శుభోదర్కస్థితిలో, నీప్రశాంతతలో, నీసామరస్యములో నీవున్నపుడు నీ కేపరమస్నేహితుడో, మ రేపరమహృద్యవిషయమో చేకూరును. కాని నీవీవిషయమునుచూచి మురిసిపోవుదువేని, దాని నత్యంతము ప్రేమించి నీకౌగిలింతలతో దానిని నలిపివేయుదువేని చివరకు దాని కేయనూహ్యాప్రమాదమో సంభవించి యదిమాయమగును ఈధర్మము ప్రతిహతము.

ఇ తోడనే నీవు విచారింతువు; బాధపడుదువు. ది యీవిచారముచేతను దోషము ను గ్రహించలేక బాహ్యపరిస్థితులను విమర్శింపనారంభింతురు. వాటిపై చిందులు త్రొక్కనారంభింతురు. దానితో మరికొన్ని విచారములు, బాధలు వారికి సంప్రాప్తించును. అప్పుడు వారు 'దురదృష్టము లెప్పుడును యొంటరిగా రావుకదా! అవి తండోపతండములుగా వచ్చి పడుచుండును' అని విలపించుచుందురు. ఏమిలాభము! ప్రజ లొకనాడు దురదృష్టములకు పాల్పడుటతోడనే తమసమత్వమును తిరుగ ప్రతిష్ఠించుకొనలేక బాహ్యపరిస్థితులను విమర్శించుచు, అజ్ఞానముచే చిందులుత్రొక్కుచు దురదృష్టపరంపరలను తామే తెచ్చిపెట్టుకొందురు. చిట్టచివరకు సమత్వము, వైరాగ్యము, కామముల కతీతులగుట, సౌమనస్యము, ప్రశాంతత చేకూరి దుర్భర, దుస్సహవిచార మేఘములు విడివడును. మంచిపరిస్థితులేర్పడును. కాని తిరుగ వెనుకటి కథయే జరుగును. బాహ్యవిషయములపై మోహము జనించి దుఃఖములు మరలప్రారంభమయి చిట్టచివరకు మతము శరణ్యమగును. విచారములును, బాధలును మతమునకు దారిచూపునని పెద్దలందురు.

ఇట్లు మీ నిత్యజీవితములలో రాత్రింబవళ్ళను మీరనుభవించుచున్నారు. సంతోషమును పగలును రాత్రియును దుఃఖ మనుగమించుచున్నది. రాత్రియను దుఃఖమును సంతో

షమనుదినము హెంటాడుచున్న ౦, విష
యములను మన మామోదించున యుత్పతన,
అధోపతనము లొకటితరువాత నొకటి ప్రచుండును. ఈ
యాంతరంగిక యుత్పతన అధోపతనము లేల కలుగుచున్నవి?
వాటియుద్దేశ్యమేమి ? నీ యాంతరంగిక భాస్కరుని గుర్తింప
జేయుటకే యివి యుద్దేశింపబడెను. భూమిమీద రాత్రింబవ
లులు కలుగుచున్నవి. కాని సూర్యుని కెప్పుడును దినమే
కాని రాత్రి కలదా ? సూర్యునిచుట్టు తిరుగుచు భూమియే
దివారాత్రములను కల్పించుకొనుచున్నది. సూర్యునిలో మా
త్రము రాత్రి లేదు. అక్కడంతయు బ్రహ్మతేజస్సే ! పగలే!
దుఃఖములు, విచారములు, బాధలు—ఇవన్నియు నీ యాం
తరంగిక స్వర్గమును వ్యక్తపరచుటకే యని గుర్తించుము. భా
స్కరులలోని కెల్ల భాస్కరుని, తేజస్సులలోని కెల్ల తేజస్సును
గుర్తించవలెను; గ్రహించవలెను అను భావమును నీలో
కలుగజేయుటే వీటి యుద్దేశ్యము. అట్లు నీవు గుర్తించుటతో
డనే ప్రాపంచికబాధలు, దుఃఖములు నీముందర పలాయన
మగును. ద్వంద్వము లన్నియు పటాపంచ లగును. నీవు వాటి
కతీతుడ వగుదువు. ఇవియే వీటియుద్దేశ్య మెట్లగుచున్నది ?
మొట్టమొదటి సంతోషములు నీకేమి బోధించుచున్నవి ?
మనము మన బ్రహ్మత్వముతో సహచర్యము చేసినపుడే,
దానిలో మగ్నుల మైనపుడే లేక విశ్వముతో సామనస్యము

పొందిన [illegible] ును. మనము విశ్వసౌమనస్యమును [illegible] సౌఖ్యములును మన వగును. ఈ ధర్మను [illegible] లేను. అని యువి బోధించుచున్నవి. దుఃఖ మేమి చెప్పుచున్నది? ప్రాపంచికములపై, మాయావిషయములపై సంగము కలిగినపుడు, రాగము కలిగినపుడు, నేను మోటాడుదునని చెప్పుచున్నది. ప్రాపంచికవిషయములు సత్యములు కావనియు, వాటికొరకు మన శక్తులను, కాలమును వృథచేయుట తగదనియు దుఃఖము చెప్పుచున్నది. రాముడు ప్రపంచచరిత్రనంతను [illegible] ధర్మముచేతనే రుజువు చేయగలడు. సంతోషము లన్నియును మనలో సౌమనస్యముండవలెననియు, విశ్వమంతటితోను, సర్వప్రకృతితోను ఐక్యతయుండవలెననియు బోధించుచున్నవి. దుఃఖము వ్యతిరేకసాంప్రదాయమును అనగా ప్రాపంచికవిషయములందు సంగ ముండకూడదనియు, వాటిని సత్యములుగా భావించరాదనియు చెప్పుచున్నది; సర్వత్ర యున్న భగవంతుని హత్య చేయరాదనియు, నామ, రూపములకు మురిసి యతనిని విస్మరింపరాదనియు చెప్పుచున్నది. సంతోషదుఃఖములు రెండును వేదాంతమునే బోధించుచున్నవి. సత్యమును గ్రహించదు కనుకనే ప్రపంచము దుఃఖభాజన మగుచున్నది. సత్యమును గ్రహించుచో నీ వానందమయుడవు కాగలవు

భారతదేశములో కుండలను చేతులతో చేయుదురు.

మట్టిని లెస్సగా కాళ్ళతో వ ... చిన్న
చిన్న ముద్దలుగా తీసికొని పైన ... లోపల
దేనినో యాధారముగా నుంచుకుము. ... న్యాయముగా
తగులుచుండు మర్దింపులన్నియు నీయభివృద్ధికే, నీవు బ్రహ్మ మగుటకే యని గుర్తించుము. నీకు కలుగుచుండు బాధలన్నియు నట్టిమర్దనలు; సంతోషము లన్నియు లోపలనుండు యాధారము. ఈ రెంటిచేతను శిల మేర్పడవలెను; ఈ రెండును నీదేవత్వమును పెంపొందించవలెను ఇట్టిబాధలను కల్పించుచు నిన్ను దేవత్వమునకు జేర్చుటే ప్రకృతిధర్మము నీవల్లభివృద్ధినొందనిచో విచారముపై విచారము, దుఃఖముపై దుఃఖము వచ్చిపడుచుండును. కుండ కాకారము వచ్చువరకును యివితప్పవు. ఈ 'లెంపపెట్టులు' తప్పవలెనన్న నీయాత్మను గ్రహించుము అదియే నీపరమావధి రాముని శరీరము నెవరైనను పూజించునపు డతడవమానమును పొందుచుండును. అతని యంతరంగమున యనంతమైన సంతోషము, ఆనందము, శాంతియు నుండగా ధనధాన్యములనుండియు, స్తోత్రపాఠములనుండియు కలుగు సంతోషమువలన నతని కేమియు ప్రయోజనము లేదు. దీనిని నీవు గ్రహించితివేని పేరుప్రతిష్ఠలకొరకు కాశించు భిక్షుకతత్వము నశించగలదు.

భారతదేశమున నొకస్త్రీ యుండెను. ఆమెకు తొమ్మండుగురు సంతానము కలరు. ఒక ముష్టివా డామెపెట్టిన బిచ్చ

మున కపటి యామె నాశీర్వదించవలె
నని 'ఓ నేడుగురుబిడ్డల తల్లిని చేతువు
గాక!' అని పాపము బిచ్చగాని యుద్దేశ్యము
మంచిదేయైనను కిదివరకే తొమ్మండుగు రుండుటచే
నది యిద్దరుపిల్లలను పోగొట్టుకొనవలయున ట్లయ్యెను. ఆమె
దానికిచింతించి మరియొకసారి యాశీర్వదింపుమన బిచ్చగాడు
తిరుగనట్లే యాశీర్వదించెను ఆమె కెంతయు రోషము గలిగి
వానిపై కోపపడుచుండ ప్రజలు గుంపుగూడిరి అతని యా
శీర్వచన మాశీర్వచనము గాక శాప మగుటకు వారెంత
యు నాశ్చర్యపడిరి. రామునిలో ననంత, యనిర్వాచ్యమైన
యానంద మున్నది. దాని నందరు కూడ యనుభవించె
దరుగాక ! అదియే మన కీప్రపంచవిషయముల నుండి
స్వేచ్ఛ నొసగగలదు ఈ శరీరము, ఈ వ్యక్తి హిమాద్రి
పొంత వెలయు గులాబివలె నజ్ఞాతవాసమును చేయునుగాక!
ఈ శరీర మురికొయ్యపై నుండవచ్చును; కారాగారమునమ్ర
గ్గవచ్చును; సముద్రతరంగములచే గ్రసింపబడవచ్చును; అగ్ని
హోత్రమున త్రోయబడవచ్చును. దీని కెన్నిజరిగినను నా
యానంద మనంతము. అది కొరతపడదు. ఆయానందము
ననుభవింతుము! ఆయాంతరంగిక పరమానందముచే ప్రాపం
చిక దంభములను, శశవిషాణములను, మౌర్ఖ్యములను తరిం
తువుగాక!

ప్రభువుల కెల్ల ప్రభు   ంలో భగ
వంతుడవుకమ్మ! తత్త్వమసి.

మానవుడు తనవిధికి తానే యాజమా౯   ప్రభువు

స్త్రీపురుషరూపములోనున్న సమస్తచరాచర విశ్వప్రభూ
త్తంసములారా!

మానవుడు తనవిధికి తానే యజమానియగుచున్నాడు; తన యునికికిని తన యవస్థకును తన సర్వస్వమునకును తానే కారకుడు; వాటి ననిటిని తానే కోరి తెచ్చిపెట్టుకొనును అను విషయమునుగూర్చి మనము చర్చింప నున్నారము. మన మిదివరలో మానవుని యథార్థతత్త్వమునుగూర్చి చర్చించియుంటిమి. యథార్థమానవుడు, మాయా విరహిత మానవుడు, బ్రహ్మమే! భగవంతుడే! అతడు బ్రహ్మము తప్ప మరేమియు కాజాలడు! యథార్థమానవుడు తన శరీరమునకు మాత్రమే కాక సర్వప్రపంచమునకును, ఈవిశ్వమంతకును, కూడ ప్రభువు. మనము 'మానవుడు' అనుదానిని వేదాంతులు చెప్పు సూక్ష్మశరీరము అనుయర్థముననే తీసికొందము; అనగా సంకల్పవికల్పములు, ఇచ్ఛాద్వేషములు, కామక్రోధములు మొదలగు మనశ్శక్తి గల మానవుడు. ఈ సంకుచిత భావములో తీసికొనినను మానవుడు తనవిధికి తానే ప్రభువగుచున్నాడు; కారకుడగుచున్నాడు.

వ ... నతరువాత తన యునికిని తానుచాలవ ... నగలడు. మార్చుకొనుచున్నాడు అను సంగతి మన ... దరకును విశదమే! మానవుని కొన్ని పరిస్థితులలో నుంచుడు. ఎట్టి పరిస్థితులలోనున్నను అతడు వాటి కతీతుడు కాగలడు; వాటిని శాసించుశక్తి వానియందు కలదు. అతిదరిద్రమునుండి యతడు తనదేశ మందరిలోను కూడ మహా ఐశ్వర్యసంపన్నుడు కాగలడు. గర్భదరిద్రులును, నిరుపేదలును కూడ నఖండయశస్సును, ఘనప్రతాపమును గాంచినట్లు ప్రపంచచరిత్ర చాటుచునే యున్నది. అట్టి యుత్కృష్టవ్యక్తు లెందరో కలరు. నెపోలియను, షేక్స్పియరు, విల్లింగిటను, కాళిదాసు, పోతన, శివాజీ మొదలగు యోధులును కవీశ్వరులును యిట్టివారు కారా? మన మీ ప్రపంచములోనికి వచ్చిన తరువాత నాజీవితములోనే మన పరిస్థితులను మార్చుకొనగలమని యీయుదాహరణలు చాటుట లేదా? కాని నీజన్మమును, నీతల్లిదండ్రులనుకూడ నీవే నిశ్చయించుకొనుచున్నావని వేదాంతము చెప్పుచున్నది. శిశువే ముందు కాబోవు మానవుని చూపుచుండును కదా! అంతే కాక శిశువే తండ్రికికూడ తండ్రి యగుచున్నాడు. తనతండ్రిని తానే నిర్ణయించుకొనుచున్నాడు. నీవు జాత్యంధుడవైనచో దానిని నీవే తెచ్చిపెట్టుకొంటివి. నీవు గర్భదరిద్రకుటుంబమున జన్మించినచో దానికిని నీవే కారకుడవు. నీవు దౌర్భాగ్యపరి

స్థితులలో జన్మించినను దానికిని పుట్టుకకు కూడ నీవే కారణము.

మానవుడు తన తల్లిదండ్రులను తానే యెట్లునిర్ణయించుకొనుచున్నాడు? ఆత్మ యొకశరీరమునుండి మరియొకశరీరమున కెట్లు ప్రయాణము చేయుచుండును? అను సమస్యను కొంతవరకు మన మిప్పుడు చర్చింపవలెను.

మానవుడు చనిపోవునపుడు సంపూర్ణముగా నాశనమగుచున్నాడనియు, అదియే ఆజీవి కాఖరుదశయనియు కొందరు భావించుచున్నారు. అతనిలో సహజముగానున్న యమరత్వభావముచే నేమి, మన స్నేహితులును బంధువులును చనిపోకుండ నుండవలెననెడు కోరికచే నేమి యీపాప్రపంచము నొకదానిని కొందరు మతాభిలాషులు సృష్టించి వారినందులో స్థాపించుచున్నా రని కొందరు భావించుచున్నారు. రెండవభావనలో కొంతసత్యమున్నది కాని యది పూర్తియైన సత్యము కానేరదు. చనిపోయిన తరువాత మనము స్వర్గమునకో నరకమునకో పోదు మనుసంగతి సంపూర్ణసత్యము కాదు. ఇక్కడ నొకమానవుడు చనిపోయి పాతిపెట్టబడె ననుకొనుము. "మట్టి మట్టిలో చేరినది" అని యీసమాధిపైనుండును. ఇందు సత్య మెంతవరకు గలదు? శరీరము మట్టియగుట సత్యమే కాని యది నశించుటలేదు. అది రూపాంతరమును మాత్రమే పొందుచున్నది. ఆశరీరములో నున్న పంచ

భూతస ... ుక రూపములోనున్నది. దాని
కవస్థాభేద ... కలిగినది. నీస్నేహితునియొక్క శరీ
రమే కొద్దిరోజుల ... నాసమాధిపై సుగంధపరిమళముతో
నొప్పు గులాబిపువ్వుగనో ఫలపుష్పభరితమైన మహావృక్ష
ముగనో కాన్పించుచున్నది. అది నశించుట లేదు.

శరీరమే నశించనిచో నిక నశించునదేది? ఆత్మ, బ్రి
హ్మము, లేక నీ నిజతత్వము నశించునా? అది నశించనేర
దు. దానికి చావు లేదు. అది యమృతము. అనశ్వరము. ఇక నశించునదేది? భావములు, కామక్రోధములు, సంక
ల్పవికల్పములు, ఇచ్ఛాద్వేషములు గల సూక్ష్మశరీరమా నశించునది? మానవుడు పాతిపెట్టబడెను కాని యివిమాత్ర
ము పాతిపెట్టబడలేదు. వీటి నెవరును పాతిపెట్టజాలరు. అయి
నచో నివి యేమైనవి? ఇవి యెచ్చట నున్నవి? ఈసూక్ష్మశ
రీరము, ఈ యాంతరంగిక భావసముదాయము, కామాదులు
సంకల్పవికల్పసముదాయసంచితఫల మంతయు, నేమగుచున్న
ది? ఈభావనాశక్తి యంతయు నేమగుచున్నది? ఇది దేనినా
శ్రయించుచున్నది? ఈప్రపంచములో నేదియును నశింపు కా
జాలదు. శూన్యము కానేరదు. అని యాధునిక శాస్త్రము
లు కూడ రుజువుచేయుచున్నవి. శక్తిరూపాంతరము చెందు
చు ప్రవహించుచుండునే కాని దానికి నాశము లేదు. పదా
ర్థముకూడ నశింపు కాజాలదు. ఈధర్మ మీ సమస్తవిశ్వము
ననుసరించును.

శరీరము నశించక రూ [illegible] ండ, ఆత్మ యెంతమాత్రమును చలించక [illegible] ్రతముగా, కల్పాంతము వఱకుండ యీయాకాశము [illegible] ు, మనశ్శక్తి, యీ యాంతరంగిక జీవితమునకు శక్తియు నాశమునొందునా? అదెప్పుడును నశింపజాలదు. శక్తికి నాశము లేదని యన్ని శాస్త్రములును ఋజువు చేయుచున్నవి. అది స్థలాంతరము నొందవచ్చును. రూపాంతరము నొందవచ్చును. అవస్థాభేదము నొందవచ్చును. కాని యదిమాత్రము జీవించియే యుండును. దానికి చావులేదు. మన మొక క్రొవ్వొత్తిని వెలిగించునప్పుడొక యరగంటలో వత్తియు, క్రొవ్వును సమస్తమును మాయమగుచున్నది. ఏమియు కాన్పించుట లేదు. కాని శాస్త్ర మేమి ఋజువు చేయుచున్నది? రసాయనశాస్త్ర మేమి సాక్ష్య మిచ్చుచున్నది? ఇందేమియు నాశము నొందుట లేదు. ఒక వంకరగాజుగొట్టముచే క్రొవ్వొత్తి కాలుచుండగా పోవువాయువును మొదలైనవాటిని పట్టుకొంటిమేని పదార్థ మావంతయు నశించుట లేదని నీకు తెలియగలదు. వేసవికాలములో తబుకులలోను, చిన్నచిన్న గిన్నెలలోను యున్ననీరు యింకిపోవుచుండుటను నీవు చూచుట లేదా? తెలియనివాడా నీరు నష్టమై పోయిన దనియు, నశించిన దనియు తలచును. ఆనీరు ఆవిరి యగుచున్నది. గాలిలో కలసియున్నది. దీనిని నీవు పరీక్ష చేసి కనుగొనవచ్చును.

ప్రకను నీలోనున్న మనశ్శక్తి, నీయాంతర , భావసంచయము సంకల్పవికల్పములు మొదలైన . క్తియంతయు నశించునట్లు పైకికాన్పించును కాని వేదాంతము తన యాత్మరసాయనశాస్త్రప్రమాణముచే నిందేమియు నశించుటలేదనియు నిదికూడ యనశ్వరమే యనియు రుజువుచేయుచున్నది. ఇది నశించనిచో నే మగుచున్నది? ఎందుపోవుచున్నది? నీ కాప్రపంచములో నేమి కాన్పించుచున్నది? చచ్చుట పుట్టుట. కొంతమంది చనిపోవుచున్నారు. మరికొంద రుద్భవించుచున్నారు. ఈచనిపోవువారి చిత్తశక్తి యంతయు, భావనాశక్తి యంతయు శూన్యమై పోవుచున్నదనియు; నశించుచున్నదనియు యనుకొందమన్న నది శాస్త్రవిరుద్ధ మగుచున్నది. పదార్థవిజ్ఞానశాస్త్రము, రసాయనశాస్త్రము మొదలగు ప్రకృతిశాస్త్రముల కిది విరుద్ధము; వ్యతిరేకము ఈశక్తి పోవుచున్నదని మన మొప్పుకొను నెడల ఒకవస్తువు శూన్యములోనికి పోవుచున్న దనవలెను. ఇది యసంభవము, ఒకవస్తువు శూన్యములోని కెన్నడును పోజాలదు. నాసతో విద్యతే భావః; నాభావో విద్యతే సతః॥ ఉన్నదానికి లేకుండుట యెన్నడును సంభవించజాలదు. లేనిదానికి స్థితి యెన్నడును కలుగదు. కనుక మనము చనిపోవునపుడు కూడ మన చిత్తశక్తి యుండుననియే విశ్వసింపవలెను. మరియొక టసంభవము కనుక మనము దీనిని యొ

ళ్ళకొని తీరవలెను. అట్లయిన ...న్నది ?

పుట్టుకను గురించి మనము ... యూజింపవల
సియున్నది. ఈప్రపంచములో ప్రజలు వివిధశక్తులతో, వివిధ భావములతో, వివిధవాసనలతో, వివిధబుద్ధులతో పుట్టుచున్నారు. ఒకనికి గుండ్రతల; ఒకనికి కోలతల; ఒకని కన్నుముక్కుతీరు వేరు; మరియొకని కన్నుముక్కుతీరు వేరు. చివరకు మానవులందరును యొకరినుండియొకరు భేదించుచునే యున్నారు. ఒకడు ఏకసంతగ్రాహి; ఒకడు మొద్దబ్బాయి. ఒకడు మహాద్భుతశక్తి సంపన్నతతో పుట్టుచున్నాడు; మరియొకడు మందుడు. దీనికి కారణమేమి? ఒక తల్లిదండ్రులకే పుట్టినవారిలోకూడ యెంతమాత్రమును పోలిక లేకుండుటే కాక వ్యతిరేకాశయములను విరుద్ధసంస్కారమును గలవారిని మనము చూచుటలేదా? విభీషణరావణాసురులొకేతల్లికి పుట్టుటలేదా? ఒకేకలాశాలలో చదువుచు, నొకేవిద్యార్థిగృహములో జీవించుచు, నొకే యుపాధ్యాయునొద్ద విద్యగరచుచున్న విద్యార్థులు వివిధభావములను, వివిధరుచులను, వివిధ శక్తులను ప్రదర్శించుట లేదా? ఒకనికి చరిత్రయం దభిరుచి; ఒకనికి రసాయనశాస్త్రమందు ప్రీతి మరియొకనికి గణితశాస్త్రమం దభినివేశము. ఒకడు చిత్రకారుడు; ఒకడు కవి; ఒకడు మొద్దు. వీరి శక్తులలోను, యభిరుచులలోను, సంస్కారములలోను భేదములు కాన్పించుటలేదా! చాల భేదములు

కాస్వ... నవరును కాదనజాలరు కొందరు పసితనమ... ...తిబుద్ధిబలులు; సింహాబలులు. శంకరుడు వాయుపుత్రుడు మొదలైనవా రెందరు లేరు! కొందరు పసితనమందే మందులు, బద్ధులు, కుంభకర్ణులు ఈ భిన్నరుచులను, ఈ భిన్నశక్తులను, భిన్నవాసనలను, భిన్నయభినివేశములను ప్రజలు కలిగియుండుటకు కారణమేమి? పుట్టుకయందే యీభేదము లెట్లు కలుగుచున్నవని వేదాంతము ప్రశ్నించుచున్నది. దీని కేదైన కారణముండనక్కర లేదా? ఇదియీశ్వరేచ్ఛ, భగవన్నిర్మాణము, భగవత్కటాక్షము లేక అతడు వారినట్లు సృష్టించెను అని చెప్పుటలో నర్థమేమియును లేదు. అది పైప్రశ్నలను తప్పించుకొను ప్రయత్నమే కాని దానికి సమాధానము కాదు. అది నీయజ్ఞానమునే సూచించును; అది యీశ్వరేచ్ఛ; అతడే వారి కా భిన్నశక్తులును, రుచులను కలిగించినాడని చెప్పుటకూడ శాస్త్రవిరుద్ధము. ఇచ్చట యొకవస్తువు శూన్యమునుండి వచ్చుచున్నదని నీవు మరల చెప్పుచున్నావు. ఇది యసంభవమని మనమిదివరకే సూచియున్నారము. కనుక నీ వివిధాభిప్రాయములను, వివిధశక్తులను, వివిధాభిరుచులను పిల్లలు తమతో మరియొక ప్రపంచమునుండి తీసికొని వచ్చుచున్నట్లు మన మొప్పుకొనవలెను. కాని వారు వీటన్నిటిని శూన్యమునుంచి తీసికొనివచ్చుట లేదు. ఇవన్నియు నేదోయొక వస్తువునుండియే రావలెను.

ఇవి తత్పూర్వమేయున్నవి. అనగ పూర్వ పురూపమునుండియే తీసికొని వచ్చుచి చితిరా! చనిపోవుటకు పూర్వము కొన్ని కామనలు, సంకల్పములు, యిచ్ఛాద్వేషములు మొదలగు కొంత చిత్తశక్తి యున్నట్లు కాన్పించుచున్నది పుట్టుకతో కొన్ని వచ్చుచున్నట్లు కాన్పించుచున్నవి. దీనిభావ మేమి? వేదాంత మీరెంటిని సమన్వయము చేయుచున్నది. మానవుడు చనిపోవునపుడు వానిలో కొన్నిభుక్తినొందని సంకల్పములుండును. అవి నశింపజాలవు. ఇక్కడ యొక మానవుడొకవిధమైన సంకల్పములతో పుట్టెననుకొనుము అవి శూన్యమునుంచి వచ్చుటలేదు. ఇంతకు పూర్వమే పాతిపెట్టబడిన మానవునిలోనున్న భావములే, కామములే యీనూతనముగా పుట్టినవానిలో తిరిగి పుట్టుచున్నట్లు మన మేల యంగీకరింపగూడదు? అట్లైనచో వస్తువు శూన్యములోనికి పోవుచున్నది. శూన్యమునుండి వస్తువు పుట్టుచున్నది యను అసందర్భసమస్య నివృత్తి కాగలదు. ఇదియే కర్మసిద్ధాంతము. దీనివలన పుట్టుక, చావు అనున వెంత ప్రకృతిసిద్ధములో తేటపడగలదు.

ఇంకొకవిధముగా చూచినను మీరీకర్మసిద్ధాంతము నంగీకరించవలెను. మరియొక తర్కముకూడ దీనికే ప్రోద్బలము నిచ్చుచున్నది. ఒకవిషయమును సులభముగా సహజమైన, సామాన్యమైన, సూత్రములచే సాధించగలుగునపుడు

దానిని ... హాస్పదమై, తెచ్చిపెట్టుకొనిన
సూత్ర ... ుట న్యాయవిరుద్ధము.

... కలుగుచున్న విరోధభావములను వివిధశక్తులను మేము కర్మసిద్ధాంతముచే సాధించము. అవిపారంపర్య అనగా తలితండ్రుల నుంచి వచ్చుచున్నవని మీరు చెప్పవచ్చును; శాస్త్రవేత్త లిట్లు వాదించవచ్చును. కాని కర్మసిద్ధాంతమునకును పారంపర్యకును భిన్నమేమియును లేదు; విరుద్ధము లేదు. పైగా కర్మసిద్ధాంత మీ పారంపర్యసిద్ధాంతమును స్థిరపరచుటే కాకుండ చనిపోవునపుడు మనకు పైకి కాన్పించుచున్నట్టి మనశ్శక్తి నాశమునుకూడ నిది సాధించుచున్నది. పారంపర్యము దీనిని సాధించజాలదు. కనుక కర్మసిద్ధాంతమీ పారంపర్యము కన్న కూడ విశ్వసనీయము. గమనార్హము. కర్మసిద్ధాంతము పారంపర్యము నెట్లు బోధించుచున్నది? మానవుడు చనిపోవునపుడు చిత్తశక్తి నశించుచున్నట్లు పైకి కాన్పించుచున్నది. క్రొవ్వొత్తి కాలిపోవునపుడు క్రొవ్వును, వత్తియు నశించిపోయినట్లు పైకి కాన్పించినను యన్యోన్యాకర్షణ శక్తివలన వాటిలో నున్న యుదజనియు, కర్బనమును ప్రాణవాయువుచే నాకర్షింపబడి నూతనపదార్థములు తయారగుచున్నవి. అట్లే యీకోరికలు, యీ సూక్ష్మశరీరము, మరణానంతర మిట్టి యాకర్షణశక్తిచేతనే మరియొకదానితో కలియుచున్నవి.

క్రొవ్వొత్తిలోని పదార్థములు నైన ప్రాణ వాయువుతో మాత్రమే కలసిన వాటి యభివృద్ధి కనుకూలించు పరిస్థితులుగ కే యాకర్షింపబడుచున్నవి. ఇట్లు భుక్తి కానట్టి కోరిక యును భుక్తి కొరకు తమ కనుకూలించు క్షేత్రమును వెతకికొనినవి.

ఈవిధముగా ప్రతిమానవుడు తన తల్లిదండ్రులను తానే నిశ్చయించుకొనుచున్నాడు. మానవుడు జీవించియున్నపుడు వాని కనేకకోరిక లుండును. అవి చాలవరకు వాని జీవితములోనే భుక్తిని గాంచవచ్చును. కొన్నిమాత్ర మట్లే యుండిపోవును వాటికి భుక్తి లేకపోవుటచే నవి నశించజాలవు. అవేమగును? తోటలో మొగ్గ కాన్పించినపు డది మరునాడు వికసించుచున్నది. పుష్పించుచున్నది. దానికోరిక సఫల మగుచున్నది. చీమలు మొదలగు క్షుద్రజంతువుల కోరికలుకూడ నెరవేరుచున్నవే! మానవుని కోరికలుమాత్రమే యేల ఫలించజాలవు? ప్రకృతి, దైవము, మానవునియేల పరిహాసించును? మన జీవితములో మన కోరికలు చాలవరకు ఫలించుట లేదా? మనకోరికలే కదా మనకార్యము లగుచున్నవి! అవియే కార్యము వెనుకనున్న మూలశక్తులు. కనుక భుక్తినొందని కోరిక లేమి కావలెను? భుక్తినొందని నీకోరికలన్నియు,నీమనశ్శక్తి యంతయు ఫలించి తీరవలెను. అవి యీజన్మలో కానిచో మరియొక జన్మలో నైనను ఫలించక తప్పవు. భుక్తియే వాటికి ముక్తి.

ఇక్కడ ... యుదయించుచున్నది మన
కు పూర్వజ... చనిపోయినతరువాత ముందు
జన్మములుకు ... మన కీవెనుక జన్మల జ్ఞాపక మేమి
యును లేకపోవుటకు కారణ మేమి ? జ్ఞాపక మనగా నేమి
యని మనము ప్రశ్నించుకొనవలెను. ఇప్పుడు రాముడు
మీతో పరదేశభాషలో మాట్లాడుచున్నాడు. భారతదేశము
లో రాము డెప్పుడును యింగ్లీషుభాషలో మాట్లాడి యెరు
గడు. మీతో మాట్లాడునపు డతని మాతృభాషలోని యొ
క్కమాటయైనను జారదు. అంతమాత్రముచే నతని మాతృ
భాష నశించినదా ? లేదు లేదు. అది యతనిలోనే యున్నది.
అతడు పెర్షియను అరబ్బీ మొదలగు భాషలలో మాట్లాడ
వలెనని సంకల్పించుచో నవన్నియు నొక్క త్రుటికాలములో
పైకి రాగలవు. కనుక జ్ఞాపకశక్తి యనగా నేమి ? మనలో
చిత్తసరము లేక సరస్సు కలదు. రామునిలో నున్న యీసర
స్సులో నిప్పుడు అరబ్బీ, పెర్షియను మొదలగు భాషలన్ని
యు అడుగుభాగమున చేరియున్నవి. కావలె నన్నచో నీసర
స్సు నొక్కసారి కదలించి వాటిని సరస్సు పైభాగమునకు
తెప్పించ వచ్చును. జ్ఞాపకమును తెచ్చుకొనుట యన నిదియే!
నీ వన్నియో విషయముల నెరుంగుదువు. కాని యవన్నియు
ను నీజ్ఞప్తియం దిప్పుడున్నవా? లేవు. కాని నీచిత్తసరస్సునొ
క్కసారి కదలించుచో నీ వా విషయముల నీనిమిషములోనే

జ్ఞప్తికి తెచ్చుకొనగలవు. సర   ానకు వచ్చుట తోడనే విషయములు మెదడుక

నీపూర్వజన్మము లన్నియును,   జీవితములన్నియును నీ జ్ఞానసరస్సుయొక్క యడుగుభాగమున స్థిరపడి యున్నవి. కావలెనన్న నీవు నీపూర్వజన్మవృత్తాంతములను జ్ఞప్తికి తెచ్చుకొనవచ్చును. అది యెంతమాత్రమును కష్టము కాదు. కాని అట్టిప్రయత్న మెంతమాత్రమును ప్రయోజనకారి కాదు. ఏలనన పరిణామసూత్రము ననుసరించి మన మందరమును పురోగమనమునే చేయవలెను. ముందుకే పోవలెను. గతము గతమే ! దానిని త్రవ్వుట యనర్థము. నీ వీప్రపంచములో చూచున వన్నియును, నివు ప్రేమించు వస్తుసముదాయ మంతయు, నిన్నాకర్షించు విశ్వమంతయు నీ వగుటచేతనే యట్లు చేయుచున్నా వని కూడ కర్మసిద్ధాంతము చెప్పుచున్నది. ఒకప్పుడు నీవు పర్వతరూపమును దాల్చి వాటిలో శయనించితివి ; నీవు నదీతోయములతో ప్రవహించితివి ; పాదపములతో పెరిగితివి ; పశువులతో పరువెత్తితివి. వీటినే నీ విప్పుడు గుర్తించుచున్నావు. చూచుచున్నావు, ఈ సత్యమును మనము మరియొక వాదముచే గూడ సాధించవచ్చును. జ్ఞాపకముంచుకొనుట, గుర్తెరుంగుట యనగా నర్థమేమి ? జ్ఞాపకమునకు తెచ్చుకొను వస్తువును నీవు తత్పూర్వమే యెరిగియుండవలెను గదా ? ఇదివరకు నీకు తెలిసిన

వస్తువునే నిర్ణయించుకొనగలవు. మీకొకయుదాహరణమును రాముడుపన్యసించు యుపన్యాసములకు వారి జలనుండి యిద్దరు పురుషు లెప్పుడును కలిసియే వచ్చుచుండిరనుకొనుము. నీవు వారిద్దరను జంటగానే చూచుచున్నావు. గాని యొకమిదవరోజున యొకడేవచ్చును రెండవవాడు రాకపోవును స్నేహితులందరును యితడేమయ్యెనని యడుగుదురు. మీస్నేహితు డెక్కడనున్నాడు? రాలేదేమి? అని ప్రతివాడును ప్రశ్నించును. వారిట్లెందుకు ప్రశ్నించుచున్నారు? వారిద్దరును యెప్పుడును కలిసియుండుటచేతనే, అట్టిజ్ఞప్తిచేతనే, యీప్రశ్న వేయబడుచున్నది. మనకెప్పుడును వారిద్దరును కలసి కాన్పించుచుండుటచే వారిద్దరును మన మనస్సులో నొకరివలెనే యైక్యమును నొందిరి. తరువాత మనకు వారిలో నొకడే కాన్పించినపుడు వెంటనే రెండవాని సంగతి జ్ఞాపకము వచ్చుచున్నది. మన మెదడులో నివిధముగా జ్ఞప్తి జనించుచున్నది. తత్పూర్వ మొకటియైననే కాని, కలసియున్ననే కాని, జ్ఞప్తి కలుగజాలదు పూర్వము తెలిసియున్నకాని జ్ఞప్తి లేదు.

మానవులందరును మర్త్యులు అనగా మరణించువారు. రాముడు మానవుడు. కనుక రాముడును మరణించవలెను. మనుష్యులందరును మర్త్యులు, రాముడు మానవుడు అని చెప్పుటతోడనే వెంటనే, మన మేఫలితమును సూచించకుండ

గనే, జ్ఞప్తి వచ్చినట్లే రాము గ్రడే యనుఫలిత
ము వానంత టదే తేటపడుచున్న - ఫలితమున
కెట్లు రాగలిగితిమి? మానవులందరు ర్త్యలు; రాము
డు మానవుడు రాముడు మర్త్యుడు అను మూడు యుపపాద
నలు కలవు మానవులందరును మర్త్యులు; రాముడు మాన
వుడు; అను రెండు యుపపాదనలను చేయుటతోడనే యెప్పు
డును కలసి కాన్పించుచున్న యిద్దరుస్నేహితులలో నొకస్నే
హితుడు రానప్పుడు వానిసంగతి యెట్లు జ్ఞప్తికి వచ్చుచున్న
దో, యట్లే మూడు యుపపాదనలలోను రెండు కాన్పించుట
తోడనే మూడవది జ్ఞప్తికి వచ్చుచున్నది. ఈజ్ఞాపకము త
త్పూర్వము వాని నెరిగి యుండుటవలననే కలుగుచున్నట్లు
మన మిదివరలో చూచియుంటిమి.

నీ వొకలెక్కను చేయుచున్నా వనుకొనుము. వెంటనే నీకొకఫలితము వచ్చుచున్నది ఇది నీకుజ్ఞప్తివలననే వచ్చుచున్నది. ఈజ్ఞప్తియే ప్రతివానిమెదడునందును సహజముగానుండుటచే జ్ఞప్తిచే నీమెదడుకు తట్టునట్టి విషయముల నన్నిటిని నీవు తత్పూర్వమే తెలిసికొని యుంటివని తేలుచున్నది. ఇట్లు నీకు జ్ఞప్తికివచ్చు విషయములను తత్పూర్వమే నీవు తెలిసికొని యుండవలెను గదా నీవు వాటినెప్పుడుపఠించితివి! నీవెప్పు డీజ్ఞానమును సంపాదించుకొంటివి? నీ కీజ్ఞానము నీపూర్వజన్మములలో కలిగిన దని వేదాంతము చెప్పుచున్నది.

అయ్యో! మనవి, మే కారకుల మైనచో మనమే యజమానులమైనచు, మేమెవరమును బీదవారము కావ వలెనని యెన్నడును కలలోనైనను కోరుకొనియుండమే! మే మెట్లు గర్భదరిద్రులమై పుట్టితిమి ? అని యడుగవచ్చును. మీరు సత్యమునంతను పూర్తిగా యోజించవలసియున్నది. అర్ధసత్యములపై నాధారపడక విషయముల నన్నిటిని చక్కగా గ్రహింతురు గాక! సత్యము నన్నివైపులనుండియు మీరు కూలంకషముగా పరీక్షించవలెను. నిజముగా ప్రతివాడును జర్మను చక్రవర్తి కావలెనని సహజముగా యాశించునా ? ప్రతివాడును కోటీశ్వరుడు కావలెనని కోరుచుండునా? అట్లు జరుగుటలేదు నెలకు రు 30 లు సంపాదించుకొనువాడు సహజముగా యే 40 లేక 50 రూపాయల కొరకో యాశించును. అత డెప్పుడును జార్జిచక్రవర్తి పదవి వాక్రమించవలెనని కోరుటలేదు. మీ యనుభవము మీకేమి చెప్పుచున్నదో యొకసారి చూచుకొనుడు !

మీరు మరియొకవిషయమునుకూడ యోజించవలెను. సాధారణముగా ప్రజలకోరికలన్నియు నసంబద్ధముగా నుండును. ఆకోరికల కొక తల తోక యుండక అవకతవకలుగా నుండును. వారు తమకోరికలను తమ పరిస్థితులతో సమన్వయింపజాలరు. వారు తమకోరికలకు బానిస లగుచున్నారే కాని యజమాను లగుటలేదు. కనుక వారు తమకోరికలచే

తనే యనేకబాధలకును, దుఃఖములు విచారములకును లోనగుచున్నారు.

పశువులవలె కేవల విషయలాలసులైనవారు మనలో కొందరున్నారనుకొనుడు. అట్టివారికి జ్ఞానసముపార్జన మవసరము లేదు మఱియు, 'నీతి' ఆధ్యాత్మికములు, కీర్తి, ప్రేమ ప్రతిష్ఠలు మొదలైనవాటిచెంతకు వారెంతమాత్రమును పోరు. ఈ విషయములు వారికి సుతరాము పనికిరానివగును. తమలో నున్న పశుస్వభావభుక్తినే యీవృకోదరులు కోరుచుందురు. ఇంద్రియలంపటత్వమే వీరి పరమావధి. ఇట్టివారు చనిపోవుదురు. వారి కోరిక లట్లే యుండును. అప్పుడు వీరి కెట్టి తల్లిదండ్రులు సంప్రాప్తమగుదురు ? వారి కోరిక లీడేరవలెనన్న వారు పండితకుటుంబములో పుట్టనక్కర లేదు. వారి మనోభీష్టము లెవియును తదభివృద్ధికొరకు శ్రీమంతులకుటుంబము నాశించుట లేదు; నాగరికతగల వంశమక్కర లేదు. దీనికి వేదాంత మేమిసమాధానము నిచ్చుచున్నది. ఇట్టివారికి సూకరదేహమో, శునకదేహమో చాల యనుకూలముగా నుండును. రాత్రింబవలులు తినుచున్నను విసుగు, విరామము చెందని యట్టి శరీరములు కాక మరేవి వారి కోరికల కనుకూలముగా నుండును? ఈవిధముగా మానవులు సూకరములైనను, శ్వానములైనను తమ విధికితామే యజమానులగుచున్నారు.

ఈ ప్రపంచ జను లందరును తమ కోరికలచే తమ కెట్టి ఫలితములు సంభవించునో, తమ కేస్థితికి పోదురో యావంతైనను యాలోచింపక యట్టివి తటస్థించినపుడేడ్చుట, తమ విధిని దూరుట, రొమ్ములు బాదుకొనుట, దంతములు కొరుకుకొనుట, పెదవులు విరచుకొనుట, తమ నక్షత్రములు మంచివి కావని దూరుట మొదలగు యశక్తిదుర్జనత్వమును చూపుదురే కాని యిదంతయు తమ కామముల ఫలితమే యని గ్రహింపకున్నారు !

భారతదేశమున నొక కవి యుండెను. అతడు మహాబుద్ధిశాలి ; నిపుణవచనములచేతను, హాస్యరస వృష్టిచేతను నతడెట్టివారినైన యానందాబ్ధి నోలలాడింపగలడు. అతడొక రాజువద్ద యాస్థానకవిగా నుండెను. ఒకనాడతడా రాజు కనేకాద్భుతహాస్య రసభరితములగు కథలను చెప్పుచుండ రాత్రి చాల పొద్దుపోయెను. రాజు యింటికిపోయినతరువాత కూడనా కథలలోని చమత్కృతిచే నిద్రనుకూడ మరచిపోయెను. అతని రాణి యిదంతయుచూచి మీరు నేడేల యింత పొద్దు చేసిరి ? ఇంకను నిద్రరాకున్నదేమి ? అని ప్రశ్నించెను. ఆ రాజు రాణి కా కవివృత్తాంతమును చెప్పి యతని చమత్కృతిని, చిత్రవిచిత్రకథలను వర్ణించుచు మరింత పొద్దుబుచ్చెను. ఆ రాణి యా కవిచమత్కృతిని, చిత్రకథలను తానుకూడ విని యానందింపవలెనని యతనిని తన రాణివాసమునకుగూడ

గొనిరమ్మని రాజును వేడుకొనెను. మరునా డాకవి రాణివా సమునకు తీసికొని రాబడెను. అతడు రాణివాసమున తన కవిత్వమును, చిత్రకథలను నతిశ్రావ్యముగ తన మనోహర కంఠము నెత్తి గానము చేసెను. అప్పు డాకవి తనకు నేత్రరోగము కలదనియు, నంధుడననియు చెప్పుకొనెను. కాని అతడు నిజముగా యంధుడు కాడు. తా నంధుడ నని చెప్పుచో రాణి వాసమున తన యిచ్చవచ్చిన ట్లుండవచ్చుననియు, అంతఃపుర స్త్రీలందరును అంధుడగుటచే నట్టివానివల్ల తమ కేమియు మోసముండదని విశ్వసింతురనియు, వా రతనివద్దకు ఘోషా లేకుండగనే వచ్చుచు పోవుచుందురనియు, వారి యంతఃపుర విస్రబ్ధసంభాషణలనన్నిటిని తాను వినవచ్చుననియు, నతడట్టి రోగము నభినయించెను. అతడు గ్రుడ్డివాడని యెంచి రాజత నిని రాణివాసమునకు బోవుట కనుమతించెను. కాని సత్యము బయటపడకుండు టెట్లు? పాతాళమున కణగద్రొక్కబడిన సత్యము ద్విగుణీకృత వేగమున తలయెత్తకుండునా? అనంత కాలవాహిని సత్యముయొక్క నాటకరంగము కాదా?

ఒకనా డీకవి యొక యంతఃపురపరిచారిక నేదియో వస్తువు తెచ్చిపెట్టుట కాజ్ఞాపించెను. కాని యాపరిచారిక తనకు తీరిక లేదనియు తా నింకొక పనికి నియోగింపబడె ననియు చెప్పెను. అప్పు డతడు మరియొక పరిచారిక నాపని చేయుమనెను. అప్పు డామె 'యిక్కడ కుర్చీ లేదు' అని బదు

లు చెప్పెను. నా కొక చెంబుతో నీరు కావలెనని యితడు తిరుగ యడిగెను. ఇక్కడ చెంబు లేదు. మరియొకచోటకు బోయి తెచ్చెదనని యామె చెప్పెను. 'అదిగో! అది చెంబు కాదా! లేదనెదవేల' యని అతడు ఆతురతతో తననుతాను మరచిపోయి యామెపై కసరుకొనెను. చూచితిరా! సత్యమిట్లే యబద్ధపుకోరులను గాడిదలను చేయును! ఆమాట వినుటతోడనే యాపరిచారిక నీరు తెచ్చుటకు బదులు వానిని గుట్టును, వాని ద్రోహచింతను రాణికెరిగించెను. "అతడు గుడ్డివాడు కాడు. అతడు కుటిలాత్ముడు. అతనిని యంతఃపురమునుండి సాగనంపవలెను." అని యామె నిజవృత్తాంతమును చెప్పగా వెంటనే యతని నచ్చటనుండి పంపివేసిరి.

చిత్రము! ఇట్లు జరిగిన మరిమూడుదినముల కతని కండ్లు పోయెను. అత డంధుడైపోయెను. దీనికి కారణమేమి? అత డేలయంధుడయ్యెను? అతని యిచ్ఛచేతనే యత డంధుడయ్యెనని కర్మసిద్ధాంతము చెప్పుచున్నది.

తన విధి కతడే యజమానియయ్యెను. మరెవరును యితనిని శపించియుండలేదు. అంధత్వము నిట్లు తెచ్చిపెట్టుకొనిన తరువాత నతడు రోదనముచేయును; రొమ్ముల బాదుకొనును; నేలబడి యేడ్వసాగును. ఏమిలాభము!

ఒక వృద్ధుడు తననెత్తిపై పెద్ద కట్టెలమోపు నొకదానిని గొంపోవుచుండెను. అతడు జరాభారముచే కృశించి

యుండెను. పైగ జ్వరపీడితుడయియుండెను. సూర్యు డాకస వీధిని తీక్షణజ్వాలలను ప్రసరింపజేయుచుండెను. అత డెంతయో డస్సి యొకచెట్టునీడను చేరి కట్టెలమోపు నచ్చట పారవైచి యుస్సురనుచు "ఓమృత్యుదేవతా! రమ్ము! రమ్ము! నీవు వచ్చి నన్నేల యీభారమునుండి తప్పించజాలవు." అని మృత్యువు నాహ్వానించెను. అంతలో మృత్యుదేవత ప్రత్యక్షమయ్యెను; అత డాకాలని వికృతాకారమును, భయంకర దృశ్యమును చూచి గడగడవణకుచు నీ వెవడవని ప్రశ్నించెను. "నేను నీవు పిలిచినయముడను; కాలుడను. నీవు నన్ను పిలపించితివి కనుక నీ కోరిక నీడేర్చుటకే నేను వచ్చితిని" అని మృత్యుదేవత యనెను. అప్పు డాముదుసలి భయకంపితుడై, అయ్యా! నిన్ను నేను నాప్రాణములను తీయుటకు పిలువలేదు. ఈకట్టెలమోపును నానెత్తిపై పెట్టుటకే నిన్ను పిల్చితిననెను.

ప్రజ లిట్లే చేయుచుందురు. నీబాధలు, నీదుఃఖములు, నీవిచారములు, నీమనోవ్యథలు-యివన్నియును నీయాహ్వానముల నంగీకరించియే వచ్చుచున్నవి. వీటి కన్నిటికిని నీవే యాజమాన్యమును వహించి యవి సంభవించునపుడుమాత్రము విచారించుచున్నావు. మృత్యువు నాహ్వానముచేసి యది వచ్చుటతోడనే విచారసాగరమున మునుగుచున్నావు. ఇది యసంభవము. కర్మ ననుభవించుట తప్పునా? ఒకవస్తు

వుకు కిమ్మత్తును చెల్లించినతరువాత దానిని తీసికొనకతప్పునా? వేలములో నీవెక్కువ పాటదారువైనపుడు వస్తువును కొనక తీరునా ? గుఱ్ఱము పరువెత్తునపుడు బండి యనుసరించకుండు టెట్లు ? నీవు నీకోరికను వెలిబుచ్చినపుడు దానిఫలితమును స్వీకరింపకుండు టెట్లు ? సాధారణముగా మానవులు వృద్ధాప్యములో చనిపోవుటకు కారణమేమి ? యౌవనములో కొద్దిమందిమాత్రమే చనిపోవుదురు. వృద్ధాప్యము వచ్చుట తోడనే శరీరములు వ్యాధిగ్రస్తమగును. వారు వ్యాధిచే దుర్బలత్వమునకును, మనఃక్లేశములకును లోబడి మృత్యువును కోరుచుందురు. మృత్యువు వారి యాహ్వానము నంగీకరించును. కనుక నీచావును నీవే తెచ్చిపెట్టుకొనుచున్నావు. ఇది యును నీయిచ్ఛాధీనమే ! ప్రతివాడును ఆత్మహంతకుడే ! యని వేదాంతము చెప్పుచున్నది. నీవు కోరుటతోడనే మృత్యువు వచ్చుచున్నది. యౌవనములో కొందరు చనిపోవుచుం డుటకు కారణమేమి ? రాముడట్టి యనేకమంది యువకుల యాంతరంగికజీవితములో పరిచయమును కలిగి యుండెను. అతడు వారి జీవితరహస్యములను పూర్తిగా తెలిసికొనెను ; వారి ననేకవిధముల పరీక్షించి చూచెను. నిజముగా యీ యువకు లందరును తమ హృదయాంతరాళమున మృత్యువు నాహ్వానముచేసిరి. వారు తమ పరిస్థితుల కెంతయు దుఃఖించి వాటితో ప్రాణము విసిగి యని యెట్లైన మారిన చాలునని.

కోరుకొనిరి. కావలెనన్న మీరును యిట్టిపరీక్షను చేసి సత్యమును తెలిసికొందురుగాక !

భారతదేశమున నొక కలాశాలలో ధీమంతుడైన పండితు డుండెను అతడు తన జీవితమునంతను తన సర్వస్వమును, ఆకలాశాలకొరకర్పించి తత్కలాశాలాభివృద్ధికి పాటుపడుచుండెను. ఇంతలో నతని దృష్టిమారిపోయెను. అది యొక మతమునకు చెందిన కలాశాల. అతని హృదయము వికసించెను; మనస్సు విశాలమయ్యెను. భావములు పరిపక్వము నొందెను. ఇట్టి స్థితిలో నతడు ప్రత్యేకమతమునకు చెందిన కళాశాలలో, సాక్షికదృష్టికలవారితో కలసి పనిచేయుటయసంభవమయ్యెను తోడిపండితుల కితనిచూచిన కష్టముగా నుండెడిది. ఇట్లు వారెంత కాలము బలవంత సాహచర్యమును చేయుగలరు. తన జీవితము నంతను దానికొరకే ధారపోసిదనని యతడు వ్యాఖ్యానముచేసెను. దానిని భంగపరచు టెట్లు? అతని హృదయ మొకచోట నుండెను. శరీరమిక్కడ చిక్కుకొనెను. శరీరహృదయములు విడివడియుండు టసంభవముకదా ! అతడు చనిపోయెను. అతని పరిస్థితులింకొక విధముగా మారుట యసంభవమగుటచే మృత్యువే యాపనికి బూనుకొనెను. చూచితిరా ! మృత్యువు మనము కోరుటచేతనే వచ్చును. దూరదృష్టితో యోచించిన నది మన మనుకొను నట్లు పెనుభూతము కాదు. పిశాచముకాదు.

నీపరిస్థితులకును, నీవిధికిని నీవే యజమానివి. ప్రజలు దుఃఖముల పాలగుటకు కారణమేమి ? వారిని కష్టము లేల యెదుర్కొనుచున్నవి ? వారి కామముల యన్యోన్య సంఘర్షణమే దీనికి కారణము. నీవొక పనిని చేయునట్లు కొన్ని కామములు ప్రోత్సహించును. మరికొన్ని కామములు తద్విరుద్ధమైన కార్యాచరణకు గడంగ ప్రోద్బలము చేయును. రెండువిధములైన కోరికలు నీలోనుండును. కొన్నికోరికలవలన నొకకవి, వక్త, పండితుడు, మతబోధకుడు లేక మరేవిధమగు ప్రజాసేవకుడో కావలెనని యుండును. మరికొన్ని కామములు వీటన్నిటిని విడనాడి యింద్రియలోలత్వమును బలపరచును అప్పుడేమిజరుగును ? రెండుకోరికలును సిద్ధించవలెనుగదా ! ఒకటి యీడేరవలెనన్న రెండవదానికి స్వస్తి చెప్పవలెను. కనుక నదియొక బాధ. రెండవది సిద్ధించిన మొదటిది సిద్ధించదు కనుక నదియును విచారకారణమే ! ప్రజల కష్టము లిట్లే సంభవించును.

భారతదేశమున నొక డిద్దరుభార్యలను వివాహమాడెను. ఒకభార్య మేడమీద నివసించుచుండెను. రెండవభార్య మొదటియంతస్థులో నివసించుచుండెను. ఒకనాడొక దొంగ వారియింట బ్రవేశించెను. అతడు యావదాస్తిని దోచుకొనిపోవలెనని సంకల్పించెను. కాని రాత్రియంతయు యింటిలోనివా రెవరును నిద్రపోకుండుటచే వాని కేమియు

ను చిక్కకపోయెను. అత డేమియు తోచక కొట్టుమిట్టులా డుచుండగా బల్లున తెల్లవారెను. ఇంటిలోని వారి కాదొంగ పట్టుబడెను. వానిని మేజిస్ట్రేటుకోర్టుకు తీసికొనిపోయి పోలీసు కేసుచేసిరి. అత డేమియును దొంగిలించ లేదు. కాని కన్నమును త్రవ్విలోపల ప్రవేశించెను. ఈయపరాధమున కతను దండనార్హుడని మేజిస్ట్రేటు నిశ్చయించి యతనికి శిక్షను విధింపబోవుచుండగా నత డిట్లనెను. "ప్రభూ ! మీరు నాకెట్టిశిక్షనైనను విధించవచ్చును. నన్ను చీకటికొట్టులో పెట్టించుడు; కాకులకును గద్దలకును పారవేయించుడు; నాశరీరమును తగులపెట్టించుడు; మీ రేమిచేసినను సరేకాని నాకొక్క శిక్షను మాత్రము విధించవ"ద్దని యత డామేజస్ట్రేటును వేడుకొనెను.

మేజిస్ట్రేటు ఆమాటల కాశ్చర్యపడి ఆశిక్ష యేమిటని యడిగెను. "ప్రభూ! నన్నుమాత్ర మిద్దరుభార్యలకు భర్తను చేయవద్దని మిమ్ము వేడుకొనుచున్నాను. నా కాశిక్ష కలనైనను యుండకుండునుగాక" అని యతడనెను. మేజిస్ట్రేటు కాశిక్షబోధపడక యట్లందువేమి? అది శిక్ష యెట్లగునని ప్రశ్నించెను. అప్పు డతడు తను పట్టుబడిన యుదంతము నిట్లు చెప్పెను. "నే నొకచోటనక్క దొంగిలించుటకు వేచియుంటిని. కాని యజమాని రాత్రియంతయు నామేడమెట్లమీదనే చిందులు త్రొక్కుచుండెను. అతనిని మొదటిభార్య మే

డపైకి రమ్మని రెక్కపుచ్చుకొని లాగుచుండెను. రెండవ భార్య క్రిందకురమ్మని కాలుపట్టుకొని యీడ్చుచుండెను. ఈకొట్లాటలో యతనితలవెండ్రుక లన్నిటిని యూడబెరికిరి. కాలి మేజోళ్ళను చింపి ముక్కముక్కలుచేసిరి. పాప మీశీతకాలపురాత్రియందంతయు నతఁడు వడవడ వణకుచుండెను. ఈవిధముగా నేను చిక్కుబడితిని. నాకు దొంగిలించుట కవకాశమే లేకపోయెను." మీకష్టము లన్నియును, దుఃఖము లన్నియును, మీకోరికలలోని యన్యోన్యసంఘర్షణచేతనే జనించుచున్నవి. మీకోరికలలో వైరుధ్యమే కాని సామరస్యముండదు. అవి పరస్పరము పోరుచుండును. గృహకల్లోలము బయలుదేరినతరువాత గృహము నిలుచుటెట్లు? కనుక హృదయపరిశోధనము గావించుకొనుఁడు. మీమనస్సులను పరీక్షించుకొనుడు. అచ్చట మీకేమైనను శాంతికలదా? మీ రేక లక్ష్యమునే కలిగియున్నచో, ఏక కార్యదీక్షనే వహించుచో మీసంకల్పము లీడేరును. మీకెట్టిదుఃఖములును సంభవించజాలవు. మీలో నాసామరస్యము లేనిచో కొంపకూలుట తప్పదు; విచారములు మిమ్ము పట్టి పల్లార్చును.

కనుక మీవిధికి మీరే యజమానులు. ఒకనికి నీచాశయములును, ఉదాత్తాశయములును కూడ యుండవచ్చును. ఈరెంటికిని పోరుజరుగును. కాని విశ్వపరిణామసిద్ధాంతము ననుసరించి యీపోరాటములో నగ్రతగలదానికే జయము

చేకూరును. అదియే ప్రకృతి విధానము. ఏది బలవత్తరమై నదో యదియే జయించును. కాని బల మెట్లు చేకూరుచున్నది? దేనివలన కలుగుచున్నది? వేటిలో సత్య మెక్కువ యుండునో, యేవి న్యాయ, ధర్మబద్ధములో, యేవి పవిత్రములో, యేవి బ్రహ్మప్రీతిపాదకములో యట్టికోరిక లే జయించును. ప్రతివాడును ప్రాణాంతకము సంభవించినను యభివృద్ధిని పొందితీరవలెను. నీవెల్లప్పుడును విషయానురక్తుడవై పడి యుండజాలవు; స్వార్థపరత్వమే నీపరమావధి కాజాలదు. కుక్షింభరత్వమే మోక్షము కాదు; నీవు క్రమముగా, విధాయకముగా యభివృద్ధిని గాంచవలెను.

ఇదియే ఆనందము. ఈకర్మసిద్ధాంతమే ప్రతివానికిని యానందము నొసగూర్పజాలినదై యున్నది.

మీకోరిక లెందుకు సఫలము కావలెను! అమృతత్వమే నీయథార్థతత్త్వమని వేదాంతము చెప్పుచున్నది. నీయాత్మ అమృతము రాముడు భగవంతుడే! అతడమృతుడు. నీకోరికలు, నీమనస్సు, నిశరీరము—యివన్నియును సనాతన సత్యసలిలములలో తరంగములు, చిన్న చిన్న కెరటములు. కనుక నీ వేతత్త్వముతో చేయబడితివో యాతత్త్వమే వాటి యందును యీపవిత్రము కలదు. ఆపరాత్పరుడే యీవిశ్వమునంతను తన యుచ్ఛ్వాసముగా చేసినాడు; విశ్వమంతయు నాయుచ్ఛ్వాసమే! కనురెప్పపాటుకాలములో నే నీవిశ్వ

మును సృష్టించితివి. నీవును నీకనురెప్పపాటు కాలములో నీవిశ్వమును సృష్టించుకొంటివి. మనకోరిక లన్నియును కొంతయాబ్రహ్మత్వ తత్త్వమును, కొంత కించదహంకారతత్త్వమును కలిగియున్నవి. ఈబ్రహ్మతత్త్వమున్న కారణముచేతనే మన కోరికలు సఫలము కావలసివచ్చుచున్నవి. కాని మాయ నాధారముచేసికొనివచ్చినకోరిక లీకార్యసాఫల్యమున కడ్డు తగులుచున్నవి. కోరికలలో బ్రహ్మతత్త్వ మెట్లున్నది ? అని నీ వడుగవచ్చును. కోరిక లనగా ప్రేమయే! ప్రేమయన భగవంతుడే! కోరికలన్నియు ఆకర్షణశక్తివంటివి. ఆకర్షణశక్తి అనగా నేమి? భూమి చంద్రుని యాకర్షించుచున్నది సూర్యుడు భూమి నాకర్షించుచున్నాడు. ఒకగ్రహము మరియొక గ్రహము నాకర్షించుచున్నది. ఒక పరమాణువు మరియొక పరమాణువు నాకర్షించుచున్నది. ఇదియే విశ్వప్రేమ. ప్రేమతత్త్వము. అణువుల నన్నిటిని బంధించుచున్న శక్తి యేది? ఒకయణువు మరియొకయణువు నాకర్షించుచున్నది. నీవు దాని నాకర్షించుచున్నావనగా దానిని కోరుచున్నావని యర్థము. ఆకర్షణ మంతయు కోరికే కాని మరియొకటి కాదు. కనుక కోరికలలో బ్రహ్మతత్త్వమున్నది ఈతత్త్వముచేతనే యవి సాఫల్యము నొందవలసివచ్చుచున్నది. ఆకోరికలే స్వార్థపరత్వ ప్రేరితములైనపుడు, అనగా మాయచే నావరింపబడినపుడు తత్సిద్ధి యాలస్యమగుచున్నది కనుక నీకోరిక లన్నియు నీదేరవ

లెనన్న, మాయను స్వార్థపరత్వమును తగ్గించవలెను. దానిని లేకుండ చేసి బ్రహ్మతత్వమును వృద్ధిచేయవలెను. అప్పుడు సంకల్పసిద్ధుడ వగుదువు. నీకోరిక లన్నియు ఫలించును. నావిధికి నేనే యజమానినని నీవొకసారి గ్రహించునపుడు నీకు పరమానందము చేకూరుట లేదా! కండ్లుమూసికొని ఓంకారమును ధ్యానించుచు నావిధికి నేనే యజమానిని; నేనే ప్రభువును, అని నీవు గ్రహించునపుడు దుఃఖములకును, ఏడ్పులకును, పెడబొబ్బలకును తా వెచ్చటనుండును! నీపరిస్థితులను నీవు దానితో మార్చుకొంటివి. నీప్రభుత్వమును గ్రహించుము. నీపరిస్థితులకు నీ వెన్నడును బానిసవుకావని గ్రహించుము. నాపరిస్థితు లెట్టివైనను, నాగృహస్థితి యెట్లున్నను, ఈశరీరము కారాగారమున బంధింపబడినను, ప్రవాహాంతరంగములలో కొట్టుకొనిపోవుచున్నను, రాక్షసపదఘట్టనచే చూర్ణీకృత మగుచున్నను మరేమైనను సరే నేను బ్రహ్మమును; నాపరిస్థితులకు యజమానిని. నేను శరీరమును కాను. నేను నావిధికి ప్రభువును. నాస్నేహితు లందరును మత్కృతములే; నేను శత్రువు లనుకొనువారందరును నాసృష్టియే! నాకోరికయే నాకొరకు వీరిని సృష్టించెను. ఓస్నేహితులారా! మీరు నాసంకల్పస్వరూపులే! ఓశత్రువులారా! నాసంకల్పసిద్ధికొరకే మిమ్మును నేను సృష్టించుకొంటిని! ఈసత్యమును మీరు గ్రహించుడు! మీకు బ్రహ్మానందము సమకూడును.

అనుభవ పరిజ్ఞానము.

"అర్థరహితమైన వర్థజీవితము నొక్క నిముసమైనను గడపువాడు తనశ్మశానమున కొకయడుగు ముందుకు వేసినవాడగుచున్నాడు."

పాండిత్యము వేరు పరిజ్ఞానము వేరు. అవి రెండును యొకటే కాజాలవు. అవెల్లప్పుడును సంయోగమును కలిగి యుండవు. పాండిత్యము భూతకాలముకొరకు వెనుకకు చూచును. పరిజ్ఞానము భవిష్యత్తుకొరకు ముందుకు వీక్షించును. మన భావికర్తవ్యకర్మను తెలియజేయునదే పరిజ్ఞానమని నిర్వచింపబడుచున్నది. దాని నాచరించుటే సుకృతము.

సుకృతము లేని పరిజ్ఞానము బరువుచేటు. కాని కోరిక కార్యముగాను, శాస్త్రము కళగాను, జ్ఞానము శక్తిగాను యెట్లు రూపాంతరమును జెందునో యట్లే పరిజ్ఞానముకూడ సుకృతముగా మారగలదు. భావము క్రియగాను, యుపదేశము లాచరణగాను యెచ్చట మారుటలేదో యచ్చట మానసికాజీర్ణవ్యాధి లేక యాధ్యాత్మిక మలబద్ధము విధాయికముగా సంభవించుచున్నది. ఒకకవి యిట్లు వ్రాయుచున్నాడు. "నేను మనుష్యులను, విషయములను తరచి తరచి చూచితిని. ప్రజలు తమ ప్రార్థనలను క్రమక్రమముగా నాచరణకు పెట్టనిచో నట్టి ప్రార్థనలవలన లాభమే లేదు. నీ వేదైనను కావలెనని యం

తఃకరణశుద్ధిగా కోరెదవేని చేతులు జోడించుకొని వెక్కి వెక్కి మొఱ్ఱలు వెట్టుచు బిగ్గరగా పలువార్లు లేరు నడుముకట్టి పురుషకారమును చూపుము.”

బాహ్యపరిస్థితుల నవలోకించి యోగ్యములు ప్రమాదరహితములు నైన మార్గములను చేసికొను శక్తియే జ్ఞానమునకు ప్రధానలక్షణము. అవసరములకు తగినట్లు కార్యములను మార్చుకొనలేకపోవుటే యజ్ఞానము. ‘మార్పు లేక నాశము’ ఇదియే ప్రకృతియొక్క భీషణశాసనము. అభివృద్ధిచెందుచున్న యీకాలముతో నీవును ముందుకు పోవలెను. అప్పుడే యీ జీవితపోరాటములో నీవు జీవించియుండగలవు. (భారతదేశమా! నీవు దీనిని గమనించవలెను)

శ్రీకృష్ణుడర్జునున కీపరిజ్ఞానమును గురించి యిట్లు సూత్రప్రాయముగా చెప్పియుండెను. “నీకు కర్మచేయుటకు మాత్రమే యధికారము కలదు; కర్మఫలితములపై నీకెట్టి యధికారమును లేదు. కర్మఫల మెన్నడును నిన్ను బాధించకుండునుగాక! అట్లని యకర్మకు నీ వెప్పుడును బానిసవు కాకుందువుగాక! ఈయోగము నభ్యసించి కర్మను చేయుము. ధనంజయా! సక్తతనుమాత్రము దరికి రానీయకుము. ఫలాఫలములు రెంటియందును సమత్వమునే చూపుము. జయాపజయములు రెండును నీకు సమమే! సమత్వమే యోగము”

యుద్ధరంగమున ప్రవేశించుము; అదియే నీధర్మము! కాంతుడు ప్రేయసిని ప్రేమించునట్లే నిజమైన యోధుడు కర్మను వరించును. ఆహవరంగమున మడసెదవా నీవు సత్యదేవతకు యశస్సును చేకూర్చెదవు. (అర్హులైనవారు జీవించుటే విశ్వపరిణామసూత్రముకదా) నీవే జయింతువేని నీద్వారా, అక్షయుడును సత్యమునే ప్రకాశింపచేయుదువు. జయశీలుడ వగు నీవే సత్యముకాని యాహవరంగమున నశించు నీశరీరముగాని మరేశరీరముగాని సత్యము కాదు. నీవెప్పుడును జయశీలుడవే! సత్యములు స్వయం ప్రకాశకములు; కనుక నీవును నీజీవిత కెత్తినటె స్వయంప్రకాశకుడవు కమ్ము! స్వయంజ్యోతి వగుము. చనిపోయెదవా నీవ స్వర్గము నలంకరించెదవు! జయించెదవా పృథ్వీతలమునకు సార్వభౌముడ వగుదువు! కనుక ధనంజయా! లెమ్ము! యుద్ధసన్నద్ధుడ వగుము లాభాలాభములు, సుఖదుఃఖములు, జయాపజయములు నీకు సమములే! అవెన్నడును నీకు లేనేలేవు! ఈభావముతోనే యుద్ధమును చేయుచో నీకు పాప మెన్నటికిని సంభవించదు"

ఆధ్యాత్మికాభివృద్ధియే యథార్థజయము కాని బాహ్యలాభనష్టములు కావు. కనుక జయ మెంత శుభోదర్కమో యపజయముకూడ నంత శుభప్రదమే!

ఓ మంగళాశయసీరవతంసమా! నీ వీవిశ్వకేళీరంగమున నున్నాడవు. సాగింపుము! అనవరతకేళిని సాగింపుము!

మానవుని యెన్నికష్టము లెదుర్కొనునో యతని శీల మంత సాన పెట్టబడును.

ఈ భూతలస్వర్గమును నరకప్రాయముగా చేయునట్టి కష్టపరంపరల నాలింగనము చేయుము; కష్టములన్నియు నిన్ను పాతాళమునకు క్రుంగదీయుటకు గాని, లేక కొరమాలిన కొయ్యవలె చైతన్యహీనుని చేయుటకు గాని కాక నిన్ను ముందుకు పొడుచుటకే యని గ్రహించుము. మూఢుడవంతులు దుఃఖములే నీసుఖములగును గాక! సాగింపుము! యుద్ధమును సాగింపుము! బాధను నిగ్రహించుము; తెలిసికొనుము; అభివృద్ధిగాంచుము; కష్టములను సరకు చేయకుము. సాహసించుము. దెబ్బలను సహించుము. చిత్ర మిచ్చటనే కలదు. ఈయద్భుతము నీకేగోచరము కాగలదు. అపజయము కాన్పించినచోటనే జీవితములో జయము కలదు. ఇది హాస్యాస్పదముగా గాన్పించినను యాత్మానందము నొసగును.

సూక్తులు, నీతులు, సూత్రములు, ప్రమాణములు 'ఇది చేయుము' 'ఇది చేయరాదు' అను నిర్బంధవిధులు మొదలైనవి బుద్ధిపూర్వకముగనో యబుద్ధిపూర్వకముగనో బ్రహ్మభావమం దకుంఠితవిశ్వాసము నుంచనివారిపట్ల నిష్ఫలములు. చైతన్యవిహీనమైన శవముయొక్క కాలికండరమునో చేతికండరమునో కదలించి బూటకజీవితము నుత్పాదించు విద్యుచ్ఛక్తివలె నివిబాహ్యవిధానములు. ఛాందసప్రకరణములను,

మెట్ట వేదాంతమును విడిచి యాంతరంగికానుభవసత్యములను ద్యోతకపరుచునట్టి పరిజ్ఞానలక్షణము.

"బలవంత మెప్పుడును బలవంతమే! దానికి యథార్థ బలము చేకూరదు." ప్రేమచే నిర్మింపబడని గృహము సైకత గృహము.

మహాత్ముల యద్భుతకార్యము లెప్పుడును 'పరిశ్రమ ఫలితములే' యనుమాట సత్యము కాని యితరుల దృష్టిలో నేది యపరిమితబాధ నొసంగు పరిశ్రమయో యది మహాత్ముల దృష్టిలో మాత్ర మానందమె యగుచున్నది. 'నేను అను స్వార్థకించదాత్మతో' చేయబడు చైతన్యరహిత, రసవిహీన గార్దభకర్మ మన కవసరము లేదు. కర్మ దానంతట నే యాత్మసాధనమైన నీద్వారా జరపించుకొననిచో నీగాడిద మోత యంతయు నిరర్థకము. పేరుప్రతిష్ఠల నాశించు యసత్యకించదాత్మచే నీడ్వబడు రసవిహీన నిరర్థక కృషినే శంకరుడు బానిసత్వ మని నిర్వచించెను.

ఒకపిల్లవాడు హుషారుగా యీల వేసికొనుచుపోవుచుండును. ఒకపోలీసు వానిపై కన్నెఱ్ఱజేసెను. అప్పుడాపిల్లవాడు 'నే నీలను వేయుచుంటినా? లేదు. దానంతట దే యీలవేసికొనుచున్న'దని బదులు చెప్పెను!

కోయిల యాకసవీథుల నంటు సాలతరుశాఖలపై నధివసించును. వెంటనే ముద్దులొలుకు పికరుతము లంబరవీథిని ప్రతిధ్వనించును. ఇట్లే కించదాత్మను విశ్వాత్మలో హోమము చేయుము. సచ్చిదానందముతో నీయైక్యమును గ్రహించుము. వెంటనే యానందప్రవాహ మానంద వీరకర్మకలాపముగా ప్రకటిత మగును. ఇదియే ప్రబోధజీవితము; ఇదియే నీజన్మహక్కు.

“తనలో తా నాత్మానందమును కనుగొనుట బహు కష్టము. కాని దాని నింకొకచోట గ్రహించుట యసంభవము” అని స్కోఫనుహారు చెప్పుచున్నాడు.

మహాత్కార్యము లన్నియును కించదాత్మసంబంధము లేకుండ యహంకారరహితముగనే జరుపబడెను. భాస్కరుడు స్వయంప్రభాభాసమానుడై సాక్షీమాత్రముగా నిర్లిప్తతతో ప్రకాశించును! వెంటనే నదులు హిమవన్నగాగ్రములనుండి ప్రవహించుచున్నవి; వాయువులు మందహాసముతో ప్రకంపించుచున్నవి; ప్రకృతియంతయు చైతన్యముతో నుజ్జీవిత మగుచున్నది; పశువులు మేల్కొనుచున్నవి; మొలకలు మొలకలెత్తుచున్నవి; పుష్పములును కమలములును వికసించుచున్నవి; శిశువులు, స్త్రీలు, పురుషులు మొదలగువారి నేత్రకమలములుకూడ సూర్యభగవానుని దర్శనమాత్రముచే వికసించుచున్నవి.

నీవు విశ్వాత్మవలె, తేజోనిధివలె, ఆనందసరస్సువలె ప్రకాశించిన చాలును. యశోనిధీ! సచ్చిదానందములు నీ నుండి విరాజమాన మగును. పుష్పము వికసించును! వెం టనే పరిమళము దానంత టదే వ్యాపించుచున్నది.

ఈత నేర్వనివాఁడు దురదృష్టవశమున నీటిలో మునిగి పోవును. సహజముగా నీరు వానిని తేలగొట్టును. కాని యతఁడు ధైర్యమును విడి, శాంతమును పోఁగొట్టుకొని కాళ్ళ తోను, చేతులతోను తన్నుకొని మునిగిపోవుచున్నాడు. విచారోత్కంఠతలచే గిజగిజ కొట్టుకొను కించదాత్మయే మానవుని ముంచివేయుచున్న ముంపుడురాయి. "ఇజ రేలుదేశ ములో నొక యరణ్యమున ప్రతిదినమును యమృతము వర్షిం చుచుండెను. కాని మోసెసుయొక్క దుష్టగణములోని యాత్మజ్ఞానశూన్యులు కొందరుల్లిపాయలు కావలెనని కోరు కొనిరి. వెంటనే యమృతము వర్షించుట మానివేసెను."

తలనొప్పి, నడ్డిగూఁను, గుండెదడ మొదలైనవి యెప్పుడు కలుగుచున్నవి? కాళ్ళతో నడుచుటకుమారుగా తలతో నడ చునపుడే యిట్టివిపరీతములు సంభవించుచున్నవి. పాదములను భూమిమీఁదనే యుంచుము! తలనుమాత్రము గాలిలో నుం చుము (స్వర్గీయానందము నే పూరించుము) భగవద్విధానమును తలక్రిందులు చేయకుము. ధూళిని శిరమున దాల్చి యదియే

యుదారజీవిత మని పొంగిపోకుము ! యథార్థతత్త్వమును విడచి బాహ్యరూపమునే మహాప్రసాదముగా భావింపకుము.

కుక్కగొడుగులకొరకు ప్రయత్నము చేయువాడు పాలవృక్షములను తనకాళ్ళక్రింద తొక్కివేయునని పెద్దలు చెప్పుదురు. సోదరా ! అఖండసచ్చిదానందమును (నీయాత్మను) కోలుపోయి స్వల్పపు లాభనష్టములకొరకు కేలపరితపించెదవు?

బాధ్యతలతో మునుగుచు పేరుప్రతిష్ఠలకు ప్రాకులాడుచు, విధాయికములకు బద్ధుడగు కించదాత్మ నిజముగా చేయగలుగున దేదైనకలదా ? అట్టియెడ గుఱ్ఱపుతుంటెపైనున్న జోరీగకూడ తానే గుఱ్ఱమును బరువెత్తించుచున్నట్లును, బండిని తోలుచున్నట్లును మురియవచ్చును.

ఆనందమయమగు సత్యపథమున నీయహంకారమును చొరనీయకుము. ఆసత్యశక్తిని విశ్వసించుము. ఏశక్తిచే యబుద్ధిపూర్వకముగ నేచిన్నక్రిమి యుత్తమమైన దివ్యమానవరూపముగా పరిణామము నొందెనో యట్టిపరమాత్మ, అట్టిదివ్యతత్త్వము నీయందింకను కలదు. ఆబ్రహ్మము నశించుటగాని నిద్రించుటగాని లేక నీయందు సదా జాగరూకుడై యుండ నీకు పతనమెక్కడిది ? "తరంగలీల మెచ్చటకు గొంపోవునో తెలియకుండ పక్షులు సముద్రశయనమును చేయుచున్నవి. సూర్యచంద్రులను, గ్రహములను, నక్షత్రములను నాశ్లేషించు

యఖండబ్రహ్మానందరసాబ్ధిపై మనమును విశ్రమించవలెను.” విచారములును బాధలును నీవు నీబాహ్యపరిస్థితులచే బంధింపబడినాడ వనుటకు నామాంతరములు. దైవదూరమైన యిట్టి కారాగారభ్రమను తరిమివేయుము. బాహ్యప్రకృతిని పాలించు తత్త్వము నీయా తరంగికతత్త్వమునుండి భిన్నమైనచో శిరము వంచి విధికి నమస్కరించవలసినదే. కాని పరిస్థితులచే నావరింపబడినట్లు నీ వొకవంక కాన్పించుచున్నను నీవే యాపరిస్థితులవలె కూడ కాన్పించుచున్నావు. అద్దము నాచేతిలో నున్నది. నే నద్దములో నున్నాను. మానవునిలో నున్న పరమాత్మను నిరాకరించుటచే దేవదూతకూడ నరకమునకు త్రోయబడినట్లు మహాన్నదీయ మతగ్రంథములు బోధించుచున్నవి. మానవునిలోనున్న బ్రహ్మమును తెలిసికొనినచో మహాపాపికూడ స్వర్గమును పొందుచున్నాడు.

“ నేనే అందరిలోను యున్నాను; నాతత్త్వమే యందరిలో నున్నతత్త్వము” అను యనుభవ, సచేతన జ్ఞానమే జ్ఞానము. అది విశ్వాసముమాత్రమే యనుట న్యాయముగాదు. ఇదియే యుత్తమోత్తమ శాస్త్రము; వేదాంతజ్ఞానము. ఇదియే యుత్తమోత్తమ కళ. ఇదియే యుత్తమోత్తమధర్మము.

సత్యమునకు చివరపరీక్ష యెద్ది ? మనజీవితములను మనము దాని కర్పణచేయవచ్చును. ఈదృశ్యప్రపంచము

వెనుకనున్న సత్యమునకు నీవు నీయాత్మ సమర్పణనుచేయ వచ్చును. "నేను నావిశ్వజనకుడును ఒకటే" తత్త్వమసి.

ఆకర్షణ సూత్రము విశ్వాసము నెప్పుడైనను భంగ పరచిన భంగపరుచవచ్చును గాని యాధ్యాత్మికైక్యతమాత్రమెన్నడును నిన్ను వంచింపజాలదు. ఈయైక్యతను నీవొక్కసారి యనుభవించుము. ప్రపంచమంతయు నీశరీరమువలెనే నీకు సేవజేయును. ఓమాయామోహిత మానవుడా! వెండిబంగారములు నీజీవితమునకు భీమా నొసంగగలవా? ప్రాణమునకు చైతన్యమును, వెండిబంగారమునకు కాంతిని, సూర్యచంద్రులకు, తేజస్సును నొసంగునది నీవే యని గుర్తించుము.

ఇతరుల యభిప్రాయములు, ఛాందసాచారములు, హిమాలయములవంటి విషయములు మనుష్యుల నణచివేయుచుండుటచే వారుతగినయభివృద్ధిని పొందజాలకున్నారు; ఒక యడుగైనను ముందుకు పోజాలకున్నారు. అనీతికరమైన మాధ్యములనన్నిటిని యికనైనను విడుము. ఈప్రపంచము నీలో ప్రవేశించునపుడెల్ల దానిని కఱగించు ద్రవపదార్థమొకటి నీమనస్సులో నుండవలెను. ఈవిశ్వమునంతను కఱగించు యాత్మజ్ఞాన మను ద్రవము విశ్వమును కఱగించుకొని తనలో నుంచుకొనినను తన స్వచ్ఛతను, నిర్మలత్వమును పోగా

ట్టుకొనజాలదు. యథార్థచింతనము నీకలవడినచో స్వర్గము విరిగిపడుచున్నను, భూమిబ్రద్దలయి యావులించుచున్నను యవి నిన్ను ముందుకుగొంపోవు మంగళతూర్యములే యగును. నీకు శత్రువులే యుండరు. గానములో యుదాత్తానుదాత్తస్వరములు క్రమశుద్ధిని కలిగియుండవచ్చును. కానియాస్వరములను పరీక్షించుటచేతను, పోల్చుటచేతనుమాత్రమే గానరసము గ్రాహ్యము కానేరదు; ఆగానమునకు తేజమును గలిగించునట్టియు, ఆధారమైనట్టియు, మూలకారణమైనట్టియు నుత్తుంగభావగంభీరతకును ఆస్వరములకును గలసంబంధము ననుభవించుటే గానమును గ్రోలుట యగును.

అట్టే బాహ్యధర్మములను, స్థూలకార్యకారణములను చూచినంత మాత్రముననే గ్రాహ్యము కానేరదు. ప్రకృతి మానవ శరీరమైనపుడే దాని సత్యము గ్రాహ్యమగును సర్వమును గ్రహించినగాని, భావించినగాని, నీవు సర్వమును తెలిసికొనజాలవు. నామరూపముల కతీతమైన యంతరంగమును పరీక్షించుట, యథార్థతత్వము నవలోకించుట, నదులను పర్వతములను, అరణ్యములను వనములను, రాత్రిని, దివమును, నక్షత్రములను, మేఘములను, స్త్రీలను, పురుషులను, పశువులను, దేవతలను—ఈయన్నిటిని యాత్మతత్త్వభావముననే ప్రవేశించుట—యిదియే జీవి

తము; ఇదియే యాత్మజ్ఞానము; ఇదియే యనుభవపరిజ్ఞానము.

ప్రపంచ మంతటితోను తనయైక్యత నెవరు తెలిసికొందురో వారి నీ విశ్వమంతయు సేవించితీరును. వారి యాజ్ఞలను శిరసావహించును. ఇది యనుభవసిద్ధాంతముగాని మెట్ట వేదాంతముకాదు. తత్త్వమసి యనుజ్ఞానము హృదయాంతరాళమున ప్రవేశించుటతోడనే అంతయు ప్రేమమయమగును. విశ్వైక్యభావమును, బ్రహ్మానందమును స్వయంప్రభాభాసమానుడగు భాస్కరునివలె ఫాలమున వేష్టించక పోయినను అప్రయత్నముగనే యద్భుతశక్తిగాను, యమోఘక్రియగాను భౌతికరూపమున ప్రవహించుచుండును.

సంపూర్ణము.

శాశ్వత పోషకులు.

1. శ్రీయుత దేశోద్ధారక కాశీనాథుని నాగేశ్వరరావు పంతులుగారు, చెన్నపట్టణం.
2. నడింపల్లి సుబ్బరాజుగారు, కోడూరుపాడు.
3. బాజాల చలమయ్యశాస్త్రిగారు, రాజమండ్రి.
4. దేవులపల్లి సోమయ్యగారు, ఆకిరిపల్లి.
5. చింతలపాటి బాపిరాజుగారు, పత్తేపురం.
6. తాడి పెదసూరయ్యగారు, నత్తారామేశ్వరం.
7. బెజవాడ రామచంద్రారెడ్డిగారు, బుచ్చిరెడ్డిపాలెం.

రాజపోషకులు.

8. దామోజీపురపు సత్యాధిరావుగారు, కొవ్వూరు.
9. శ్రీరాజా వెంకటాద్రి అప్పారావు బహద్దరు జమీందారువారు, నూజివీడు.
10. చేడ నారాయణమూర్తిగారు, తొండంగి.
11. పెన్మెత్స రాజంరాజుగారి కుమారులు సత్యనారాయణ రాజుగారు, రేలంగి.
12. రావుసాహెబ్ కళ్లి చిట్టిఅబ్బాయినాయుడుగారు, పూళ్ల.
13. పసల సోమయ్యగారు, తాడేపల్లిగూడెం.
14. ముళ్లపూడి తిమ్మరాజుగారు, జమీందారు, తణుకు.
15. ఇందుకూరి సీతారామరాజు, లక్ష్మీపతిరాజు గార్లు, మువ్వ.
16. ద్వారంపూడి సోదరయ్యగారు, నత్తారామేశ్వరం.
17. ద్వారంపూడి వెంకయ్యగారు, నత్తారామేశ్వరం.
18. వెలగల బాపిరెడ్డి సుబ్బారెడ్డిగార్లు, ఆరవల్లి.
19. వెలగల శ్రీరామరెడ్డి, తాడి నాగిరెడ్డిగార్లు, ఆరవల్లి.
20. జవ్వాది లక్ష్మయ్యగారు, పెనుగొండ.

21. డాక్టరు తేతలి సత్యనారాయణగారు, తాడేపల్లిగూడెం.
22. గాడేపల్లి సత్యనారాయణగారు, వకీల్, రామచంద్రపురం.
23. సుంకవల్లి సుబ్బారాయుడు బ్రదర్సు, నాచుగుంట.
24. పేరి విశ్వనాథశర్మగారు, బండార్లంక.

పోషకులు.

25. డాక్టరు జీడిగుంట రామరాజుగారు, నిడదవోలు.
26. పల్ల సూర్యనారాయణగారు, వకీల్, కొవ్వూరు.
27. బలిజేపల్లి సుబ్రహ్మణ్యంగారు, వకీల్, తణుకు.
28. తల్లాప్రగడ రామేశ్వరరావు, భీమేశ్వరరావు గార్లు, ఉంగుటూరు.
29. జోళ్ల వెంకటరత్నంగారు, పెదపట్నఅగ్రహారం.
30 దేవులపల్లి రామమూర్తిశాస్త్రిగారు, తిమ్మరాజుపాలెం.
31. ఇందుకూరి సుబ్బరాజు గారు, పిప్పర.
32. మాజేటి రామచంద్రరావుగారు, ఏలూరు.
33. గాడేపల్లి సాంబసోములుగారు, అత్తిలి.
34. డాక్టరు బొమ్మకంటి రామమూర్తిశర్మగారు, నిడదవోలు.
35. ఆరుమిల్లి వెంకటసుబ్బారాయుడుగారు, నాగుల్లంక.
36. అంగర తిరుపతిరాయుడుగారు, రాజమండ్రి.
37. తేతలి సీతారామయ్యగారు, తేతలి
38. రెబ్బాప్రగడ మందేశ్వరశర్మగారు, కొవ్వూరు
39. నీరుకొండ వెంకటరత్నంగారు, వంగలపూడి.
40. విష్ణువఝల లక్ష్మీనారాయణగారు, చిలకలంపాడు.
41. శివరాజు వెంకటరామారావుగారు, రాజమండ్రి.
42. విలావఝుల రామబ్రహ్మం సన్సు కొవ్వూరు.
43. తాటిపేటి విశ్వనాథంగారు.